సాక్షి 24|7

సూర్యాపేట

గురువారం 31-8-2017

మినీ FOCUS

- వివరాలు 11లో ▶



పునరుజ్జీవంతోనైనా..

ఎస్సారెస్పీ రెండో 'దశ' తిరిగేనా?

- జిల్లాలో 71డీబీఎం కాల్వ లైనింగ్ తదితర పనులకు నిధులు
- రూ. 298 కోట్లతో ప్రతిపాదనలు
- 323 కిలోమీటర్ల మేర లైనింగ్, ఇతర పనులు
- తుంగతుర్తి నియోజకవర్గంలో నాలుగు రిజర్వాయర్ల నిర్మాణానికి ప్రణాళిక
- సీఎం ఆమోదం పొందడమే తరువాయి..
- ఆశగా రైతుల ఎదురుచూపు

ప్రాజెక్టు స్వరూపం

జిల్లాలో ఉన్న డిస్ట్రిబ్యూటరీలు	69,70,71
ఇందులో ప్రధానమైన డీబీఎం	71
ఈ డీబీఎం పొడవు (కిలో మీటర్లు)	60
మైనర్లు, సబ్‌మైనర్ల పొడవు (కి.మీ)	323
ఆయకట్టు (ఎకరాల్లో..)	1,44,230



లైనింగ్ కాకున్న 71డీబీఎం ఇదే



కంపచెట్లతో నిండిన కాల్వ

అర్వపల్లి(తుంగతుర్తి) : పునరుజ్జీవ పథకంతోనైనా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండో దశ తిరుగుతుందనే ఆశతో జిల్లా ప్రజలు ఉన్నారు. రెండో దశ ద్వారా గోదావరి జలాలను ప్రతి సీజన్‌కు వదిలితే కరువు కాటకాలతో అల్లాడిపోతున్న ఈప్రాంతం సస్యశ్యామలం కానుంది. దివంగత సీఎం వైఎస్. రాజశేఖరరెడ్డి హయాంలో జలయజ్ఞంలో భాగంగా కాల్వల నిర్మాణం 80శాతం వరకు పూర్తి చేసి ట్రయల్‌రన్ ద్వారా ఈప్రాంతానికి నీటిని విడుదల చేశారు. ఆ తర్వాత పనులు నిలిచిపోయాయి. టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ ఈకాల్వ పనులకు మోక్షం లభించింది. ఇప్పటికే కొన్ని కాల్వల మరమ్మతులు జరుగుతుండగా ఇటీవల ఎస్సారెస్పీకి రూ. 2వేల కోట్లతో పునరుజ్జీవ పథకానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టడంతో జిల్లా రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఎస్సారెస్పీ రెండో దశ ప్రధాన కాల్వ జిల్లాలోని తిరుమలగిరి మండలం వెలిశాల నుంచి తిరుమలగిరి వరకు 6కిలోమీటర్ల మేర ఉంది. దీని పరిధిలో మూడు డిస్ట్రిబ్యూటరీలు 69, 70, 71 ఉన్నాయి. వీటిలో 69

- మిగతా 2లో ▶

బాగోగులు చూసుకోలేక 'పోతున్నా'

- రైలు కిందపడి ట్రాఫిక్ కానిస్టేబుల్ బలవన్మరణం
- క్షమించండంటూ భార్య, బిడ్డలకు విన్నపం
- అనారోగ్యం, కుటుంబ సమస్యలే కారణం..
- మిర్యాలగూడ మండలంలో ఘటన

-3లో

- జిల్లాలో 211 ఉద్యోగుల పోస్టులు ఖాళీ
- నిధుల కోసం ఎదురుచూపులు
- వర్షాలులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతాంగం
- రైతు సమగ్ర సర్వే, మిషన్‌భగీరథ, రైతు సమన్వయ కమిటీలపై సమీక్షకు అవకాశం
- నేడు కలెక్టర్లతో సీఎం సమావేశం

సమస్యలు ప్రస్తావనకు వచ్చేనా ?

సాక్షి, సూర్యాపేట : ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం హైదరాబాద్‌లో జిల్లా కలెక్టర్లతో నిర్వహించనున్న సమావేశం ఆశలు రేకెత్తిస్తోంది. ఇందులో జిల్లా సమస్యలు ఏమేరకు ప్రస్తావనకువస్తాయోనన్న ఆసక్తి నెలకొంది. ఉన్నతాధికారుల సమాచారం మేరకు.. రైతు సమగ్ర సర్వే, రైతు సమన్వయ సమితుల ఏర్పాటు, ఉద్యోగ ఖాళీలు, మిషన్‌భగీరథ, బతుకమ్మ చీరల పంపిణీ, హరితహారం తదితర అంశాలపై సమీక్షించనున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో జిల్లాలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ సురేంద్రమోహన్.. కేసీఆర్‌కు వివరించడం తోపాటు సమగ్ర నివేదికను

- మిగతా 2లో ▶

-16లో

3మార్కెట్లు.. 45 రోజులు

- బత్తాయి, నిమ్మ, దొండ మార్కెట్లు నిర్మించాలి
- సంబంధిత అధికారులకు మంత్రి హరీశ్‌రావు డెడ్‌లైన్
- ఆదేశాల ప్రకారం అక్టోబర్ 6లోగా పూర్తి చేయాలి
- మార్కెట్లు లేక నిండా మునిగిన దొండ, నిమ్మ రైతులు
- ఇప్పుడు సీజన్ కావడంతో బత్తాయి రైతుల అవస్థలు
- మంత్రి ఆదేశించినా గడువులోపు పూర్తయ్యేనా..

ఆందోళన బాట

- ఉద్యోగ భద్రత కల్పించాలని సాక్షరభారత్ కోఆర్డినేటర్ల డిమాండ్
- మూడు రోజులుగా సమ్మె చేస్తున్న ఉద్యోగులు
- మూతపడిన వయోజన విద్యాకేంద్రాలు
- ఉమ్మడి జిల్లాలో 2369మంది సిబ్బంది

- వివరాలు 8.9లో ▶



అర్వపల్లిలో ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న కోఆర్డినేటర్లు

ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ సాక్షర భారత్ గ్రామ, మండల కోఆర్డినేటర్లు ఆందోళన బాటపట్టారు. నిధులు సరిగా రాకపోవడం, వేతనాలు ఇవ్వకపోవడంతో వయోజన విద్యా కేంద్రాల నిర్వహణ ఇబ్బంది కరంగా మారిందని, కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 2,369 మంది సిబ్బంది సమ్మె చేస్తున్నారు. దీంతో వయోజన విద్యా కేంద్రాలు మూతబడ్డాయి.

- అర్వపల్లి (తుంగతుర్తి)

అరకపట్టిన కర్షకులకే..

- రైతు సమన్వయ కమిటీలో ప్రాతినిధ్యం
- జనవరి 1నుంచి ప్రతి ఇంటికీ తాగు నీరు
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి
- ఉమ్మడి జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం

- సూర్యాపేట (సూర్యాపేట)

- 10లో ▶



మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

పట్టా భూమి కలిగి సొంతంగా వ్యవసాయం చేస్తున్న కర్షకులకే గ్రామ రైతు సయన్వయ కమిటీలో ప్రాతినిధ్యం కల్పించనున్నట్లు రాష్ట్ర విద్యుత్, ఎస్సీకులాల అభివృద్ధిశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. రైతు సమన్వయ కమిటీల ఏర్పాటు, మిషన్ భగీరథ పనుల ప్రగతిపై బుధవారం సూర్యాపేట కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, జేసీలు, వ్యవసాయశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 1నుంచి ప్రతి ఇంటికీ తాగు నీరు అందించాలని పేర్కొన్నారు.

సూర్యాపేట | గురువారం | ఆగస్టు | 31 | 2017 సాక్షి

సభను జరిపి తీరుతాం

తిరుమలగిరి(తుంగతుర్తి) : సెప్టెంబర్ 2న తిరుమలగిరిలో బంటి యాదగిరి స్మారక స్థూప ఆవిష్కరణ సభను జరిపి తీరుతామని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. బుధవారం రాత్రి తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సెప్టెంబర్2న తిరుమలగిరిలో జరిగే సభకు పర్మిషన్ రాకుండా విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభలకు అన్ని జిల్లాల్లో పర్మిషన్‌లు ఇస్తుంటే ఇక్కడ ఎందుకు అనుమతి ఇవ్వరని ప్రశ్నించారు. పోరాట యోధుల చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయడానికి ఈ సభను జరుపుతున్నామన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, జీడి భిక్షం, అయోధ్య, మహేశ్వరం జయచందర్, దాచేపల్లి వెంకన్న, సందీప్‌నేత, బాలరాజు పాల్గొన్నారు.

సమస్యలు ప్రస్తావనకు వచ్చేనా ?

▶ మొదటి పేజీ తరువాయి

అందజేయనున్నారు.

రైతుసమగ్ర సర్వే, మిషన్‌భగీరథపై ..

జిల్లాకు సంబంధించి రైతు సమగ్ర సర్వే, మిషన్‌భగీరథ, హరితహారం, బతుకమ్మ చీరల పంపిణీ, రైతు సమన్వయ సమితుల ఏర్పాటు అంశాలు ఈ మీటింగ్‌లో చర్చకు వచ్చే అవకాశం ఉంది. మిషన్‌భగీరథ పనులు ఇప్పటి వరకు 60 శాతం మాత్రమే పూర్తయ్యాయి. ఈ పనులపై మంత్రి జగదీశ్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. బుధవారం మిషన్‌భగీరథ అధికారులతో సమీక్షించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. వచ్చే ఏడాది ఇంటింటికీ నీళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నందున.. సీఎం కేసీఆర్ మిషన్‌భగీరథ పనులను ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. రైతు సమగ్ర సర్వే కొనసాగుతోంది. 279 గ్రామాల్లో అధికారులు రెవెన్యూ రికార్డులను పరిశీలించి సవరించే ప్రయత్నం చేస్తున్నారు. రైతుల సమన్వయ సమతుల ఏర్పాటుపైన అధికారులు కసరత్తు చేస్తున్నారు. జిల్లాలో మొత్తం 1,20,504 మంది రైతులు ఉన్నారు. గ్రామ స్థాయిలో 15 మంది, మండల, జిల్లా స్థాయిలో 24 మందికి రైతు సమన్వయ సమితిలో చోటు దక్కే అవకాశం ఉంది. హరితహారంలో ఇప్పటి వరకు 70 శాతం వరకు మొక్కలు నాటారు. బతుకమ్మ చీరలకు సంబంధించి జిల్లాలో 3.51 లక్షల మందికి చీరలు పంపిణీ చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ అంశాలను కలెక్టర్ వివరించనున్నారు.

రైతుల ఇక్కట్లు

వర్షాభావంతో జిల్లాలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఖరీఫ్‌లో ఆరుతడి పంటలు సాగు చేసిన రైతుల పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కరువు మండలాలపై ప్రకటన వస్తే కర్షకులకు మేలు జరిగే అవకాశం ఉంది. అలాగే జిల్లాలో మూసీ ఆధునికీకరణకు రూ.69 కోట్ల నిధులు, రహదారులు, భవనాల నిర్మాణం కోసం నిధుల అవసరం ఉంది. జిల్లాలో ఉద్యోగుల ఖాళీలు వేధిస్తున్నాయి. మొత్తం 670 పోస్టులకుగాను ప్రస్తుతం 459 మంది మాత్రమే పనిచేస్తున్నారు. 211 ఉద్యోగుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆయా పోస్టుల భర్తీకి సంబంధించి సీఎం నిర్ణయం తీసుకుంటే మేలు జరిగే అవకాశాలు ఉన్నాయి.







'పునరుజ్జీవం'తోనైనా..

▶ మొదటి పేజీ తరువాయి

డిస్ట్రిబ్యూటరీ వెలిశాల నుంచి నూతనకల్ మండలం వరకు ఉంది. దీనికి కూడా గతంలో నీటిని వదిలారు. 70 డీబీఎం వెలిశాల నుంచి డి.కొత్తపల్లి మీదుగా తుంగతుర్తి వరకు 8 కిలోమీటర్లు ఉంది. ఈ కాల్వ నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. ఇదిలా ఉండగా జిల్లాలో ప్రధానమైన 71 డీబీఎం కోదాడ, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో విస్తరించింది. ఇది 60 కిలోమీటర్ల మేర ఉంది. దీని కింద 323 కిలోమీటర్ల మైనర్, సబ్‌మైనర్లు ఉన్నాయి. వీటిలో ప్రధానమైనవి 22ఎల్, 36ఎల్. 71డీబీఎం కింద మొత్తం ఆయకట్టు 1,44,230 ఎకరాలు ఉంది.

రూ. 59లక్షలతో ఆధునికీకరణ

71డీబీఎం ఆధునికీకరణకు నెలరోజుల క్రితం రూ. 59లక్షలు మంజూరు కాగా టెండర్ ప్రక్రియ పూర్తయింది. ఇందులో భాగంగా కాల్వల్లో పెరిగిన కంపచెట్లను తొలగించాల్సి ఉంది. అలాగే రూ. 10కోట్లతో తుంగతుర్తి నియోజకవర్గంలో 8కిలోమీటర్ల మేర లైనింగ్ పనులు జరుగుతున్నాయి.

మంత్రి, ఎమ్మెల్యేల ప్రత్యేక దృష్టి

జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌లు శ్రీరాంసాగర్ రెండోదశపై ప్రత్యేక దృష్టి సారించారు. కాల్వలను పరిశీలించి పునరుద్ధరణ కోసం ఇప్పటికే ఎస్సారెస్పీ ఇంజనీరింగ్ అధికారులతో సర్వే చేయించారు. వీటిని ఎలా అభివృద్ధి చేయాలి, ఏయే పనులు చేపట్టాలనే విషయాలపై అధ్యయనం చేసి ప్రణాళికలు రూపొందించారు.

రూ. 298 కోట్లతో ప్రతిపాదనలు

పునరుజ్జీవ పథకం కింద రూ. 298 కోట్లతో అధికారులు ప్రతిపాదనలు పంపారు. నిధులు మంజూరైతే 71డీబీఎంకు సంబంధించి 60 కిలోమీటర్లు ఉన్న ప్రధాన కాల్వతో పాటు మొత్తం 323 కిలోమీటర్ల ఉన్న సబ్‌మైనర్, మైనర్లకు లైనింగ్ చేస్తారు. అలాగే కొత్తగా అవసరమైన చోట్ల చెరువులు, కుంటలకు నీరు వెళ్లడానికి తూముల నిర్మాణం కూడా చేపట్టనున్నారు.

రిజర్వాయర్ల నిర్మాణానికి కూడా..

పునరుజ్జీవ పథకంలో భాగంగా జిల్లాలో మరో నాలుగు రిజర్వాయర్లను నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని రుద్రమ చెరువు, వెంపటి, గొట్టిపర్తి, బండరామారం చెరువులను రిజర్వాయర్లుగా మార్చేందుకు ప్రణాళికలు వేశారు. ఈనాలుగు రిజర్వాయర్లతో ఈప్రాంతంలో భూగర్భ జలాలు పెరగనున్నాయి. ఇక్కడే కాదు సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాలకు ప్రయోజనం కలగనుంది. ఎస్సారెస్పీ రెండో దశ కాల్వల నిర్మాణం కొంత వరకు జరిగినా ఇంత వరకు రైతులకు పెద్దగా లాభం జరగలేదు. పునరుజ్జీవ పథకం పనులు జరిగితే మేడిగడ్డ నుంచి లోయర్ మానేరు డ్యాంకు నీటిని విడుదల చేయటం వల్ల రెండోదశకు నిరంతరం నీటి విడుదల జరగనుంది. దీంతో జిల్లాకు నిరంతరాయంగా నీటిని వదిలే అవకాశం ఉంది.

ప్రజల జీవితాలు మారుస్తా

కరువు కాటకాలతో అల్లాడిపోతున్న ఈప్రాంత ప్రజల జీవితాలను ఎస్సారెస్పీ రెండోదశ ద్వారా గోదావరి జలాలు వదిలి మారుస్తా. శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకంతో జిల్లా సస్యశ్యామలం కానుంది. ముఖ్యంగా తుంగతుర్తి నియోజకవర్గ ప్రజల, రైతుల దశాబ్దాల కల నెరవేరనుంది. 71డీబీఎం లైనింగ్, తూముల నిర్మాణం, ఇతర పనులకు రూ. 298 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతున్నాం. అలాగే నియోజకవర్గంలో నాలుగు రిజర్వాయర్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. సీఎం కేసీఆర్ ఆమోదం పొందగానే నిధులు విడుదల అవుతాయి. మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో వచ్చే ఏడాది నుంచి ఎస్సారెస్పీ రెండో దశ ద్వారా రెండు పంటలకు నీళ్లు ఇచ్చి తీరుతాం. నిధులు విడుదలకు సీఎంపై ఎంతో ఒత్తిడి తెచ్చా. కేసీఆర్ కూడా తన వినతిని మన్నించి పునరుజ్జీవ పథకంతో ఈపనులు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నారు. **- గాదరి కిశోర్‌కుమార్, ఎమ్మెల్యే, తుంగతుర్తి**





SUICIDES

బాగోగులు చూసుకోలేక 'పోతున్నా'

"రోజు రోజుకూ జ్ఞాపక శక్తి సన్నగిల్లుతోంది.. ఆరోగ్యం సహకరించడం లేదు.. నా జీవనవిధానంలో కూడా మార్పు వస్తోంది.. మీ బాగోగులు సరిగా చూసుకోలేక పోతున్నా.. బతికుండి బాధ పెట్టలేకే వెళ్లిపోతున్నా మన్నించండి" అంటూ భార్యాబిడ్డలకు సూసైడ్ నోట్ రాసి ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ రైలు కింద పడి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ విషాదకర ఘటన మిర్యాలగూడ మండల పరిధిలో బుధవారం వెలుగులోకి వచ్చింది.

- రైలుకింద పడి ట్రాఫిక్ కానిస్టేబుల్ బలవన్మరణం
- క్షమించండంటూ భార్య, బిడ్డలకు విజ్ఞప్తి
- 12వ తేదీ నుంచి జేబులోనే సూసైడ్ నోట్
- అనారోగ్యం,కుటుంబ సమస్యలే కారణాలు
- ఏరియా ఆస్పత్రిలో మిన్నంటిన రోదనలు


ట్రాక్ పక్కన శ్రీనివాసచారి మృతదేహం

మిర్యాలగూడ రూరల్ :

నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన తంగళ్లపల్లి సత్యనారాయణ, రంగమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు, కుమార్తె సంతానం. సత్యనారాయణ పోలీస్ శాఖలోనే హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవారు. వీరిలో రెండో కుమారుడైనా శ్రీనివాసచారి చిన్నతనం నుంచే చదువులో చురుకైన వాడు. డిగ్రీ పూర్తి చేసి కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించాడు. ఈయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.


ఏడాది క్రితం ప్రమాదం

నల్లగొండలోనే నివాసముంటున్న శ్రీనివాసచారి తిప్పర్తిలో విధులు నిర్వహించేవాడు. ఏడాది క్రితం రోడ్డు ప్రమాదంలో శ్రీనివాసచారికి తీవ్ర గాయాలయ్యాయి. కాలు విరగడంతో చాలా కాలం వరకు బాధపడ్డాడు. ఇటీవల రెండు మాసాల క్రితమే అతడికి తిప్పర్తి నుంచి మిర్యాలగూడ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యాడు. అప్పటి నుంచి మిర్యాలగూడ హౌసింగ్ బోర్డు కాలనీలో అద్దెకు ఉంటూ విధులు నిర్వహిస్తున్నాడు.

గుర్తింపు కార్డును చూసి..

మండలం పరిధిలోని వాటర్ ట్యాంక్ తండా సమీపంలో బుధవారం తెల్లవారుజామున రైలు పట్టాలపై వ్యక్తి మృతదేహం పడి ఉండడాన్ని స్థానికులు గమనించారు. అక్కడ పడి ఉన్న గుర్తింపు కార్డును చూసి కానిస్టేబుల్ మృతదేహంగా గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే డీఎస్పీ సురభి రాంగోపాల్ రావు, ట్రాఫిక్, రైల్వే ఎస్ఐలు సర్దార్‌నాయక్, అచ్యుత్‌రావులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సమస్యల కారణంగానే గుర్తుతెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని భావిస్తున్నారు. మృతుడి జేబులో లభించిన సూసైడ్‌నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి సమీప బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పక్షం రోజులుగా జేబులోనే సూసైడ్ నోట్



రోడ్డు ప్రమాదంలో తగిలిన గాయాలతో శ్రీనివాసచారి ఇప్పటి వరకు కూడా బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలోనే కుటుంబంలో జరుగుతున్న తగాదాలకు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నట్టు అతడి జేబులో దొరికిన సూసైడ్‌నోట్‌ను పరిశీలిస్తే తెలుస్తోంది. నోట్‌ను ఈ నెల 12వ తేదీన రాసి ఉండడాన్ని చూస్తే తీవ్ర మానసిక సంఘర్షణకు లోనై చివరకు అఘాయిత్యానికి ఒడిగట్టి ఉంటాడని తెలుస్తోంది.

మాకు దిక్కెవరు దేవుడా..


రోదిస్తున్న కుటుంబ సభ్యులు

శ్రీనివాసచారికి భార్య రాధిక బీటెక్ పూర్తి చేసిన కూతురు భార్గవి, డిగ్రీ ఫైనలియర్ చదువుతున్న కుమారుడు ప్రణిత్ ఉన్నారు. ఇంటి పెద్ద ఇక లేడని తెలుసుకున్న కుటుంబ సభ్యులు బోరున విలపించారు. 'ఎదిగిన పిల్లలకు ఏ దారి చూపకుండా వెళ్లిపోయావా.. ఇక మాకు దిక్కెవరు దేవుడా' అంటూ శ్రీనివాసచారి భార్య రాధిక రోదించిన తీరు పలువురిని కంట తడి పెట్టించింది. సున్నిత మనస్తత్వం గల శ్రీనివాసచారి మరణవార్తను తెలుసుకుని బంధువులు పెద్ద సంఖ్యలో ఆస్పత్రికి చేరుకోవడంతో రోదనలు మిన్నంటాయి. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని రాధిక తల్లిగారి ఊరైన నేరేడుచర్లకు తరలించి దహనసంస్కారాలు నిర్వహించారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

సంస్థాన్‌నారాయణపురం : పురుగుల మందు తాగి ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మండలంలోని సర్వేల్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గుంటోజు భిక్షమాచారి(40)కి ముగ్గురు కుమార్తెలు. ఇద్దరికి వివాహాలు జరుగగా మరో అమ్మాయికి జరగాల్సి ఉంది. రెండో కూతురు ప్రసవం కోసం ఇటీవలే పుట్టింటికి వచ్చింది. అసలే నిరుపేద కుటుంబం కావడం, ఆపై ఇతను మద్యానికి బానిస కావడంతో ఇంటి ఖర్చులకు సైతం డబ్బులు సమకూరడం లేదు. ఈ క్రమంలో మద్యం సేవిస్తున్న విషయంలో భార్య పారిజాత మృతుడిని ప్రశ్నించింది. ఆ సమయంలో మద్యం మత్తులో ఉన్న భిక్షమాచారి మనస్తాపానికి గురై ఇంటి నుంచి బయటికి వెళ్లి పురుగుల మందు తాగాడు. ఆ తర్వాత ఇంటికి చేరుకుని విషయాన్ని చెప్పాడు. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించినట్టు ప్రకటించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడి భార్య పారిజాత ఫిర్యాదు మేరకు ఎస్ఐ మల్లేశ్వరి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పెళ్లి చేస్తారని..

గుర్రంపోడు : పెళ్లి చేస్తారనే ఆందోళనతో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మండలకేంద్రంలో బుధవారం జరిగింది. ఎస్ఐ క్రాంతికుమార్ కథనం ప్రకారరం మండలకేంద్రంలోని తురుపాటి గోపాల్ (23) అనారోగ్యంతో బాధపడుతున్నాడు. తల్లిదండ్రులు పెళ్లి సంబంధాలు చూస్తూ, ఇటీవల మనుగోడుకు సంబంధం చూసేందుకు వెళ్లి వచ్చారు. అప్పటి నుంచి తనకు పెళ్లి చేస్తే సమస్యలు వస్తాయని, భార్యకు అన్యాయం చేసినవాడినవుతానని బాధపడుతున్నాడు. ఈ క్రమంలో బుధవారం ఇంటి నుంచి చెప్పాపెట్టకుండా వెళ్లిపోయి గ్రామ శివారులోని ఏఎమ్మార్పీ కాల్వ గట్టు వెంట చెట్టుకు ఉరేసుకున్నాడు. మృతుని తండ్రి తురుపాటి సోమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


గోపాల్ మృతదేహం

Deaths

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

సూర్యాపేట క్రైం : రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటన బుధవారం తెల్లవారుజామున సూర్యాపేట జనగాం క్రాస్‌రోడ్డు.. 65వ నంబర్ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. వివరాలు.. కొన్ని రోజుల నుంచి గుర్తుతెలియని యాచకుడు జనగాం క్రాస్‌రోడ్డులోని హోటళ్ల వద్ద భిక్షాటన చేసుకుంటూ ఉంటున్నాడు. రోజుమాదిరిగానే తెల్లవారుజామున హోటళ్ల సమీపంలో నిద్రలో నుంచి మేలుకుని రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో విజయవాడ నుంచి హైదరాబాద్‌వైపు వెళ్తున్న లారీ అతడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యాచకుడి మృతదేహం రెండు ముక్కలైయింది. అయితే ఈ ప్రమాద దృశ్యాన్ని చూసిన వారు చాలా సేపటివరకు మనిషినా.. లేక ఇంకే ఇతర జంతువేమోనని పట్టించుకోకుండా చూసి పోయారు. సమీపంలోని దుకాణం నిర్వాహకులు దగ్గరకు వెళ్లి పరిశీలించి చూడగా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం చేరవేశారు. ఎస్ఐ బాసిత్ ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్థానిక ఏరియాస్పత్రికి తరలించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి..

చౌటుప్పల్ : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఖైతాపురం గ్రామానికి చెందిన గోపి భిక్షపతి(65) ఈ నెల 27న ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో జాతీయ రహదారిపై ఖైతాపురం స్టేజీ సమీపంలో వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన అతన్ని చికిత్స నిమిత్తం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. సీఐ నవీన్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పిచ్చికుక్క దాడిలో 20 మందికి గాయాలు

నార్కట్‌పల్లి : పిచ్చికుక్క దాడిలో 20 మందికి గాయాలయ్యాయి. ఈ ఘటన నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టులో చోటు చేసుకుంది. వివరాలు.. గ్రామంలో పిచ్చికుక్క తెల్లవారుజాము నుంచి వీధుల్లో తిరుగుతూ కనిపించిన వారిపై దాడి చేసి గాయపరిచింది. ఈ దాడిలో 20 మంది వ్యక్తులు, 15 గేదెలు గాయపడ్డాయి. చివరకు గ్రామస్తులు దానిని కర్రలతో కొట్టి చంపేశారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి గాయపడిన వారిని కామినేని ఆస్పత్రికి తరలించారు. అదే విధంగా పశువైద్యాధికారిని గ్రామానికి పిలిపించి గాయపడిన పశువులకు చికిత్స చేయించారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో సౌరాష్ట్ర, కచ్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర పశ్చిమ బెంగాల్, పశ్చిమ తీర ప్రాంతాల్లో మధ్యస్థం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో మిగిలిన ప్రాంతాల్లో, జార్ఖండ్, బిహార్, ఉత్తర ప్రదేశ్ పర్వతాలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో, ఉత్తర ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, హరియాణా, పంజాబ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయి.

నల్లగొండ / గుంటూరు వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

32.6°/24.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.5	27.6
కోల్‌కతా	35.2	26.0
బెంగళూరు	28.5	31.1
ముంబై	30.5	23.1
చెన్నై	36.1	25.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.8/27.0	కాకినాడ	33.8/24.0
ఒంగోలు	36.6/26.0	ఖమ్మం	33.0/20.0
చిత్తూరు	36.5/26.0	విశాఖపట్నం	32.7/24.6
తిరుపతి	36.5/26.0	శ్రీకాకుళం	32.6/26.5
అనంతపురం	35.0/25.0	విజయనగరం	32.6/26.5
విజయవాడ	35.0/24.6	నల్లగొండ	32.6/24.0
కడప	34.8/26.0	ఆదిలాబాద్	32.6/21.0
గుంటూరు	34.8/24.0	హైదరాబాద్	32.0/22.3
కర్నూలు	34.6/25.0	రంగారెడ్డి	32.0/22.3
కరీంనగర్	34.2/25.2	నిజామాబాద్	31.9/24.0
ఏలూరు	34.0/25.6	మెదక్	31.7/21.6
రాజమండ్రి	34.0/25.6	వరంగల్	31.6/24.5
తాడేపల్లిగూడెం	34.0/25.6	మహబూబ్‌నగర్	31.4/23.0

బుల్లితెర


W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 గూఢచారి 117
ఉ.09.30 శేషాద్రి నాయుడు
మ.12.00 పోస్ట్‌మ్యాన్
మ.03.00 శ్రీమతి వెళ్లొస్తా
సా.06.00 ఆంధ్రుడు




మూవీస్ నౌ
ఉ.08.20 స్పీసిస్
ఉ.10.20 క్లిఫ్ హ్యాంగర్
మ.02.45 రష్ అవర్ 3
సా.05.55 సూపర్‌మాన్ రిటర్న్స్
రా.09.00 టాయ్ స్టోరీ




హెచ్‌బీవో
ఉ.08.09 ఘోస్ట్ షిప్
ఉ.09.42 ఫూల్స్ గుడ్
ఉ.11.38 కుంగ్‌ఫు పాండా 2
సా.05.10 ఐపీ మ్యాన్ 3
రా.07.00 ద అకౌంటెంట్



సోనీ పిక్స్
ఉ.0626 సెంటర్ స్టేజ్
ఉ.11.26 బ్యాటిల్‌షిప్
మ.01.47 ద ఇంక్రెడిబుల్ హల్క్
సా.06.13 వాటర్‌వరల్డ్
రా.09.00 జురాసిక్ పార్క్



మా మూవీస్
ఉ.07.00 పెద్దోడు చిన్నోడు
ఉ.09.00 ఆనంద్
మ.12.00 షాక్
మ.03.00 ఎందుకంటే ప్రేమంట
సా.05.00 సింగం



జీ సినిమా
ఉ.07.50 ఆవారా పాగల్ దీవానా
ఉ.10.54 ఐ
మ.02.42 సిర్ఫ్ తుమ్
సా.05.41 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 నామ్ షబానా

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ



యాదాద్రి సమాచారం

- ఉదయం 4 గంటల నుంచి ఆలయం తెరుస్తారు.
- ఉదయం 4గంటల నుంచి 4:30 గంటల వరకు స్వామి అమ్మవార్లకు సుప్రభాతం.
- ఉదయం 4:30 గంటల నుంచి 5:00 గంటల వరకు బాలబోగం.
- ఉదయం 5:00 గంటల నుంచి 6:00 గంటల వరకు స్వామి అమ్మవార్లకు అభిషేకం.
- ఉదయం 6:00 గంటల నుంచి 7:15 గంటల వరకు సహస్రనామార్చన, ఆరాధన.
- ఉదయం 7:15 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు ప్రారంభం.
- మధ్యాహ్నం 12:00గంటల నుంచి 12:30గంటల వరకు స్వామి అమ్మవార్లకు నివేదన.
- మధ్యాహ్నం 12:30 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- మధ్యాహ్నం 3:00 గ ంటల నుంచి 4 :00 గంటల వరకు ఆలయం మూసివేత.
- సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ధర్మ , ఉభయ దర్శనాలు ప్రారంభం.
- రాత్రి 7:00 గంటల నుంచి రాత్రి 8:15 గంటల వరకు ఆరాధన, సహస్రనామార్చనలు.
- రాత్రి 8:15 గంటల నుంచి 9గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- రాత్రి 9గంటల నుంచి 9:30 గంటల వరకు పవళింపు సేవ, దర్శనాలు నిలిపివేత.
- రాత్రి 9:30 గంటల నుంచి 10గంటల వరకు ద్వార భంధనం, ఆలయం మూసివేత.
- **విశేషాలు :** ఉదయం 8:30 గంటల నుంచి 10గంటల వరకు సుదర్శన హోమం , 10గంటల నుంచి 12గంటల వరకు స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణం.



నాటుకోళ్ల పెంపకంతో అదనపు ఆదాయం



నాటుకోళ్లకు గింజలు వేస్తున్న మహిళ

హుజూర్‌నగర్ రూరల్ :

రైతులకు పాడిపరిశ్రమ తర్వాత అదనపు ఆదాయం ఇచ్చేది నాటుకోళ్ల పెంపకమే. పౌల్ట్రీలు రాక ముందు నాటుకోళ్ల పెంపకానిదే పైచేయి. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారికి మంచి మాంసాహారాన్ని అందించే వాటిలో మొదటిగా చెప్పుకునేవి నాటుకోళ్లు. వీటినే పెరటి కోళ్లు అని కూడా అంటారు. వీటికి గుడ్లు పెట్టే సామర్థ్యం, మాంసం ఉత్పత్తి తక్కువగా ఉంటుంది. కానీ వీటి ధర మాత్రం ఎక్కువగానే ఉంటుంది. వీటి పెంపకంలో తగు జాగ్రత్తలు తీసుకుంటే మంచి లాభాలు గడించవచ్చు. నాటు కోళ్ల పెంపకం, వాటికి వచ్చే వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను హుజూర్‌నగర్ మండల పశువైద్యాధికారి డాక్టర్ కొండేటి వీరారెడ్డి తెలిపారు. వివరాలు ఆయన మాటల్లోనే..

పెంచే విధానం..

- నాటుకోడి ఏడాదికి సుమారుగా 40 నుంచి 60 వరకు గుడ్లు పెడుతుంది. ఇందులో 20 శాతం అంటే 10 మేలైన గుడ్లను పొదగడానికి వినియోగిస్తే 21 రోజులకు 10 పిల్లలు వస్తాయి.
- కోడి పొదిగే సమయంలో రెండు రోజులకు ఒకసారి మేతకు వదిలిపెట్టాలి. పొదిగిన పిల్లల్లో కొన్ని వివిధ కారణాల వల్ల 5 పిల్లలు చనిపోయినా 5 పిల్లలు మిగులుతాయి. ఈపిల్లలు పెరిగి పెద్దవయ్యాక 1.5 కిలోల బరువు ఉంటాయి.
- వీటి మార్కెట్ ధర కిలో రూ. 250 వరకూ ఉంటుంది. 5 కోళ్లకు సుమారుగా రూ. 1,875 వరకు ఆదాయం వస్తుంది. పొదగడానికి కాకుండా ఉంచిన మిగిలిన గుడ్లకు సుమారుగా మరో రూ. 200 వరకు వస్తుంది.
- ఒక నాటు కోడి పెట్ట నుంచి ఏడాదికి రూ. 2వేల వరకు ఆదాయం పొందవచ్చు. వీటికి ప్రత్యేక పోషణ అవసరం ఉండదు. పెరటి (నాటు) కోళ్ల పెంచేందుకు అజోల్లాను మేతగా వాడాలి.
- నీటి మీద తేలియాడే చిన్న చిన్న ఆకులు, వేర్లు కలిగిన ఫెర్న్ జాతికి చెందిన మొక్కలు కోళ్లకు మేతగా రోజుకు 50 గ్రాముల వరకు వేసుకోవచ్చు. అజోల్లా పెంపకానికి పెద్దగా ఖర్చు ఉండదు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- వేసవిలో నాటుకోళ్లకు జబ్బులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ముందుగానే వాటిని గమనించి పశువైద్యుడిని సంప్రదించాలి. వాటిలో ముఖ్యమైనది కొక్కెర వ్యాధి. ఇది వైరస్ వల్ల కలుగుతుంది.


అధికారి సలహా



కె.వీరారెడ్డి, పశువైద్యాధికారి, హుజూర్‌నగర్

- కలుషితమైన మేత, నీరు, గాలి వల్ల తల్లి కోడి నుంచి గుడ్డు ద్వారా పిల్లలకు ఈవ్యాధి వ్యాపిస్తుంది. కోళ్లు నీరసంగా ఉండి తెల్ల, ఆకుపచ్చ రంగులోకి మారుతూ ఉంటాయి.
- మెడ వెనక్కు తిరుగుతూ ఉండటం, తడబడుతూ నడుస్తున్నట్టు ఉండటం.. తదితర లక్షణాలు కనిపిస్తుంటాయి. మేత సరిగా తినక అవి చనిపోతాయి.
- ఈ వ్యాధి నివారణకు నవంబర్, డిసెంబర్ మాసాల్లో కోళ్లకు వ్యాధి నిరోధక 'ఆర్‌డీకె' టీకా వేయించాలి.
- మరిన్ని జబ్బులు సోకకుండా 'బ్రాడ్‌స్పెక్ట్రం' యాంటిబయాటిక్ మందులు నెలకు కనీసం 3 నుంచి 5 రోజుల వరకు వాడాలి.
- కొక్కెర రోగం తగలకుండా కోడి పిల్లలకు 7వ రోజు, 28వ రోజు 'లసోటా' అనే చుక్కల మందు ఇప్పించాలి.
- జబ్బుబారిన పడ్డ కోళ్లను ఆరోగ్యంగా ఉన్న కోళ్లనుంచి వేరుచేయాలి. వ్యాధి సోకిన కోళ్లరెట్ట, దాణా, నీరు మిగతా కోళ్లు తీసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.
- కోళ్లు ఆరోగ్యంగా ఎదిగేందుకు నెలకు వారం రోజుల పాటు 'లివర్ టానిక్'లు నీళ్లలో కలిపి ఇప్పించాలి.





చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
రూ.144	రూ.168

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

వృషభం: శ్రమాధిక్యం. పనుల్లో తొందరపాటు. ప్రయాణాలలో అవాంతరాలు. వ్యయ ప్రయాసలు. బంధువులతో తగాదాలు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.



మిథునం: చిరకాల స్వప్నం నెరవేరుతుంది. విద్యావకాశాలు. ప్రముఖులతో పరిచయాలు. పలుకుబడి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థిక ప్రగతి. పరిచయాలు పెరుగుతాయి. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

సింహం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళ పరిస్థితి.

కన్య: కొన్ని సమస్యలు వేధిస్తాయి. ఆరోగ్యభంగం. ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దూరప్రయాణాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి.

తుల: పరిచయాలు పెరుగుతాయి. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. ఉద్యోగావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

వృశ్చికం: కుటుంబ, ఆరోగ్యసమస్యలు. వ్యయప్రయాసలు. ఆదాయానికి మించిన ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

ధనుస్సు: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

మకరం: శ్రమ పెరుగుతుంది. ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా ఒత్తిడులు. దైవ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో నిరాశ.

కుంభం: పలుకుబడి పెరుగుతుంది. శుభవార్తలు. వాహనయోగం. చర్చలు ఫలిస్తాయి. వస్తులాభాలు. వ్యాపారాలలో పురోగతి. ఉద్యోగులకు విధుల్లో చికాకులు తొలగుతాయి.

మీనం: పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల సాయం అందుతుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

– సింహంభట్ల సుబ్బారావు



తాళ్లగడ్డ : సూర్యాపేట పట్టణంలోని ఏరియాస్పత్రి ఎదురు సందులో గల ఇళ్ల మధ్యలో పందులు సంచరిస్తున్నాయి. అసలే వర్షాకాలం కావడంతో ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం పొంచి ఉంది. అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు.

– ఫొటోపంపిన వారు, జె.వెంకటేశ్వర్లు, తాళ్లగడ్డ

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 99128 59928

'స్వచ్ఛత' దిశగా..

తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాల్లో సూర్యాపేట జాతీయస్థాయిలో ఇటీవల పరిశుభ్రమైన మున్సిపాలిటీగా పేరొందింది. మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన స్వచ్ఛ కార్య క్రమాలకు గాను స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా కేంద్రం ప్రభుత్వం స్వచ్ఛసర్వేక్షణ్-2017 అవార్డును ప్రకటించింది. ఈ అవార్డును సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక, కమిషనర్ వడ్డె సురేందర్ ఇటీవలే అందుకున్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకున్న మున్సిపాలిటీ యంత్రాంగం, పాలకవర్గం.. జిల్లా కేంద్రమైన సూర్యాపేటను పరిశుభ్ర పట్టణం (క్లీన్‌సిటీ)గా మార్చేందుకు నడుంబిగించింది. ఇళ్లలో పేరుకుపోతున్న తడి, పొడి చెత్త వేరు చేసి అందించేలా మున్సిపల్ యంత్రాంగం బుట్టల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 67వేల బుట్టల పంపిణే లక్ష్యంగా పెట్టుకున్న అధికారులు ఇప్పటి వరకు 52 వేలు అందజేశారు.

- 'పేట' మున్సిపాలిటీలో వేర్వేరుగా తడి, పొడి చెత్త సేకరణకు శ్రీకారం
- మొత్తం 34 వార్డుల్లో 67,220 చెత్త బుట్టల పంపిణే లక్ష్యం
- రూ.43.98 లక్షల బడ్జెట్ కేటాయించిన పాలకవర్గం
- ఇప్పటికే 30 వార్డుల్లో 52 వేలకుపైగా బుట్టలు అందజేసిన సిబ్బంది



బుట్టలు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ ప్రవళిక

సూర్యాపేట :

సూర్యాపేట మున్సిపాలిటీలోని 34 వార్డులను నిరంతరం పరిశుభ్రం (క్లీన్)గా ఉంచేందుకు గాను తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా చెత్త బుట్టలను పంపిణీ చేయాల్సిందిగా రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదేశించారు. దీంతో మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ఆయా వార్డుల్లో నివాసముంటున్న మహిళలందరికీ ఇరవై రోజులకుపైగా తడి, పొడి చెత్త సేకరణకు ప్లాస్టిక్ బుట్టలను పంపిణీ చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఇందుకోసం ముందస్తుగా తడి, పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం వలన కలిగే లాభాలు, నష్టాల గురించి కళాకారుల ద్వారా మహిళలకు అవగాహన కూడా కల్పించారు. ఈ బుట్టలతోపాటు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరిత హారాన్నీ విజయవంతం చేసేందుకు ఇంటింటికీ మొక్కలు పంపిణీ కూడా చేస్తుండడం గమనార్హం.

67 వేల బుట్టల పంపిణే లక్ష్యంగా..

పట్టణంలోని 34 వార్డుల్లో దాదాపు 33, 620 నివాస గృహాల వారు తడి, పొడి చెత్తను వేరు చేసి ఇచ్చేం దుకు గాను మహిళలకు 67 వేల బుట్టలను పంపిణీ చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకు గాను రూ.43.98లక్షల బడ్జెట్ కేటాయించారు. ఇప్పటికే నాలుగు వార్డులు మినహా 30 వార్డుల్లో 52 వేలకుపైగా బుట్టలను పంపిణీ చేశారు. మిగిలిన వార్డుల్లో కూడా మరో పదిహేను రోజుల్లో పూర్తి చేయనున్నట్లు మున్సిపల్ అధికారులు పేర్కొంటున్నారు.

స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకే..



రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో ఇప్పటికే జాతీయస్థాయిలో సూర్యాపేట మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షణ్–2017 అవార్డును అందుకుంది. అదేస్ఫూర్తితో పట్టణంలో ఎక్కడా తడి, పొడి చెత్తను వేయకుండా ఉండేందుకు బుట్టలను పంపిణీ చేస్తున్నాం. స్వచ్ఛ సూర్యాపేటగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి.

–గండూరి ప్రవళిక, మున్సిపల్ చైర్‌పర్సన్, సూర్యాపేట

న్యూస్ బాక్స్

హైవే నిర్మాణానికి సహకరించాలి



రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్

సూర్యాపేటరూరల్ : ఖమ్మం జాతీయ రహదారి నిర్మాణానికి రైతులందరూ సహకరించాలని సూర్యాపేట తహసీల్దార్ మహమూద్‌అలీ కోరారు. బుధవారం మండలంలోని బాలెంల గ్రామశివారులో అంగోత్ తండాకు చెందిన రైతులు గత కొంత కాలంగా హైవే ఏర్పాటుకు వ్యవసాయభూములు ఇవ్వకపోవడంతో రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టేకుమట్ల గ్రామం నుంచి బాలెంల గ్రామం మీదుగా ఖమ్మం రోడ్డువరకు వేసే ఈ రోడ్డు నిర్మాణానికి రైతులు వ్యవసాయభూములు ఇవ్వాలన్నారు. మార్కెట్ ప్రకారం ధర ఇప్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఆర్‌ఐ ఇంద్రకుమార్, సర్వేయర్‌లు, వీఆర్‌ఓలు ఉన్నారు.

బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న గ్రామస్తులు

దురాజ్‌పల్లి : ఖమ్మం– సూర్యాపేట రహదారి వెడల్పులో భాగంగా చివ్వెంల మండలం చందుపట్ల వద్ద బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు బుధవారం కలెక్టరేట్ ఎదుట ధన్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం మధ్యలో నుంచి రోడ్డు వెళ్తున్నందున ప్రమాదాలు జరిగే అవకాశమున్నదని, దీన్ని దృష్టిలో ఉంచుకొని బైపాస్ నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమానికి డీఎస్ఓ, గ్రామ పేదల సంఘం మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్లయ్య, మధు, సుమన్, శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీను, సైదులు, కాశయ్య, క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓడీఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ, సర్పంచ్

సూర్యాపేటరూరల్ : గ్రామాలను బహిరంగ మల విసర్జన రహిత (ఓడీఎఫ్) పల్లెలుగా తీర్చిదిద్దుకునేందుకు ప్రజలు నడుంబిగించాలని సూర్యాపేట ఎంపీడీఓ నాగిరెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని పిన్నాయిపాలెం గ్రామంలో ప్రజలను చైతన్యం చేసేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాల్‌పోస్టర్లు, ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2లోపు ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. గ్రామంలో బహిరంగ మల విసర్జన చేస్తే రూ.500 జరిమానాతో పాటు ప్రభుత్వ పథకాలు నిలిపివేయనున్నట్లు గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రకటించడం మంచి పరిణామమన్నారు. గ్రామసర్పంచ్ మాదగోని కాశయ్యగౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోదుగు నాగిరెడ్డి, కార్యదర్శులు గోపి, నందు, నాయకులు మోదుగు హిమవంత్‌రెడ్డి, రమేష్, అంజయ్య, రామకృష్ణ, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి



పెన్‌పహాడ్‌లో మాట్లాడుతున్న ఎంపీడీఓ

పెన్‌పహాడ్ : ప్రతిఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఎంపీడీఓ అలివేలు మంగమ్మ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వ్యక్తిగత మరుగుదొడ్లపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఏపీఓ శైలజ, ఏపీఎం అజయ్‌నాయక్, సర్పంచ్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

చెర్వుగట్టు హుండీ ఆదాయం రూ. 25,63,722


హుండీ లెక్కిస్తున్న సిబ్బంది, భక్తులు

చెర్వుగట్టు (నార్కట్‌పల్లి) : చెర్వుగట్టు శ్రీపార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలోని హుండీలను బుధవారం లెక్కించారు. 53 రోజులకు గాను రూ.25,63,722 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారి సైకం అంజనారెడ్డి తెలిపారు. గట్టుపైన రూ.22,69,256 ఆదాయం, గట్టు కింద అమ్మవారి ఆలయంలో రూ.2,94,426 ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు, ప్రత్యేకంగా అన్నదానం హుండీకి రూ.72,624 వచ్చినట్లు వివరించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ సుమతి, ప్రధాన అర్చకుడు రామలింగేశ్వరశర్మ, సూపరింటెండెంట్ తిరుపతిరెడ్డి, సిబ్బంది రామరావు, వి.శంకర్, ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజయ్య, రాజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'సాక్షి' మైత్రి మహిళ ఆధ్వర్యంలో.. టైలరింగ్ కోర్సులో

నేటినుంచి శిక్షణ తరగతులు

సాక్షి మైత్రి మహిళ

'సాక్షి' మైత్రి మహిళ ఆధ్వర్యంలో గురువారం నుంచి టైలరింగ్ కోర్సులో శిక్షణ ప్రారంభం కానున్నట్టు నిర్వాహకులు తెలిపారు. శిక్షణలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు అందజేయనున్నట్టు వెల్లడించారు.

శిక్షణలో నేర్పించే అంశాలు..

బేసిక్స్‌లో..
మెథడ్స్ ఆఫ్ కటింగ్, మెథడ్స్ ఆఫ్ స్టిచింగ్, బేబీ ఫ్రాక్స్, డ్రెస్ పెటి కోట్స్, శారీ పెటికోట్స్.

బ్లౌజెస్‌లో..
రౌండ్ నెక్ బ్లౌజ్, స్క్వేర్ నెక్, హైనెక్, బ్యాక్‌ఓపెన్, కాలర్‌నెక్, ప్యాచ్‌వర్క్, బోట్‌నెక్, ప్రిన్సెస్‌కట్ బ్లౌజెస్.

డ్రెస్సెస్‌లో..
స్మాల్ అంబ్రెల్లా టాప్, ఫిష్ అంబ్రెల్లా టాప్, సెమీ గౌన్, సెమీ అండ్ ఫుల్ పాటియాలా.

శిక్షణ తేదీలు
30.8.17 నుంచి 27.9.17 వరకు.. (25 రోజులు)
ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు

ఆసక్తి గల వారు నేరుగా..
ఆసక్తి గల వారు నేరుగా శిక్షణ కేంద్రానికి వచ్చి ఫీజు చెల్లించి, తరగతులకు హాజరుకావచ్చు.

ఫీజు : 2,000

రిజిస్ట్రేషన్లు, శిక్షణ స్థలం : అనూ బ్యూటీపార్లర్, రవీంద్రనగర్, వినాయక టెంపుల్ దగ్గర, నల్లగొండ.

వివరాలకు : సెల్ : 7730881499 నంబర్‌ను సంప్రదించగలరు.

అంగన్‌వాడీ భవనాల బిల్లులు చెల్లించాలి

- మహిళా, శిశు సంక్షేమ స్థాయి సంఘ సమావేశంలో సభ్యుల డిమాండ్


సమావేశంలో మాట్లాడుతున్న కమిటీ చైర్మన్ చింతల వరలక్ష్మీ

నల్లగొండ :

అంగన్‌వాడీ భవనాల నిర్మాణ బిల్లులు వెంటనే చెల్లించాలని మహిళా, శిశు సంక్షేమ స్థాయి సంఘ సమావేశంలో సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం జెడ్పీ కార్యాలయంలో మహిళా, శిశు సంక్షేమ స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కమిటీ చైర్మన్ చింతల వరలక్ష్మీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వివిధ అంశాలపైన సమీక్షించారు. అంగన్‌వాడీ భవన నిర్మాణాలు పూర్తయినా బిల్లులు చెల్లించడం లేదని గ్రామాల్లో సర్పంచ్‌లు ఫిర్యాదు చేస్తున్నారని సభ్యులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. నిధులు కొరత లేదని, సాంకేతిక సమస్యల కారణంగానే బిల్లులు ఆగిపోయాయని అధికారులు వివరించారు. అనాథ చిన్నారులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం సక్రమంగా అందడం లేదని వివరించారు. కార్పస్ ఫండ్ కింద ప్రైవేటు ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందిస్తున్నట్టు పీడీ పుష్పలత తెలిపారు. ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పనిచేస్తున్న హమాలీలకు కమీషన్ చెల్లింపు రూ.5ల నుంచి రూ. 13లకు పెంచాలని సభ్యులు నిర్ణయించారు. ఈ మేరకు సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు.

అధికారులు హాస్టళ్లను విజిట్ చేయాలి..

సంక్షేమ శాఖల అధికారులు ప్రభుత్వ వసతి గృహాలను విధిగా తనిఖీ చేయాలని సాంఘిక సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్ చుక్కా ప్రేమలత సూచించారు. హాస్టళ్లలో బయోమెట్రిక్ పనిచేయడం లేదని, దీంతో విద్యార్థులకు మెనూ సక్రమంగా అందడం లేదన్నారు. కోడిగుడ్లు, చికెన్ సరిగా పెట్టడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన అధికారులు మాట్లాడుతూ సెప్టెంబర్ నుంచి బయోమెట్రిక్ విధానం పనిచేస్తదని, మెనూ అమల్లో ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో సభ్యులు నాగమణి, శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి


బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు

నల్లగొండ టౌన్ : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయ, ఉగ్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ పందిరి వెంకటేశ్వరమూర్తి, సెక్రటరీ జనరల్ గోన మోహన్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు నల్లగొండ కలెక్టరేట్ నుంచి గడియారం సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి పనిభారాన్ని తగ్గించాలన్నారు. సెప్టెంబర్ 1న మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిర్వహించే నిరసన కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు వెంకట్రాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రవణ్‌కుమార్, సత్యనారాయణరెడ్డి, నర్సింహాచారి, ఎల్బీ శాస్త్రి, కృష్ణమూర్తి, ఇంద్రసేనారెడ్డి, కమలాద్రి, రాకేష్‌కుమార్, రమణ, మాధవి, రమాదేవి, సోమేశ్వరి, రమ్యసుధ, వెంకటనర్సమ్మ, సునీత, ఎన్.పిచ్చయ్య, భాస్కర్, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ జైలు ఏర్పాటుకు స్థల పరిశీలన

చందంపేట(దేవరకొండ) : నేరెడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్ గ్రామ పరిధిలో ఓపెన్ జైలు ఏర్పాటు చేసేందుకు బుధవారం దేవరకొండ ఆర్డీఓ లింగ్యానాయక్ స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నెం. 299లోని 289 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఓపెన్ జైలు కోసం పరిశీలించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థల పరిశీలన జరిపి అధికారులకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు. పెద్దమునిగల్ గ్రామ పరిధిలో సుమారు 300 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించినట్లు తెలిపారు. ఖైదీల కోసం జైలు ఏర్పాటు చేసి అందులో వ్యవసాయ పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట తహసీల్దార్ పగిడిమర్రి శంకర్, నయాబ్ తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ఆర్‌ఐ శ్రీను తదితరులు ఉన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

- ఉపాధ్యాయ సంఘాల నేతల డిమాండ్
- ధర్నాకు 'టీ ఎంప్లాయీస్' మద్దతు

సూర్యాపేట :

సెప్టెంబర్ 1న ఉద్యోగులు, ఉపాధ్యాయులు సీపీఎస్ విధానం రద్దు కోసం తలపెట్టిన ధర్నాకు తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు వర్దెల్లి మల్లయ్య అన్నారు. బుధవారం స్థానిక సంఘం కార్యాలంయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు పెన్షన్ లేకుంటే జీవిత చరమాంకంలో నానా ఇబ్బందులు పడి బతకాల్సిన పరిస్థితి వస్తదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెడద సోమయ్య, ఉపాధ్యక్షుడు ఎం.వెంకట్రామిరెడ్డి, కడవ సోమయ్య, కోశాధికారి వై.అంజయ్య, సూర్యాపేట మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ.ఆసన్‌ఆలీ, డి.రాములు తదితరులు పాల్గొన్నారు.


సూర్యాపేట : బైక్ ర్యాలీ తీస్తున్న జేఏసీ సభ్యులు


అర్వపల్లి : సభ్యత్వం అందజేస్తున్న టీపీపీఎఫ్ నాయకులు

ఎంప్లాయీస్ జేఏసీ ర్యాలీ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రద్దుపర్చిన పెన్షన్ విధానాన్ని తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీపార్కు నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి గోపి, ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి, టీఎన్‌జీవో జిల్లా కన్వీనర్ ఎస్‌కె.జానిమియా, కోకన్వీనర్ మర్యాద సైదులు, డి.శ్రీనివాసరావు, హుస్సేన్, వరప్రసాద్, ఇలియాస్, శివరామిరెడ్డి, వెంకన్న, సైదులు, ఉస్మాన్, వెంకటేశ్వర్లు, వెంకట్రావ్, రజిత, స్వప్న పాల్గొన్నారు.

ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలి

నూతనకల్ (తుంగతుర్తి) : ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్‌రెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన పీఆర్‌టీయూ టీఎస్ మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా నాయకులు మహేశ్వరం వెంకటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, కోటయ్య, రామలింగారెడ్డి, దామెర్ల మల్లయ్య, కోనం వెంకన్న పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

అర్వపల్లి (తుంగతుర్తి) : అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు దబ్బేటి అంజయ్య కోరారు. బుధవారం అర్వపల్లితో పాటు మండలంలోని వివిధ పాఠశాలల్లో టీపీటీఎఫ్ సభ్యత్వ నమోదును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు పగిళ్ళ సైదులు, బి.శ్రీనివాస్, నిమ్మల లింగయ్య, డి.యాదగిరి, సీహెచ్.సత్యనారాయణ, ఆర్.భిక్షం, వై మధు, కె.అశోక్, కె.లోకేష్, తాడూరి శ్రీనివాస్, రవి, రాములు, రేణుక పాల్గొన్నారు.

ఈత చెట్లను పెంచాలి


అవగాహన కల్పిస్తున్న జీవన్‌సింగ్

గరిడేపల్లి (హుజూర్‌నగర్) : హరిత హారం కార్యక్రమంలో భాగంగా కల్లుగీత కార్మికులు ఈత చెట్లను పెంచాలని ఎక్సైజ్ శాఖ నల్లగొండ డిప్యూటీ కమిషనర్ జీవన్‌సింగ్ అన్నారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా మండలంలోని తాళ్లమల్కాపురం కల్లు సొసైటీని ఆయన పరిశీలించి మాట్లాడారు. గుడుంబా తయారీదారులు, అమ్మకపుదారులుపై పీడీయాక్ట్ నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ కె.శ్రీనివాస్, ఎస్‌ఐ శివప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

దిర్శించర్ల గ్రామస్తుల ఆందోళన

నేరేడుచర్ల (హుజూర్‌నగర్) : మండలంలోని దిర్శించర్లలో మంగళవారం రాత్రి నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఆగ్రహించిన గ్రామస్తులు బుధవారం రాత్రి ఆందోళన చేపట్టారు. గ్రామస్తులు సబ్‌స్టేషన్‌కు వెళ్లి మిగతా గ్రామాలకు వెళ్లే విద్యుత్ సరఫరా నిలిపివేశారు. మాగ్రామానికి విద్యుత్ సరఫరా చేయాలని ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ నరేష్ సబ్‌స్టేషన్ వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించి విద్యుత్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. గురువారం ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేసి విద్యుత్‌ను పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపారు. అయినా గ్రామస్తులు ఆందోళన కొనసాగిస్తున్నారు.

ట్రైనీ కలెక్టర్ సందర్శన


మాట్లాడుతున్న ఉదయ్‌కుమార్

సూర్యాపేటరూరల్ : మండలంలోని గాంధీనగర్ గ్రామాన్ని బుధవారం ట్రైనీ కలెక్టర్ ఉదయ్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భగా గ్రామపంచాయతీ కార్యాలయంలో నాలుగు గంటల పాటు రికార్డులన్నింటినీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు, వాటి అమలు తీరు, గ్రామపంచాయతీ బాధ్యతలు వంటి అంశాల గురించి కార్యదర్శితో మాట్లాడారు. గాంధీనగర్ గ్రామం చాలా బాగుందని, ఓడీఎఫ్ గ్రామం కావడంతో పాటు హరితహారం అమలులోనూ ముందుండడం అభినందనీయమన్నారు. ఆయన వెంట సూర్యాపేట ఎంపీపీ వట్టె జానయ్యయాదవ్, కార్యదర్శి సంజీవ ఉన్నారు.

తెలుసుకోకుండా మాట్లాడడం మంత్రికి తగదు


మాట్లాడుతున్న కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట : పబ్లిక్ క్లబ్ విషయంలో జరుగుతున్న పరిణామాలను రాష్ట్ర మంత్రి జగదీశ్‌రెడ్డి తెలుసుకోకుండానే మాట్లాడడం తగదని ఆ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పబ్లిక్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాతబస్టాండ్‌కు అక్రమంగా కంచె వేసి బస్సులను అడ్డుకోవడంతో జోక్యం చేసుకున్నట్లు మంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 2008 నుంచి 2014 వరకు ఆర్టీసీకి క్లబ్ ఖాళీ స్థలం (పాతబస్టాండ్)ను నెలకు రూ.12 వేల చొప్పున లీజుకు ఇచ్చామన్నారు. కాలపరిమితి ముగిసే సమయంలో ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో ఆర్టీసీ అధికారులతో చర్చించి ఈ లీజును రూ.18 వేలుగా నిర్ణయించామన్నారు. 18 నెలలు కిరాయి చెల్లించిన అధికారులు 2017 ఫిబ్రవరిలో ఖాళీ చేస్తామని రాతపూర్వకంగా ఇచ్చారని గుర్తు చేశారు. ఇవేమి తెలుసుకోకుండా మంత్రి విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. ఈ నెల 25న క్లబ్ కార్యవర్గ సమావేశం నిర్వహించి ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ విషయంలో మంత్రి మాట్లాడుతూ సభ్యులను గందరగోళానికి గురి చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో బైరు వెంకన్నగౌడ్, అబ్దుల్ రహీం, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం జప్తు


రికార్డులు స్వాధీనం చేసుకుంటున్న కోర్టు ఫీల్డ్ అసిస్టెంట్

ఆత్మకూర్-ఎస్ (సూర్యాపేట) : ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు భూమి కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వనందుకు తహసీల్దార్ కార్యాలయం జప్తుకు గురైన సంఘటన మండలంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం 1994లో పాతర్లపహాడ్ గ్రామంలో బలహీన వర్గాల గృహ నిర్మాణం కొరకు అప్పటి ప్రభుత్వం అదే గ్రామానికి చెందిన కట్టెకోల నర్సింహారావు, యాదగిరిరావు, విద్యాసాగర్‌రావుల నుంచి 4 ఎకరాల 20 గుంటల భూమిని సేకరించారు. అందుకు కొంత డబ్బు చెల్లించి మిగతాది చెల్లించక పోవడంతో భూమి విక్రయదారులు ఎట సీనియర్ సివిల్‌కోర్టును ఆశ్రయించారు. దీతో రూ.7,35,354 భూమి విక్రయదారులకు చెల్లించాలని 2004లో కోర్టు తీర్పునిచ్చింది.అయినప్పటికీ ప్రభుత్వం డబ్బులు చెల్లించక పోవడంతో మరోమారు భూవిక్రయదారులు కోర్టును ఆశ్రయించగా ఇటీవల సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జి శారద మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జప్తు చేయాలని తీర్పునిచ్చారు. దీంతో బుధవారం కోర్టు ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభాకర్‌రెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో 5 ఫ్యాన్లు, 5 టేబుళ్లు, 2 టైపింగ్‌మిషన్, 10 కుర్చీలు, 10 బీరువాలు జప్తుచేసి రసీదులను డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్‌రావుకు అందించారు. రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.

చెరుకు సుధాకర్ జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న టీఎస్‌యూ నాయకులు

భానుపురి (సూర్యాపేట) : తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ జన్మదినాన్ని సూర్యాపేట పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గుండగాని శేషగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం శేషగౌడ్ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ముక్తకంఠంతో గళమెత్తిన నాయకుడు చెరుకు సుధాకర్ అని పేర్కొన్నారను. మలిదశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారని, పీడీయాక్ట్ కింద ఏడాది పాటు జైలు జీవితాన్ని గడిపారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు గోపగాని సందీప్, ఉపేందర్, జాటంగి సురేష్, చారి, నాగరాజు నాయక్, శంకర్‌చారి, నిమ్మల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న పోలా గాంధీ

నూతనకల్ (తుంగతుర్తి) : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థుల కోసం దాతలు అందించే సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని అమ్మఫౌండేషన్ వ్యవస్థాపకులు పోలా గాంధీ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తాళ్లసింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతికి చెందిన 83 మంది విద్యార్థులకు ఇంగ్లిష్ డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉండడం వలన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. విద్యార్థులు చదువుపై ఏకాగ్రతను పెంచుకొని ఉన్నత లక్ష్యాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మట్టపల్లి గంగమ్మగంగయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ జూల్లూరి సతీష్, ప్రధానోపాధ్యాయులు శేషగాని శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యాయులు వర్దెల్లి కృష్ణ, దుర్గాప్రసాద్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, దేవయ్య, వెంకటేశ్వర్లు, రమాకాంత్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

- కారు డ్రైవింగ్‌పై ఆసక్తి చూపుతున్న యువత, మహిళలు
- అందుబాటులో డ్రైవింగ్ స్కూళ్లు • 20 రోజులపాటు శిక్షణ

షికారుకు సై..



నకిరేకల్ : డ్రైవింగ్ నేర్చుకుంటున్న మహిళ

నకిరేకల్ :

కార్ల ధరలు మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులోకి రావడం, డ్రైవింగ్ చక్కని ఉపాధి అవకాశాలు కల్పిస్తుండడంతో ప్రజలు కారు డ్రైవింగ్‌పై ఆసక్తి చూపిస్తున్నారు. డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చేందుకు మండలకేంద్రాల్లో సైతం డ్రైవింగ్ స్కూల్స్ ఏర్పాటు కావడంతో ముఖ్యంగా యువత, మహిళలు కారు డ్రైవింగ్‌కు సై అంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పటికే పదుల సంఖ్యలో డ్రైవింగ్ స్కూళ్లు ఆవిర్భవించాయి. నకిరేకల్ పట్టణంలో మూడేళ్ల క్రితం ఒక్క డ్రైవింగ్ స్కూల్ ఉండగా ప్రస్తుతం వీటి సంఖ్య ఐదుకు చేరుకుంది. ఆయా స్కూల్స్ పరిధిలో ఇప్పటి వరకు 1,500 మంది డ్రైవింగ్‌పై తర్ఫీదు పొందారు. ఇతర వాహనాలపై ఒకటి రెండు రోజుల్లో నేర్చుకోవడం కంటే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డ్రైవింగ్ స్కూల్‌లో శిక్షణ పొందడం ద్వారా డ్రైవింగ్‌లో పరిపూర్ణత సాధించవచ్చని శిక్షకులు చెబుతున్నారు. డ్రైవింగ్ పూర్తిగా అవగాహన ఉండడంతో పాటు స్కూల్‌లో ఇచ్చే సూచనలు, సలహాలు ప్రమాదాల నివారణకు ఎంతో తోడ్పడతాయన్నారు. 20 రోజుల పాటు శిక్షణ అందిస్తే రూ.2వేలు ఫీజు తీసుకుంటూ స్కూల్ నిర్వాహకులు, డ్రైవింగ్‌లో శిక్షణ ఇస్తున్నారు.

చక్కని ఉపాధి అవకాశాలు

డ్రైవింగ్‌లో శిక్షణ పొందే వారు కనీస విద్యార్హతతోనే లైసెన్స్ పొంది వివిధ రకాలుగా ఉపాధి పొందే అవకాశాలు ఉంది. పాఠశాలలోని వాహనాలు, సొంతంగా కార్లు కొనుగోలు చేసి అద్దెకు తిప్పడంతో పాటు ఆర్టీసీలో డ్రైవర్ పోస్టులకు ఎంపికయ్యే అవకాశం ఉంటుంది. ప్రతి నెల రూ.5వేల నుంచి రూ.10వేల వరకు పొందే వీలుండడంతో డ్రైవింగ్ నేర్చుకునేందుకు గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువకులు, నిరుద్యోగులు ఎక్కువగా ఆసక్తి కనబరుస్తున్నారు.

డ్రైవింగ్‌లో శిక్షణ ఇలా..

- మొదటి మూడు రోజులు వాహనంపై పూర్తిగా అవగాహన కల్పించడం, బేసిక్స్‌లో శిక్షణ ఇవ్వడం, గేర్లు క్లచ్, ఎక్సలేటర్ ఇతర పరికరాలను ఎలా వినియోగించాలో ముందుగా వివరించడం.
- ఆ తర్వాత 10 రోజుల పాటు ప్రతిరోజు 7కిలో మీటర్ల మేర పట్టణ పరిసరాల్లో శిక్షణ ఇవ్వడం.
- మరో 10 రోజులు పట్టణంలో ట్రాఫిక్ రద్దీగా ఉండే ప్రదేశాలలో డ్రైవింగ్‌లో తర్ఫీదు.
- డ్రైవింగ్ నేర్చుకునే సమయంలో శిక్షణార్థులు ఎటువంటి తప్పులు చేసినా, ప్రమాదాలు జరగకుండా శిక్షకుల వద్దనే గేర్లు, ఎక్సలేటర్, క్లచ్ ఆపరేట్ చేసే వీలుగా వాహనంలో ఏర్పాట్లు ఉంటాయి.
- రోడ్డుపై ఏఏ ప్రదేశాల్లో ఎంత స్పీడుతో వెళ్లాలి. ఎలాంటి జాగ్రత్తలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలో అవగాహన కల్పిస్తారు.
- ఆర్అండ్‌బీ రోడ్ల వెంబడి ఏర్పాటు చేసే అన్ని రకాల గుర్తులు తెలియజేస్తారు.

జాబ్‌కు వెళ్లేందుకు..



డ్రైవింగ్‌పై ఎంతో ఆసక్తి ఉంది. ప్రస్తుతం ద్విచక్ర వాహనం నడుపుతూ బ్యాంక్ విధులకు వెళ్తున్నాను. కారు డ్రైవింగ్ కూడా వస్తే అందులోనే వెళ్లవచ్చు. తొలుత స్టీరింగ్ పట్టుకున్నప్పుడు కొంత భయం వేసింది. ఆ తర్వాత కారు నడుపుతుంటే భయం తొలిగి సరదాగా నడుపుతున్నా.

- ప్రగతి, ఎస్‌బీఐ సిబ్బంది, నకిరేకల్

భయం వీడితే సులభం



డ్రైవింగ్ నేర్చుకునే వారు ముందుగా భయం వీడాలి. ఆత్మవిశ్వా సంతో డ్రైవింగ్ చేస్తే శిక్షణ పొందడం చాలా సులువుగా ఉంటుంది. శిక్షణ పొంది డ్రైవింగ్ చేస్తే పొరపాట్లు జరగకుండా ఉంటాయి. తద్వారా ప్రమాదాలు జరగవు. శిక్షణార్థులకు డ్రైవింగ్‌పై పూర్తిగా అవగాహన కల్పిస్తాం. ఇప్పటి వరకు మా డ్రైవింగ్‌స్కూల్ ద్వారా 1,000మందికిపైగా శిక్షణ పొందారు.

- నిమ్మనగోటి నర్సింహ, శిక్షకుడు, పవన్‌సాయి డ్రైవింగ్‌స్కూల్, నకిరేకల్

మనిషి జీవితాన్ని చదువు ఎలా నిలబెడుతుందో తెలియజేయడానికి ఉదాహరణ ఈ పల్లె. ఒక దీపం వేల దీపాలను వెలిగించినట్టుగా.. ఊళ్లో కొందరు చదువుకున్న వారుంటే ఎంత మందిని ఉన్నతులుగా తీర్చిదిద్దవచ్చో నిరూపించింది..ఈ గ్రామం. ఊరును, అక్కడి ప్రజల జీవితాన్ని ఓచిన్న ఆశ్రమ పాఠశాల ఎంతగానో మార్చివేసింది. కొలువుల పల్లెగా గుర్తింపు పొందిన నల్లగొండ జిల్లా చందంపేట మండలం తెల్దేవర్‌పల్లి గ్రామంపై ప్రత్యేక కథనం



తెల్దేవర్‌పల్లిలో ఇంటికో ప్రభుత్వ ఉద్యోగి

- రూ.లక్షకుపైగా జీతం తీసుకుంటూ ఉన్నత స్థాయిలో ఉన్న వారి సంఖ్య వందల్లోనే..
- ఊరి ప్రజల జీవితాన్ని మలుపుతిప్పిన చిన్న ఆశ్రమ పాఠశాల

ఉద్యో

దేవరకొండ :

ఊళ్లకు దూరంగా.. గుట్టల మధ్య విసిరేసినట్లు ఉన్న తెల్దేవర్‌పల్లి కొలువుల ఊరుగా పేరొందింది. రెండుసార్లు సాగర్ కృష్ణాజలాలతో ముంపునకు గురైతే వలస వచ్చి ఉంటున్న ఊరిది. ఇంటికో ఉద్యోగి ఉన్న ఒకటిరెండు ఊళ్ల గురించి మనకు తెలుసు. ఊరంతా డ్రైవర్లున్న ఊరి గురించి కూడా తెలుసు. కానీ ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడి నెలకు రూ.లక్షకుపైగా జీతం తీసుకుంటున్న ఉన్నత ఉద్యోగులు ఈ ఊళ్లో చాలా మందే ఉన్నారు.. ఇక చదువుకున్న వారికి కొదవే లేదు. ఇంత ఘనత సాధించడానికి కారణం ఏమిటంటే ఆ ఊరి బడే.

ఉన్నత ఉద్యోగాల్లో వందల మంది..

3,500 మంది ఓటర్లున్న ఈ ఊరు.. నియోజకవర్గ కేంద్రానికి 30 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ఊళ్లో ఉండి అక్కడి ఆశ్రమ పాఠశాలలో చదువుకుని ఉన్నత ఉద్యోగాల్లో ఉన్న వారు ఎంతో మంది ఉన్నారు. జాయింట్ కమిషనర్లుగా, వివిధ శాఖలకు డైరెక్టర్లుగా, మేనేజర్లుగా, డెవలప్‌మెంట్ ఆఫీసర్లుగా, కాలేజీ ప్రిన్సిపాళ్లుగా ఎంతో మంది వివిధ ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో
డాక్టరేట్ పట్టాలు పుచ్చుకున్న వారూ ఉన
విద్యార్థులకు కొదవే లేదు. సరాసరిన ఇం
ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా రూరల్ డెవల
గా పనిచేస్తున్న సపావట్ మోతీలాల్‌ది కు
బోర్డులో డివిజనల్ ఇంజనీర్‌గా పని చేస్తు
సీ రామగుండంలో మేనేజర్‌గా పని చేస్తు
జువాలజీలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చే
ప్‌మెంట్ కార్పొరేషన్‌లో అసిస్టెంట్‌గా పని
ఊరే. హిందూస్థాన్ కార్పొరేషన్ పెట్రోలి
పీసీఎల్)లో మేనేజర్‌గా పని చేస్తున్న ప్రత
లీమ్యానాయక్‌తో పాటు వైజాక్ జూనియ
ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న బిచ్చానాయక్,
ఇక స్థానికంగా ఉంటూ

ఆధ్యాత్మికం

శ్రీలక్ష్మీనారసింహుడికి విశేష పూజలు

యాదగిరికొండ (ఆలేరు) :

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బుధవారం ఆలయ అర్చకులు తిరుమంజన సేవ, గరుఢ వాహనసేవ, అష్టోత్తరాలు, సువర్ణ పుష్పార్చన వంటి నిత్యార్చనలతో పాటు విశేష పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వయం భూమూర్తులకు పంచామృతాలతో అ
షేకం చేసి పట్టువస్త్రాలు ధరింపజేశారు. సాయ
త్రం వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అల
కారం చేసి స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను గరు
వాహన సేవలో బాలాలయంలో ఊరేగించారు. కార్య
మంలో ఆలయ ప్రధానార్చకులు కారంపూడి నరసింహ
చార్యులు, గట్టు యాదగిరిస్వామి, మంగళగిరి నరసింహ
మూర్తి, ఆలయ అధికారులు సంద్ర మల్లేష్, రఘు తదితరు
లు పాల్గొన్నారు.



ఆలయంలో నిత్య
కల్యాణం
నిర్వహిస్తున్న
ఆలయ అర్చకులు

మన ఊరు


తెల్దేవర్‌పల్లి గ్రామ వ్యూ

గుల ఊరు !

స్థిరపడ్డారు. ఇందులో పీహెచ్‌డీ,
న్నారు. ఇక బీటెక్ పూర్తి చేసిన
టికో ఉద్యోగి ఉంటారు.
మెంట్‌లో జాయింట్ కమిషనర్
డా ఇదే గ్రామం. సెంట్రల్ రైల్వే
న్న థావుర్యానాయక్‌ది, ఎన్‌టీపీ
న్న లక్ష్మానాయక్‌ది, మైన్స్ అండ్
స్తున్న మోహన్‌లాల్‌ది, డైరీ డెవల
చేస్తున్న మౌనికది కూడా ఈ
యం కార్పొరేషన్ లిమిటెడ్(హెచ్
ప్, డీఈఓగా పని చేస్తున్న
ర్ కాలేజీ

ట్రాన్స్‌కో ఏఈగా పని చేస్తున్న చందు, ఏఓగా పని చేస్తున్న కేతావత్ లక్పతి, ఎల్‌ఐసీ ఎస్‌డీఏ సురేందర్ ఇలా చెప్పుకుంటూ పోతే ఒకరు ఇద్దరు కాదు వందల్లో ఉంటారు. ఇక ఇక్కడ చదువుకుని విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారు కూడా సుమారు పది మంది వరకు ఉంటారు. అంతే కాదు.. టీచర్లు, ఎల్‌ఐసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, డ్రైవర్లు, కండక్టర్లు ఇతర ఉద్యోగాల్లో స్థిరపడ్డ వాళ్లు కూడా చాలా మందే ఉంటారు. వీరిని చూసి గ్రామ యువకులు స్ఫూర్తిగా తీసుకుంటారు.

ఆశ్రమ పాఠశాలే బీజం

బడి ఉంటేనే బాట పడుతుంది.. చదువుకుంటేనే భవిష్యత్ ఉంటుంది. ఇంత మందికి భవిష్యత్ ఇచ్చింది మాత్రం ఆ ఊరి ఆశ్రమ పాఠశాలే. పాఠశాలలే గగన మైపోయిన ఆ రోజుల్లో అప్పటి ఎంపీ రవీంద్ర నాయక్ 1979లో ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేయించారు. ఆ ఆశ్రమ పాఠశాలే ఇంత మంది ఉన్నతికి బీజమైంది. అప్పట్లో ఆ ఊళ్లో ఉన్న గిరిజనులు, పెద్ద మనుషులు చదువుకొమ్మని పిల్లలను ప్రోత్సహించారు. ఆ పిల్లలే నేటి యువతకు స్ఫూర్తిగా మారారు. వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకున్నారు. అప్పట్లో ఆ ఊరికి బావోజీగా ఉండి సర్పంచ్‌గా పనిచేసిన భగవాన్‌జీ కొంత మంది విద్యార్థులను ప్రోత్సహించడం, వారు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడడంతో అక్కడి యువతకు చదువు ప్రాధాన్యత తెలిసివచ్చింది. చదువుకుంటే భవిష్యత్తు ఉంటుందన్న ఆలోచన మొదలైంది. ఆ ఆలోచనే నేడు ఎంతో మందిని ఉన్నత స్థాయిలో నిలబెట్టింది.

ఆశ్రమ పాఠశాల ఏర్పాటు మా అదృష్టం



ఒక్కపూట తిండి కోసం రోజులకు రోజులు శ్రమపడ్డాం. మా అదృష్టానికి ఊరికొచ్చిన ఆశ్రమ పాఠశాల తోడైంది. అప్పట్లో మాకు చదువు చెప్పిన టీచర్లు కూడా నిబద్ధతతో పని చేశారు. అదే ఈ రోజు మా ఎదుగుదలకు కారణమైంది. చదువుకుంటే ఏమవుతుంది అనడానికి ఒకరి నుంచి ప్రారంభమైన స్ఫూర్తి.. ఇప్పుడు వందల మందిని చదువుకున్న వారిగా నిలబెట్టింది.

- థావుర్యానాయక్, సెంట్రల్ రైల్వే డీఈ

చదువుకుంటేనే భవిష్యత్



మా ఊళ్లో ఇంటికో ఉద్యోగి ఉన్నారు. చదువు ఉంటేనే ఎదగ్గలం అన్న ఆలోచన జనాల్లో వచ్చింది. ఆ ఆలోచనే తమ పిల్లలను ఎలాగైనా చదివించాలని తల్లిదండ్రుల్లో బలమైన ఆశయంగా మారింది. నాతో పాటు చదువుకున్న వాళ్లు ఇంకా ఉద్యోగ ప్రయత్నాల్లో కూడా ఉన్నారు. నాకంటే ముందు చదువుకున్న వారు లక్షలకు లక్షలు జీతం తీసుకుంటున్న వాళ్లూ ఉన్నారు. ఏదేమైనా చదువుకుంటేనే భవిష్యత్. ఈ విషయం పెద్దలు పిల్లలకు చెప్పాలి. పిల్లలు కష్టపడి ఎదగాలి.

- చందు, ట్రాన్స్‌కో ఏఈ

ప్రభుత్వ హాస్టల్‌లో ఉంటూ చదువుకున్నాం..



1974 ముందు వరకు తెల్దేవర్‌పల్లిలో చదువుకున్న వాళ్లు ఒకరిద్దరు కూడా లేరు. కానీ బావోజీ చదువుకున్న ప్రాధాన్యతను తెలిపారు. అప్పుడే ఊరికి ఆశ్రమ పాఠశాల కూడా వచ్చింది. చదువుకోవడం మొదలుపెట్టాం. ఎంతో శ్రమకోర్చాం, కష్టపడ్డాం. ప్రభుత్వ హాస్టల్‌లో ఉంటూ చదువుకున్నాం. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగం పొందాం. నన్ను చూసి ఎంతో మంది చదువు విలువను గుర్తించగలిగారు. నేను కూడా చదువుకుంటే ఉద్యోగాలు వస్తాయని వారిలో స్ఫూర్తిని నింపడానికి ప్రయత్నించా.

- ఎస్. మోతీలాల్, రూరల్ డెవలప్‌మెంట్ జాయింట్ కమిషనర్

సాక్షరభారత్ కేంద్రాల నిర్వహణకు నిధులు మంజూరు కాకపోవడం, కోఆర్డినేటర్లకు కూడా వేతనాలు సక్రమంగా రాకపోవడం, ఉద్యోగభద్రత లేకపోవడంతో గ్రామ, మండల కోఆర్డినేటర్లు ఆందోళన బాట పట్టారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన సమ్మె ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడో రోజుకు చేరుకుంది.

ఆందోళన బాటలో..

మూడో రోజుకు చేరిన సాక్షరభారత్ కోఆర్డినేటర్ల సమ్మె

- మూతపడిన వయోజన విద్యాకేంద్రాలు
- ఉమ్మడి జిల్లాలో 2,369 మంది మండల, గ్రామ కోఆర్డినేటర్లు

అర్వపల్లి (తుంగతుర్తి) :

నిరక్షరాస్యతను నిర్మూలించి, సంపూర్ణ అక్షరాస్యత సాధనకు గ్రామాల్లో 2010 ఆగస్టులో వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో సాక్షరభారత్ కేంద్రాలు ఏర్పాటయ్యాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో గ్రామ, మండల కోఆర్డినేటర్లను నియమించారు. గ్రామ పంచాయతీకి ఇద్దరు గ్రామ కోఆర్డినేటర్లు, మండల స్థాయిలో మండల కోఆర్డినేటర్‌ను ఏర్పాటు చేసి కేంద్రాల నిర్వహణ చేస్తున్నారు. కానీ ప్రభుత్వం కేంద్రాల నిర్వహణకు నిధులు మంజూరు చేయకపోవడంతో కేంద్రాలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి.

అన్నీ బంద్

సాక్షరభారత్ గ్రామ కోఆర్డినేటర్లకు నెలకు రూ. 2,000, మండల కోఆర్డినేటర్లకు నెలకు రూ. 6,000 చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి గౌరవ వేతనాలు చెల్లిస్తున్నాయి. ఇందులో 70శాతం కేంద్ర వాటా కాగా, 30 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. అయితే 15నెలల నుంచి గౌరవ వేతనాలు నిలిచిపోయాయి. అలాగే కేంద్రాలకు వచ్చే పేపర్ బిల్లులు 16నెలల నుంచి రావడం లేదు. నిర్వహణ ఖర్చుల బిల్లులు బంద్ అయ్యాయి. దీంతో సాక్షరభారత్ కేంద్రాల నిర్వహణ కష్టంగా మారింది.

ఉమ్మడి జిల్లాలో కోఆర్డినేటర్ల వివరాలు

గ్రామ కోఆర్డినేటర్లు	2,310 మంది
మండల కోఆర్డినేటర్లు	59మంది

జిల్లాలవారీగా...

జిల్లా	గ్రామకోఆర్డినేటర్లు	మండల కోఆర్డినేటర్లు
నల్లగొండ	1002	27
సూర్యాపేట	646	18
యాదాద్రిభువనగిరి	662	14


మోతెలో సమ్మె చేస్తున్న సాక్షరభారత్ కోఆర్డినేటర్లు

మూతపడిన కేంద్రాలు

కోఆర్డినేటర్లు మూడు రోజులుగా సమ్మెకు దిగడంతో గ్రామాల్లో వయోజన విద్యాకేంద్రాలు మూతపడ్డాయి. ప్రతిరోజు కేంద్రాలకు వెళ్లి పత్రికలు, పుస్తకాలు చదువుకునే వారు ఇబ్బంది పడుతున్నారు. కోఆర్డినేటర్లు ఆయా మండల పరిషత్ కార్యాలయాల ఎదుట సమ్మె చేస్తున్నారు.

డిమాండ్లు ఇవీ..

- ఉద్యోగ భద్రత కల్పించాలి
- గ్రామ కోఆర్డినేటర్లకు నెలకు రూ.10వేలు, మండల కోఆర్డినేటర్లకు రూ. 30వేలు వేతనం నెలనెలా చెల్లించాలి.
- గ్రామాల్లోని వయోజన విద్యా కేంద్రాలను గ్రంథాలయాలుగా మార్చాలి.
- కోఆర్డినేటర్లకు బీమా సౌకర్యం కల్పించాలి
- వయోజన విద్యాశాఖను పంచాయరాజ్‌శాఖలో విలీనం చేయాలి.
- నిర్వహణ బిల్లులు ప్రతినెలా చెల్లించాలి.
- మండల కోఆర్డినేటర్లను క్రమబద్ధీకరించి కొత్త జిల్లాలలో ఏశాఖలలోనైనా సేవలను వినియోగించుకునేలా చేయడం.

ఉద్యోగ భద్రత కల్పించాలి



వయోజన విద్యా కేంద్రాల్లో పనిచేసే గ్రామ, మండల కోఆర్డినేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి. అలాగే హెచ్‌ఆర్ పాలసీ వర్తింపజేయాలి. గ్రామ కోఆర్డినేటర్లకు నెలకు రూ. 10వేలు, మండల కోఆర్డినేటర్లకు నెలకు రూ. 30వేల వేతనం చెల్లించాలి.

- మిడతనపల్లి సురేష్, వయోజన విద్యా కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

కుటుంబం గడవడం కష్టంగా మారింది



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2,369 మంది గ్రామ, మండల కోఆర్డిటర్లు పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఇచ్చే గౌరవ వేతనాలతో కుటుంబంగడవడం కష్టంగా మారింది. నిర్వహణ ఖర్చులు కూడా సక్రమంగా రాక ఇబ్బంది పడుతున్నాం. పత్రికల బిల్లులు కూడా నెలనెలా చెల్లించాలి.

- పి. యుగేంధర్, మండల కో ఆర్డినేటర్

అరకపట్టిన కర్షకులకే..

- రైతు సమన్వయ కమిటీలో ప్రాతినిధ్యం
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి
- ఉమ్మడి జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం


కలెక్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

దురాజ్‌పల్లి(సూర్యాపేట) :

పట్టా భూమి కలిగి సొంతంగా వ్యవసాయం చేస్తున్న కర్షకులకే గ్రామ రైతు సయన్వయ కమిటీలో ప్రాతినిధ్యం కల్పించనున్నట్లు రాష్ట్ర విద్యుత్, ఎస్సీకులాల అభివృద్ధిశాఖ మాత్యులు జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం సూర్యాపేట కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు గౌరవ్‌ఉప్పల్, సురేంద్రమోహన్, అనితారామచంద్రన్, సంయుక్త కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో నిర్వహించిన సమావేశంలో రైతు సమాఖ్యల ఏర్పాటుపై మంత్రి చర్చించారు. ప్రభుత్వం రూపొందించిన విధివిధానాలను కచ్చితంగా అమలు చేయాలని వ్యవసాయాధికారులకు ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే రైతు సమాఖ్యలో సామాజిక, సమతుల్యాన్ని పాటించాలని తెలిపారు. రెవెన్యూ గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని పదిహేను మంది రైతులతో రైతు సమన్వయ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. గ్రామ రైతు సమన్వయ కమిటీల్లో సభ్యులుగా ఉన్న రైతులు మాత్రమే మండల స్థాయిలో 24మంది, జిల్లాస్థాయిలో 24 మంది, రాష్ట్రస్థాయిలో 42మందితో నియమించే రైతు సమాఖ్యలలో నియామకం ఉండనున్నట్లు తెలిపారు. స్వయంగా రైతు అయిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు వ్యవసాయంలో ఉన్న సాధక బాధకాల పట్ల పూర్తిగా అవగాహన ఉన్న రైతులు మాత్రమే ఇందులో ఉంటారని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి ఈ సమాఖ్యలు కృషి చేస్తాయని తెలిపారు. వ్యవసాయం దాని అనుబంధ రంగాలను సమన్వయ పరిచి రైతుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి ఆదాయాన్ని రెట్టింపు చేయడమే ప్రభుత్వ సంకల్పమన్నారు. గ్రామ రైతు సమన్వయ కమిటీల నియామకం పట్ల పారదర్శకంగా జవాబుదారితనంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు.

జనవరి నుంచి ప్రతి ఇంటికీ తాగునీరు

జనవరి 1 నుంచి నల్లాల ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు అందించనున్నట్టు మంత్రి జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ నందు నల్గొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్లు గౌరవ్ ఉప్పల్, సురేంద్రమోహన్, అనితారామచంద్రన్, సంయుక్త కలెక్టర్లు, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మిషన్ భగీరథ పనుల ప్రగతిని చర్చించారు. ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లా, మండల కేంద్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నందున భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఓహెచ్‌ఎస్ఆర్ ట్యాంకులను నిర్మించనున్నట్లు తెలిపారు. నిర్దేశిత సమయంలోపు పనులు పూర్తి చేసేందుకు క్షేత్రస్థాయి ఉద్యోగులు ప్రతిరోజు పని ప్రదేశాలను సందర్శించి పురోగతి నివేదికలు ఇవ్వాలన్నారు. రెగ్యులర్‌గా మానిటరింగ్ చేయాలని అధికారులకు ఆదేశించారు. సీజ్ చేసిన ఇసుకను మిషన్ భగీరథ, ఇంట్రా విలేజ్ పైప్‌లైన్ల నిర్మాణ పనులకు కేటాయించాలని కలెక్టర్లకు సూచించారు. రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలకు కూడా మిషన్ భగీరథ నీళ్లందే విధంగా పనులు చేయాలని తెలిపారు. పైపులైన్లు పొడగింపు ద్వారా మిషన్ భగీరథ అందించే వెసులుబాటు ఉన్న చోట మంజూరైనప్పటికీ ప్రారంభించని ఓహెచ్‌ఎస్ఆర్‌లను రద్దు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- జెడ్పీ చైర్మన్ నేనావత్ బాలునాయక్


స్త్రీశక్తి భవనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీచైర్మన్

చింతపల్లి : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీ చైర్మన్ నేనావత్ బాలునాయక్, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రూ.32లక్షల వ్యయంతో నిర్మించిన నూతన స్త్రీ శక్తి భవనాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ వాంకుడావత్ రవి, జెడ్పీటీసీ జటావత్ హరినాయక్, తహసీల్దార్ దేవదాసు, ఎంపీడీవో మమతబాయి, ఏపీఎం విజయలక్ష్మి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన : ఆర్డీఆర్


మాట్లాడుతున్న మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి

నాగారం: రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగుతోందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పసునూర్ గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు కొత్త కార్యక్రమాలు చేపడుతున్నారని విమర్శించారు. రైతులకు పెట్టుబడుల నిమిత్తం ఎకరాకు సంవత్సరానికి రూ.8000 ఇస్తామని ఖరీఫ్ సీజన్‌కు ముందే ప్రకటించి నేడు మాటమార్చి 2018–19లో అమలు చేస్తామని చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, ఇంటికో ఉద్యోగం, మైనార్టీలకు, ఎస్టీలకు 12శాతం రిజర్వేలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి మోసం చేశారని ధ్వజమెత్తారు. రైతు సమన్వయ కమిటీలతో టీఆర్‌ఎస్ నాయకులకే తప్పా రైతులకు ప్రయోజనం చేకూరదని విమర్శంచారు. సమావేశంలో లేజర్ కంటివైద్య నిపుణులు డాక్టర్ వడ్డేపల్లి రవికుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెవిటి వెంకన్నయాదవ్, గుడిపాటి నర్సయ్య, రేతినేని శ్రీనివాస్, మడ్డి కృష్ణమూర్తి, లింగయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

భూ సర్వేలతో మభ్యపెడుతున్న సర్కార్

- బూడిద భిక్షమయ్యగౌడ్


మాట్లాడుతున్న బూడిద భిక్షమయ్యగౌడ్

మోటకొండూర్ : రాష్ట్రప్రభుత్వం భూ సర్వేల పేరిట ప్రజలను మభ్యపెడుతోందని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా డీసీసీ అధ్యక్షుడు బూడిద భిక్షమయ్యగౌడ్ ఆరోపించారు.బుధవారం మండల కేంద్రంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతు కమిటీల పేరుతో ప్రభుత్వం పటేల్, పట్వారీ విధానాలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. మండల కేంద్రానికి చెందిన భూమండ్ల లింగ స్వామి ఆధ్వర్యంలో యువత పెద్దెత్తున పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గంగపురం మల్లేష్, పచ్చిమట్ల మదార్‌గౌడ్, నెమ్మాని సుబ్రమణ్యం, సిరబోయిన మల్లేష్‌యాదవ్, బీర్ల అయిలయ్య,పన్నాల నవీన్‌రెడ్డి,కానుగంటి బాలరాజ్‌గౌడ్,అంబాల శ్రీను, ముద్దసాని సిద్దులు,రేగు చంద్రశేఖర్, భూమండ్ల మల్లేష్,భైరపాక స్వామి,శీల బాలకృష్ణ,నాగచందర్,పాండు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- ఐద్వా రాష్ట్ర కార్యదర్శి హైమావతి

కోదాడఅర్బన్ : మహిళలకు సమాన పనికి సమాన వేతనం చెల్లించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి బి.హైమావతి డిమాండ్ చేశారు. కోదాడ పట్టణంలోని ఆర్‌ఎస్‌వీ ఫంక్షన్‌హాల్‌లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సదస్సులో భాగంగా బుధవారం మహిళలపై హింస–పాలకుల వైఖరి అనే అంశంపై చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగంలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నా వారికి పనికి తగ్గట్లుగా వేతనాలు లభించడం లేదన్నారు. మహిళా కూలీలు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.ప్రసాద్, ముల్కలపల్లి రాములు, మట్టపల్లి సైదులు, పద్మావతి, బొప్పని పద్మ, కె.ప్రసాద్, జె.బసవయ్య, ఎం.ముత్యాలు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి


బీమా పథకాన్ని ప్రారంభిస్తున్న విప్ సునీత

యాదగిరిగుట్ట: వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్రమను బలోపేతం చేయడానికి సీఎం కేసీఆర్ కషి చేస్తున్నారని ప్రభుత్వ విప్ గొంగిడి సునిత మహేందర్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పశుగ్రామీణాభివద్ధి, జిల్లా పాడి పరిశ్రమ ఆధ్వర్యంలో పాడి పశువులకు బీమా పథకాన్ని యాదగిరిగుట్ట మండలం కాచారం పరిధిలోని ధర్మారెడ్డిగూడెంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోనే యాదాద్రి భువనగిరి జిల్లా పాడి పరిశ్రమకు పెద్ద పీట వేస్తుందన్నారు. ఇక్కడ అత్యధికంగా ప్రజలు పాడి పరిశ్రమపై ఆధారపడుతున్నట్లు చెప్పారు. ఇక్కడి నుంచే అధికంగా పాల ఉత్పత్తి జరుతున్నాయన్నారు. ఆలేరు, యాదగిరిగుట్ట, రాజపేట ప్రాంతాల్లోన్ని ప్రజలు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను సమానంగా కాపాడుకుంటూ వస్తున్నారని చెప్పారు. కేసీఆర్ రైతు కుటుంబం నుంచి వ్యక్తి కాబట్టే.. రైతుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని పేర్కొన్నారు. టిఆర్ఎస్ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి, అల్డా చైర్మన్ మోతే పిచ్చిరెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో రైతు సంక్షేమాన్ని అప్పటి పాలకులు విస్మరించారని విమర్శించారు. అంతకు ముందు సంకరజాతికి చెందిన దూడల ప్రదర్శనను విప్ తిలకించారు. అనంతరం గొర్రెల కాపరులకు సబ్సిడీ గొర్రెలను అందజేశారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి మధన్‌కుమార్, డీఎల్‌డీఏ ఈఓ శ్రీనివాస్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ కాలే సుమలత, పశు వైద్యాధికారి సంధ్య, ఎంపీపీ గడ్డమీది స్వప్న, జెడ్పీటీసీ కర్రె కమలమ్మ, సర్పంచ్ స్వర్గం పరమేశ్వరీ, ఎంపీటీసీ నమిలే అరుణ తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌కు నీటిని విడుదల చేయించాలి


సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి


నల్లగొండ టౌన్ : కర్నాటక రాష్ట్రంపై ఒత్తిడి తీసుకొచ్చి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద సీపీఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున రైతులతో ధర్నా నిర్వహించిన అనంతరం ప్రభుత్వంలో చలనం వచ్చిందన్నారు. అందులో భాగంగా సీఎం కేసీఆర్ నీటిపారుదలశాఖ అధికారులతో హైదరాబాద్‌తో పాటు నల్లగొండ జిల్లా సాగునీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. ఉత్తర తెలంగాణపై వున్న ప్రేమను దక్షణతెలంగాణపై ముఖ్యమంత్రి కేసీఆర్ చూపడం లేదని విమర్శించారు. గోదావరి నదీపై ఉన్న ప్రాజెక్టుల సత్వర పూర్తికి చూపెడుతున్న ప్రేమను దక్షణ తెలంగాణలోని కష్ణానదిపై వున్న ప్రాజెక్టుల పూర్తిపై ఆసక్తిని చూపడం లేదని విమర్శించారు. ఎస్ఎల్‌బిసి సొరంగమార్గం, వరదకాల్వ పనుల పూర్తి కోసం ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. సీఎం కేసీఆర్ వివక్షతను విడనాడి పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం కషి చేయాలని కోరారు. రైతు సమన్వయ కమిటీల ఏర్పాటు ఏకపక్షంగా చేయడం సరికాదని, అన్ని పార్టీలను కలుపుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండా శ్రీశైలం, డబ్బికార్ మల్లేశ్ తదితరులున్నారు.

నార్మాక్ రైతులకూ సబ్సిడీ వర్తింపజేయాలి


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న నార్మాక్ చైర్మన్


సాక్షి, యాదాద్రి/ సూర్యాపేట రూరల్ : రాష్ట్రంలో విజయడెయిరీ రైతులకు లీటర్ పాలకు ఇస్తున్న రూ.4 సబ్సిడీని నార్మాక్ రైతులకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని పాలకవర్గం కోరింది. బుధవారం నార్మాక్ చైర్మన్ గుత్తా జితేందర్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్‌శర్మలను కలిసి విజ్ఞప్తి చేశారు. నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల పరిధిలో సుమారు 55వేల మంది పాడిరైతుల ద్వారా రోజు లక్ష లీటర్ల పాలను సేకరిస్తున్నట్లు వారు వివరించారు. కార్యక్రమంలో నార్మాక్ పాలకవర్గ సభ్యులు శ్రీశైలం, చల్లా సురేందర్‌రెడ్డి , కృష్ణారెడ్డి, భూపల్‌రెడ్డి, శ్రీనివా స్‌రావు, భిక్షపతి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, వెంకటరాంరెడ్డి, నారా యణరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, జలంధర్‌రెడ్డి, నార్మాక్ ఎండీ రమేష్ ఉన్నారు

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో కేవలం తొమ్మిది నెలల్లోనే పూర్తిచేసిన భక్తరామదాసు ప్రాజెక్టు సైతం పాలేరు రిజర్వాయర్‌పై నిర్మించిందే. దీన్ని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా నాలుగు మండలాల పరిధిలోని 70 వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది.



పాలేరు.. పరవళ్లు

ఖమ్మం జిల్లాలోని 16 మండలాల పరిధి ఆయకట్టుకు జీవం



ఖమ్మం జిల్లా నుంచి వాకెపల్లి హన్మంతరెడ్డి :

పాలేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఖమ్మం జిల్లాలోని 16 మండలాల ప్రజలకు జీవనాధారం. మత్స్యసంపదకు నెలవు. నాగార్జునసాగర్ ఎడమ కాలువను పాలేరుతోనే అనుసంధానం చేశారు. జిల్లాలో సాగర్ రెండో జోన్ ఇక్కడి నుంచే ప్రారంభమవుతుంది. ఖమ్మం నగర ప్రజలతోపాటు వందలాది గ్రామాల ప్రజల దాహార్తిని పాలేరు రిజర్వాయర్ తీరుస్తున్నది.

లక్షలాది ఎకరాలకు సాగునీరు




పాలేరు రిజర్వాయర్ నుంచి ఎడమ కాలువ ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. జిల్లాలో 16 మండలాల్లో 80 కిలోమీటర్ల మేర కాలువను నిర్మించారు. దీని ఆయకట్టు పరిధిలో 2.80 లక్షల ఎకరాల్లో వరి, మరో 3 లక్షల ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగవుతున్నాయి. పాలేరు పాతకాలువ ద్వారా కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో వరి, చెరకు పంటలకు నీరిస్తున్నారు.

గేట్లు ప్రత్యేకం



ఇక రిజర్వాయర్‌కు ఏర్పాటు చేసిన గేట్లు ప్రత్యేకం. రిజర్వాయర్ నిండితే దానికి ఎటువంటి ప్రమాదం లేకుండా వాటంతట అవే పడిపోయేలా ఫాలింగ్ గేట్లు అమర్చారు.

కొన్నాళ్లుగా కష్టాలు: సాగర్ ప్రాజెక్టుకు అనుసంధానంగా ఉన్న పాలేరు రిజర్వాయర్‌కు కొన్నేళ్లుగా సాగర్ జలాలు సకాలంలో చేరకపోవడంతో జిల్లాలోని సాగర్ ఆయకట్టు రైతాంగం ఇబ్బంది పడుతోంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగర్ పూర్తిస్థాయిలో నిండక పాలేరుకు నీళ్లు రావడం లేదు. దీంతో రబీకి క్రాప్ హాలీడే ప్రకటించిన సందర్భాలున్నాయి.





గాడి మే గంజాయ్..

ఒడిశా నుంచి తెలుగు రాష్ట్రాలకు రవాణా

రైళ్లలో నిరంతర తరలింపు

రవాణాకు ప్రొఫెషనల్స్‌ను వినియోగిస్తున్న వైనం

వరుస పట్టివేతలు.. నార్కొటిక్స్ విభాగం ఆరా!



కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి తరలిస్తూ వరంగల్ జీఆర్‌పీకి పట్టుబడిన ఒడిశాకు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు

భువనేశ్వర్ నుంచి ముంబై వెళ్లే కోణార్క్, సంబల్‌పూర్, నాగావళి, లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు నిత్యం ప్రయాణిస్తున్నారు. సాధారణ ప్రయాణికుల తరహాలో రైళ్లలో ఎక్కుతూ ట్రావెల్ బ్యాగుల్లో కేజీల కొద్దీ గంజాయిని తరలిస్తున్నారు. ఒక్క ట్రిప్పు గంజాయి సరఫరా చేస్తే రూ.2 వేల నుంచి రూ.10 వేల వరకు ట్రాన్స్‌పోర్టర్లకు గంజాయి వ్యాపారులు ఇస్తున్నారు. దీంతో ఒడిశాలో ఈ తరహా ట్రాన్స్‌పోర్టర్లు ఎక్కువయ్యారు. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదన వస్తుండడంతో వరంగల్ నగరానికి చెందిన కొందరు కూడా ట్రాన్స్‌పోర్టర్ అవతారం ఎత్తారు.

గంజాయ్ ఎక్స్‌ప్రెస్..

ఇటీవల తెలంగాణ సర్కార్ గంజాయి, డ్రగ్స్ అక్రమ వ్యాపారంపై కన్నెర్ర చేయడంతో రైళ్లలో గంజాయి రవాణా చేస్తున్న వారు వరుసగా అరెస్టు అవుతున్నారు.



వరంగల్ నుంచి అలువాల సదాశివుడు:

మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం జోరుగా సాగుతోంది. హైదరాబాద్‌తోపాటు తెలుగు రాష్ట్రాల్లోని ద్వితీయ శ్రేణి పట్టణాలకు సైతం గంజాయి, డ్రగ్స్ వంటివి ఈజీగా చేరిపోతున్నాయి. ఇప్పటికే వేల సంఖ్యలో యువత మత్తుకు బానిస కావడంతో అక్రమార్కులు వ్యాపారాన్ని మరింత విస్తరిస్తున్నారు. అయితే ముఖ్యంగా ఒడిశా నుంచి నిత్యం వందల కేజీల గంజాయి తెలుగు రాష్ట్రాలకు చేరిపోతున్నట్టు ఇటీవల పట్టివేతలను చూస్తే తెలుస్తోంది. ఒడిశా రాష్ట్రంతోపాటు, ఆంధ్రప్రదేశ్ విశాఖ ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాల్లో పండించిన గంజాయి పంటను శుద్ధి చేసి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ముంబైలకు తరలిస్తున్నారు. ఒడిశా నుంచి విశాఖపట్నం, విజయవాడ, కాజీపేట మీదుగా వచ్చే రైళ్లలో గంజాయి రవాణా నిత్యకృత్యమైంది.

పెరుగుతున్న పట్టివేతలు: జనవరి నుంచి ఇప్పటివరకు 14 కేసులు నమోదవగా 386 కిలోల గంజాయి పట్టుపడింది. జూలైలో నాలుగు కేసుల్లో వంద కిలోలకుపైగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో గంజాయి పట్టుబడుతున్నందున ఈ మార్గం గుండా సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న రైళ్లలో తనిఖీలు నిర్వహిస్తే మేలు.

ఏసీ బోగీల్లోనూ..

గంజాయి రవాణా చేసే ట్రాన్స్‌పోర్టర్లు మొదట్లో జనరల్ బోగీల్లో ఎక్కువగా ప్రయాణించే వారు. జీఆర్‌పీ తనిఖీల్లోనూ జనరల్ బోగీల్లోనే గంజాయి ఆనవాళ్లు కనిపించేవి. కానీ గత కొద్ది రోజులుగా స్లీపర్‌క్లాస్, ఏసీ తరగతుల్లోనూ గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతుండటంతో రైల్వే వర్గాలు కలవరపడుతున్నాయి. తప్పని పరిస్థితిలో అన్ని బోగీల్లోనూ క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు.

‘కోణార్క్’లో నిత్యం!

వరంగల్‌కు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లను విచారించడం ద్వారా రవాణా తీరుతెన్నులు వెలుగుచూశాయి. ఉత్తర, దక్షిణ భారతదేశానికి సెంటర్ పాయింట్‌గా కాజీపేట రైల్వే సబ్ డివిజన్ ఉంది. ఒడిశా, ఏపీ, తమిళనాడు రాష్ట్రాల మీదుగా నార్త్ ఇండియాకు వెళ్లే రైళ్లు ఈ మార్గం ద్వారానే వెళ్లాలి. దీంతో ఈ మార్గాన్నే గంజాయి స్మగ్లర్లు ఎన్నుకొని సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. ఈ మార్గంలో ఒడిశా నుంచి విజయవాడ, వరంగల్, హైదరాబాద్ మీదుగా ముంబై వెళ్లే రైళ్లలో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఒక్కటే ప్రతీరోజు ప్రయాణిస్తుంది. మిగిలిన రైళ్లు వీక్లీ, బైవీక్లీగా ఉన్నాయి. దీంతో స్మగ్లర్లు గంజాయి రవాణాకు కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను అధికంగా ఉపయోగించుకుంటున్నారు.

కుటుంబ సభ్యులుగా నటిస్తూ..



విశాఖపట్నం– విజయవాడ– కాజీపేట– బల్లార్షా రైల్వే మార్గం గంజాయి అక్రమ రవాణాకు కారిడార్‌గా మారింది. సాధారణ ప్రయాణికుల మాదిరిగా రైలెక్కి బ్యాగుల్లో గంజాయి సరఫరా చేస్తున్నారు. తరలించాల్సిన గంజాయి ఎక్కువగా ఉంటే స్త్రీ, పురుషులు కుటుంబ సభ్యుల్లా నటిస్తూ నాలుగైదు బ్యాగుల్లో తరలిస్తున్నారు. గంజాయి రవాణా వ్యవస్థీకృతం కావడంతో జీఆర్‌పీ సిబ్బంది విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఫలితంగా కోణార్క్‌లో నిత్యం ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతున్నారు.

గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు ఉపయోగిస్తున్న రైళ్లు : కోణార్క్, లోకమాన్య తిలక్, సంబల్‌పూర్, నాగావళి ఎక్స్‌ప్రెస్ రైళ్లు..

వెండితెర



అర్జున్‌రెడ్డి : నవ్య
వివేకం : కిశోర్
జయ జానకి నాయక : తేజా మూవీమ్యాక్స్
ఆనందో బ్రహ్మ : అలంకార్
ఫిదా : (తిరుమల) వీఆర్‌డీఆర్ సినిమాస్
ఆటల వేళలు : ఉ–11.30, మ–2.30, సా–6.30, రాత్రి– 9.30

నిమ్మల జానకమ్మకు నివాళి

సూర్యాపేట క్రైం : పట్టణంలోని 8వ వార్డు కౌన్సిలర్ నిమ్మల వెంకన్న తల్లి జానకమ్మ సంతాపసభ బుధవారం స్థానిక జీవీవీ గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పటేల్‌రమేష్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, గండూరి ప్రకాష్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడిగా ఉపేందర్



సూర్యాపేట/సూర్యాపేటఅర్బన్ : బీజేపీ దళితమోర్చా జిల్లా అధ్యక్షుడిగా సూర్యాపేట పట్టణానికి చెందిన వల్దాసు ఉపేందర్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వల్దాసు ఉపేందర్ మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షునిగా నియమించిన పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు, జిల్లా అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అబీద్, జిల్లా ప్రధాన కార్యదర్శి జేడి భిక్షంకు కృతజ్ఞతలు తెలిపారు.

భూ పరిశీలన

ఆత్మకూర్(ఎస్) : దళితులకు పంపిణీ చేసేందుకు గాను మండలంలోని కోటపహాడ్ గ్రామంలో అధికారులు భూమిని పరిశీలించారు.గ్రామానికి చెందిన ఓ రైతు భూమి విక్రయించేందుకు సిద్ధమవ్వగా బుధవారం ఆ భూమిని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామారావు పరిశీలించారు.

పశువైద్యశాలలో షార్ట్‌సర్క్యూట్

ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రంలోని పశువైద్యశాలలో మంగళవారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ జరిగింది. దీంత ో ఫ్రిజ్, కంప్యూటర్, పలు రికార్డులు, మందులు కాలిపోయాయి. రాత్రి పూట మంటలు వ్యాపించడంతో గమనించిన స్థానికులు విద్యుత్ సరఫరాను నిలిపివేసి మంటలు ఆర్పారు. ఈ సంఘటనలో దాదాపు రూ.70 వేల నష్టం జరిగినట్టు మండల పశువైద్యాధికారి రవికుమార్ తెలిపారు.

నోటుపుస్తకాల పంపిణీ



విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న గుంటకండ్ల సునీత, ప్రవళిక

సూర్యాపేట : రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి తల్లి సావిత్రమ్మ జ్ఞాపకార్థం ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోనికి సృజన, జీఆర్‌వివేక వాణి, ఎస్‌ఎంటీ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మంత్రి సతీమణి సునీత, మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళ్లిక, పాఠశాల కరస్పాండెంట్‌లు, వార్డు కౌన్సిలర్ మహేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణపయ్య సన్నిధిలో అన్నదానం

సూర్యాపేట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో బుధవారం గణేశ్ విగ్రహాల వద్ద ప్రజలు, అధి కారులు, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీల సభ్యులు పూజలు, అన్నదానాలు నిర్వంచారు.

– సాక్షి, నెట్‌వర్క్



సూర్యాపేటరూరల్ : బాలెంలో అన్నదానం పాల్గొన్న ఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి



సూర్యాపేటరూరల్ : ఆరెగూడెంలో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ జానయ్య



సూర్యాపేట : పూజలు చేస్తున్న న్యూమిలీనియం హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు



చివ్వెంల : ఆలేటి ఆటం వరల్డ్ అనాథాశ్రమంలో..



ఆత్మకూర్(ఎస్) : తుమ్మలపెన్‌పహాడ్‌లో..

ధర్నాను విజయవంతం చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

పెన్‌పహాడ్ : సెప్టెంబర్ 1న టీఎస్‌సీపీఎస్ ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ధర్నాకు సంబంధించి ముందస్తు సెలవులో భాగంగా బుధవారం ఉపాధ్యాయ సంఘాల నేతలు పెన్‌పహాడ్ ఎంపీడీఓ అలివేలు మంగమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంపతి సైదులు, రమేష్, చిలుకల వెంకటేష్, హరి, నల్లా శ్రీనివాస్, సత్యనారాయణ, గోదేశి దయాకర్, సీహెచ్.రాములు, జానకిరాములు, లక్ష్మీనారాయణ, జితేందర్, జాను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

పెన్‌పహాడ్ : వృత్తిపరంగా ప్రమాదశాత్తు గాయపడిన, మరణించిన కల్లుగీత కార్మికులకు షరతులు లేకుండా ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కల్లుగీత కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబుగౌడ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో బెల్లంకొండ డాంగ్యే, మేకపోతుల రాందాస్, పుట్ట సైదులుగౌడ్, ఉప్పలయ్య, కేశగాని లక్ష్మణ్‌బాబు, పరశురాములు, ఉప్పలయ్య, వెంకన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌బాక్స్

‘సీపీఎస్’ను రద్దు చేయాలి

సూర్యాపేట : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద సెప్టెంబర్ 1న తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయులను యుఎస్‌పీసీ జిల్లా నాయకులు ధనమూర్తి, సోమయ్య, రవికుమార్, రామనర్సయ్య, దశరథ రామారావు, లింగయ్యలు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ధర్నాకు ఉపాధ్యాయులంతా హాజరు కావాలనికోరారు.

ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసిన ఓపీఎస్ (ఓల్డ్ పెన్షన్ స్కీం)ను పునరుద్ధరించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల రవికుమార్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న చేపట్టనున్న పెన్షన్ విద్రోహదినం పోస్టర్‌ను బుధవారం స్థానిక సంఘం కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ ఎల్లారెడ్డి, రామనర్సయ్య, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, జాన్‌సుందర్, శ్రీనివాస్, ముత్తయ్య, వీరన్న, సుభాని, తదితరులు పాల్గొన్నారు.

టీటీఎఫ్ ఆధ్వర్యంలో..

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని టీటీఎఫ్ అధ్యక్షుడు రాచూరి ప్రతాప్ అన్నారు. బుధవారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్1న చేపట్టిన నిరసన ధర్నాకు టీటీఎఫ్ మద్దతు తెలుపుతుందన్నారు.

చెరువుల వేలం వాయిదా

సూర్యాపేటరూరల్ : మండలంలోని పిన్నాయిపాలెం గ్రామంలో బుధవారం నిర్వహించిన చేపల చెరువుల వేలంపాట వాయిదా పడింది. గ్రామంలోని నల్లచెరువు, గార్లకుంటలో ఏడాది పాటు చేపలు పెంచుకునేందుకు గాను గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన వేలంపాటకు 15 మంది వేలంపాటలో పాల్గొన్నారు. గ్రామస్తుల అభిప్రాయం మేరకు డిపాజిట్ చేసిన వారు వేలంపాటలో పాల్గొనేందుకు ఆసక్తి చూపకపోవడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు వాయిదా వేశారు. త్వరలో వేలం తేదీని ప్రకటిస్తామన్నారు.

ఇంటర్వ్యూ



పేరు : రాంనరేష్
అంశం : ఉపాధి పనులు
హోదా : టెక్నికల్ అసిస్టెంట్

పెన్‌పహాడ్ :

ప్రశ్న : మీ పరిధిలో ఎక్కడెక్కడ ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి?

జవాబు : మండల పరిధిలోని ధర్మాపురం, భక్తాళాపురం, మహ్మదాపురం, గాజుమల్కాపురం గ్రామాల్లో పనులు జరుగుతున్నాయి.

ప్రశ్న : నాలుగు గ్రామాల్లో ఎన్ని జాబ్‌కార్డులు ఉన్నాయి?

జవాబు : నాలుగు గ్రామాల్లో మొత్తం 2,241 జాబ్‌కార్డుల ఉన్నాయి.

ప్రశ్న : మొత్తం ఎంత మంది ఉపాధి కూలీలు ఉన్నారు?

జవాబు : సుమారుగా 5 వేల మంది కూలీలు ఉన్నారు.

ప్రశ్న : నాలుగు గ్రామాల్లో ఇప్పటివరకు హరితహారంలో ఎన్ని మొక్కలు నాటారు?

జవాబు : 1.60వేల మొక్కలు నాటేందుకు లక్ష్యం పెట్టుకోగా 1.43వేల మొక్కలు నాటాం.

ప్రశ్న : హరితహారంలో ఇంటింటికీ మొక్కల పంపిణీ జరిగిందా?

జవాబు : ఇంటింటికీ ఆరు రకాల మొక్కలను పంపిణీ చేశాం.

ప్రశ్న : హరితహారంలో నాటిన మొక్కలను ఏ విధంగా రక్షణ కల్పిస్తున్నారు.?

జవాబు : నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించడానికి కంచెను ఏర్పాటు చేస్తున్నాం.

పీడీఎస్‌యూ సభ్యత్వ నమోదు



సభ్యత్వాలు అందిస్తున్న నాయకులు

సూర్యాపేటటౌన్ : పీడీఎస్‌యు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని గౌతమి డిగ్రీ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ కార్యదర్శి లింగయ్య, వేణు, మల్సూర్, ఉదయ్, పవన్, శ్రీను, మధు, రహీం, శివప్రసాద్ పాల్గొన్నారు.

‘మార్తాండ సూర్యాలయం’ నిర్మాత ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. ‘కవిరాజ మార్గం’ను అమోఘవర్షుడు ఏ భాషలో రాశాడు?
1) బెంగాలీ 2) సంస్కృతం
3) కన్నడం 4) మరాఠి

2. ‘దిల్వారా జైనాలయం’ ఎక్కడ ఉంది?
1) రాజస్థాన్ 2) గుజరాత్
3) బెంగాల్ 4) కర్ణాటక

3. కాలచూరుల (హైహయులు) రాజధాని?
1) కనోజ్ 2) త్రిపురి
3) మౌంట్ అబూ 4) ఢిల్లీ

4. గహద్వాల చంద్రదేవుడు విధించిన ప్రత్యేక పన్ను ఏది?
1) పురిటి సుంకం 2) గణాచారి సుంకం
3) పొయ్యి సుంకం
4) తురుష్క దండన సుంకం

5. కింది వాటిలో చాంద్‌బర్దాయ్ హిందీలో రాసిన గ్రంథం?
1) పృథ్వీరాజ్ రాశో 2) రాజస్థాన్ కథావళి
3) నైషధ చరిత్ర 4) శిశుపాల వధ

6. మధ్యప్రదేశ్‌లోని ఖజురహో దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?
1) సోలంకీలు 2) చౌహాన్‌లు
3) చందేలులు 4) గహద్వాలులు

7. కింది వాటిలో సరైన జత ఏది?
1) విక్రమశిల విశ్వవిద్యాలయం – ధర్మపాలుడు
2) సోమనాథ దేవాలయం – ప్రభాస్ పఠాన్
3) మిహిర భోజుడు – ప్రతీహార వంశం
4) పైవన్నీ సరైనవే

8. మిహిరభోజుని ఆస్థానాన్ని సందర్శించిన అరబ్బు యాత్రికుడు ఎవరు?
1) సులేమాన్ 2) అబ్దుల్ రజాక్
3) ఫిరదౌసి 4) లేన్‌పూల్

9. జతపరచండి.

రాజవంశం	రాజధాని
i) చౌహాన్‌లు	a) అన్హిల్‌వాడ్
ii) పరమారులు	b) ఖజురహో
iii) సోలంకీలు	c) గౌర్
iv) చందేలులు	d) ధారానగరం
v) సేన	e) అజ్మీర్

1) i-a, ii-b, iii-c, iv-d, v-e
2) i-e, ii-d, iii-a, iv-b, v-c
3) i-a, ii-d, iii-c, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

10. పృథ్వీరాజ్ చౌహాన్ వివాహమాడిన గహద్వాల జయచంద్రుడి కుమార్తె ఎవరు?
1) శీలమహాదేవి 2) సంయుక్త
3) మాచల్దేవి 4) పద్మిని

11. మొదటి తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
1) క్రీ.శ. 1191 2) క్రీ.శ. 1192
3) క్రీ.శ. 1193 4) క్రీ.శ. 1194

12. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కల్నల్ టాడ్ – రాజస్థాన్ కథావళి
2) షానామా – ఫిరదౌసి
3) జగన్నాథాలయం – భువనేశ్వర్
4) హిందూ జాతీయ వీరుడు – పృథ్వీరాజ్ చౌహాన్

13. చందేవార్ యుద్ధ విజేత ఎవరు?
1) గజినీ మహమ్మద్
2) మహమ్మద్ ఘోరి
3) పృథ్వీరాజ్ చౌహాన్ 4) జయచంద్రుడు

14. ‘ముంజేశ్వర’ చెరువు ఎక్కడ నిర్మించారు?
1) ధారానగరం 2) ఢిల్లీ
3) అజ్మీర్ 4) జోధ్‌పూర్

15. తమ శీల సంరక్షణకు రాజపుత్ర స్త్రీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఏమంటారు?
1) జనానా 2) జిజియా
3) జౌహార్ 4) సల్లేఖన

16. ‘సమరాంగణ సూత్రధార’ గ్రంథాన్ని పరమార భోజుడు ఏ అంశాలపై రాశాడు?
1) వాస్తు అంశాలు 2) రాజనీతి అంశాలు
3) యోగా అంశాలు
4) అలంకారశాస్త్ర అంశాలు

17. ‘పంచరత్నాలు’ అనే కవులను పోషించిన వారెవరు?
1) మొదటి భీమరాజు 2) లక్ష్మణసేనుడు
3) విజయసేనుడు 4) జయసింహుడు

18. కింది వాటిలో గాంగయ నరసింహదేవుడు నిర్మించిన నిర్మాణం ఏది?
1) సూర్యాలయం (మొంఢేరా)
2) సూర్యాలయం (అల్మోరా)
3) సూర్యాలయం (కోణార్క్)
4) కైలాసనాథాలయం (ఎల్లోరా)

19. టిబెట్‌లో అతిశదీపాంకరుడు ప్రచారం చేసిన బౌద్ధమత శాఖ ఏది?
1) మహాయానం 2) హీనయానం
3) తాంత్రికయానం 4) వజ్రయానం

20. ‘జ్ఞానమే మోక్షానికి మార్గం’ అని ప్రబోధించిందెవరు?
1) ఆదిశంకరాచార్యులు
2) రామానుజాచార్యులు
3) మధ్వాచార్యులు 4) వల్లభాచార్యులు

21. ‘ప్రతీహారులు’ అంటే..?
1) శిల్పులు 2) వ్యాపారులు
3) నావికులు 4) ద్వార పాలకులు

22. త్రైపాక్షిక పోరాటం రాష్ట్రకూట, పాల, ప్రతిహార రాజ్యాల మధ్య ఏ భూభాగం కోసం జరిగింది?
1) రాయచూర్ 2) కనోజ్
3) ఢిల్లీ 4) నవద్వీపం

23. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కందరీయ మహాదేవాలయం – ఖజురహో
2) గిరిజాదేవి శక్తి పీఠం – కటక్
3) ఉడిపి – కర్ణాటక
4) విఠలాలయం – హంపీ

24. ‘రాజతరంగిణి’ గ్రంథం ఎవరికి సంబంధించింది?
1) కశ్మీర్ రాజులు 2) సేన రాజులు
3) సోలంకీలు 4) పరమారులు

25. ‘భారత చరిత్ర పితామహుడు’ ఎవరు?
1) చాంద్‌బర్దాయ్ 2) జె.ఎన్. సర్కార్
3) కల్హణుడు
4) మామిడిపూడి వెంకటరంగయ్య

26. పృథ్వీరాజ్ చౌహాన్ (మూడో పృథ్వీరాజ్) రాణి సంయుక్తను ఏ విధమైన వివాహం చేసుకున్నాడు?
1) స్వయంవర వివాహం
2) రాక్షస వివాహం 3) బ్రహ్మ వివాహం
4) ప్రజాపత్య వివాహం

27. మహమ్మద్ బిన్ ఖాసీం సైన్యాలను ఎదుర్కొన్న దాహిర్ రాజు భార్య పేరు?
1) రాణీబాయి 2) పరిమళదేవి
3) సూరజ్‌దేవి 4) రాణి పద్మిని

28. అరబ్బులు హిందువులు, బౌద్ధులు ఇతర పాలితులను ఏమని వ్యవహరించారు?
1) జిమ్మీలు 2) తైవైఫ్‌లు
3) కాఫిర్‌లు 4) మ్లేచ్ఛులు

29. గజనీ మహమ్మద్ ధ్వంసం చేసిన శ్రీ చక్రస్వామి ఆలయం ఎక్కడ ఉంది?
1) కనోజ్ 2) మథుర
3) ముల్తాన్ 4) స్థానేశ్వరం

30. సోమనాథ్ దేవాలయాన్ని గజనీ మహమ్మద్ ఎప్పుడు ధ్వంసం చేసాడు?
1) క్రీ.శ. 1020 2) క్రీ.శ. 1022
3) క్రీ.శ. 1023 4) క్రీ.శ. 1025

31. కింది వాటిలో సరైంది ఏది?
1) కితాబ్–ఉల్–యామిని గ్రంథం – ఉత్బి
2) కితాబ్–ఉల్–హింద్ గ్రంథం – అల్‌బెరూనీ
3) బహ్మన్‌నామా గ్రంథం – అజారీ
4) పైవన్నీ సరైనవే

32. గజనీ మహమ్మద్ దండయాత్రను తొలిసారి ఎదుర్కొన్న హింద్‌షాహీ రాజు ఎవరు?
1) జయపాలుడు 2) ఆనందపాలుడు
3) త్రిలోచనపాలుడు 4) భీమపాలుడు

33. ఖజురహోలోని దేవాలయాలను ఏ శైలిలో నిర్మించారు?
1) ఇండో–గ్రీక్ 2) ఇండో–ఆర్యన్
3) ద్రావిడ 4) గోథిక్

34. జతపరచండి.

i) జయనకుడు	a) కుమారపాల చరిత్ర
ii) రాజశేఖరుడు	b) మాలతీ మాధవం
iii) హేమచంద్రుడు	c) ప్రబోధ చంద్రోదయం
iv) భవభూతి	d) పృథ్వీరాజ విజయం
v) ఆనందవర్ధనుడు	e) కర్పూర మంజరీ

1) i-e, ii-a, iii-d, iv-c, v-b
2) i-c, ii-e, iii-b, iv-a, v-d
3) i-d, ii-e, iii-a, iv-b ,v-c
4) i-b, ii-c, iii-a, iv-e, v-d

35. కశ్మీర్‌లోని ‘మార్తాండ సూర్యాలయం’ నిర్మాత ఎవరు?
1) హరిసింగ్
2) లలితాదిత్య ముక్తాపీడుడు
3) బాలాదిత్య 4) జయపాలుడు

36. ‘శిలా నిర్మిత సుందరనగరం’ అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) భగత్‌పూర్
3) జైపూర్ 4) జోధ్‌పూర్

37. ‘ఖండన ఖండఖాద్యం’ గ్రంథకర్త ఎవరు?
1) శ్రీహర్షుడు 2) దండి
3) పద్మగుప్తుడు 4) కల్హణుడు

38. ప్రతీహారులు తాము ఎవరి సంతతికి చెందిన వాళ్లమని చెప్పుకొన్నారు?
1) ఇంద్రుడు 2) లక్ష్మణుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

39. విద్యాధరుడు అనే రాజు ఏ వంశానికి చెందినవాడు?
1) ఛందేల 2) సోలంకీ
3) పాల 4) పరమార

40. ‘అరబ్బుల సింధూపై దండయాత్ర ఫలితం లేని విజయం’ అని అన్నదెవరు?
1) జె.ఎన్. సర్కార్
2) రాధాకుముద్ ముఖర్జీ
3) లేన్‌పూల్ 4) వి.ఎ. స్మిత్

41. హర్షుడి పాలనాకాలం ఏది?
1) క్రీ.శ. 606 - 647
2) క్రీ.శ. 606 - 656
3) క్రీ.శ. 606 - 666
4) క్రీ.శ. 600 - 647

42. ‘సూర్య శతకం’ రాసిందెవరు?
1) బాణుడు 2) మతంగ దివాకరుడు
3) భర్తృహరి 4) మయూరుడు

43. కింది వాటిలో సరికాని జత?
1) యాత్రికుల్లో యువరాజు – హుయాన్‌త్సాంగ్
2) మహామోక్ష పరిషత్ – స్థానేశ్వరం
3) నలంద విశ్వవిద్యాలయం – రాజ్‌గిర్
4) కాదంబరి గ్రంథం – బాణుడు

44. హర్షుడి తొలి రాజధాని ఏది?
1) కనోజ్ 2) ఉజ్జయిని
3) శ్రీనగర్ 4) స్థానేశ్వరం

45. కింది వాటిలో హుయాన్‌త్సాంగ్ రచన ఏది?
1) నేచురల్ హిస్టరీ 2) ది ట్రావెల్స్
3) సి–యూ–కి 4) ఫో–కో–కి

46. ‘సకలోత్తరాపథేశ్వరుడు’ అనేది ఎవరి బిరుదు?
1) భాస్కర వర్మ 2) రెండో పులకేశి
3) రెండో ధ్రువసేనుడు 4) హర్షుడు

47. హర్షుడి వంశం ఏది?
1) పుష్యభూతి 2) పశ్చిమ చాళుక్య
3) ప్రతీహార 4) గహద్వాల

48. కింది వాటిలో హర్షుడి రచన కానిది ఏది?
1) నాగానందం 2) చండీ శతకం
3) రత్నావళి 4) ప్రియదర్శిక

49. రెండో పులకేశి, హర్షుడి రాజ్యాల సరిహద్దుగా ఉన్న నది ఏది?
1) యమున 2) గోమతి
3) నర్మద 4) కావేరి

50. ‘రాజశ్రీ’ ఎవరు?
1) హర్షుడి తల్లి 2) హర్షుడి కుమార్తె
3) హర్షుడి సోదరి 4) హర్షుడి పినతల్లి

51. కింది వాటిలో సరైన జత ఏది?
1) మహామోక్ష పరిషత్ – ఐదేళ్లకోసారి
2) ప్రభాకర వర్ధనుడు – హూణ హరిణ కేసరి
3) గృహవర్మ – మౌఖరి వంశం
4) పైవన్నీ సరైనవే

52. జతపరచండి.

పదజాలం	అర్థం
i) రాజస్థానీయ	a) కోశాధికారి
ii) మహాబలాధీకృత	b) అమ్మకం పన్ను
iii) భాండాగారాధీకృత	c) పన్ను వసూలు చేసే అధికారి
iv) తుల్యమేయ	d) సేనాపతి
v) ధ్రువాధికరణ	e) విదేశీ వ్యవహారాలు

1) i-e, ii-d, iii-c, iv-b, v-a
2) i-e, ii-b, iii-c, iv-d, v-a
3) i-c, ii-d, iii-a, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

53. సి-యూకి గ్రంథం ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతీయులు ఏం తినరని పేర్కొన్నారు?
1) ఉల్లి, వెల్లుల్లి
2) మిరపకాయ, కందిపప్పు
3) అల్లం, మెంతులు
4) పెసరపప్పు, మినప పప్పు

54. కనోజ్‌లో జరిగిన సర్వమత మహాసభ అధ్యక్షుడెవరు?
1) భాస్కర వర్మ 2) హుయాన్‌త్సాంగ్
3) తాయిసుంగ్ 4) గౌడశశాంకుడు

55. ‘దానధర్మ క్షేత్రం’ అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
1) కనోజ్ 2) అజ్మీర్
3) ప్రయాగ 4) శ్రీనగర్

56. హర్షుడి తండ్రి ఎవరు?
1) ఆదిత్య వర్ధనుడు 2) రాజ్య వర్ధనుడు
3) ప్రభాకర వర్ధనుడు
4) భాస్కర వర్మ

57. కింది వాటిలో సరైన జత ఏది?
1) యశోమతీదేవి – హర్షుడి తల్లి
2) కామరూప – అస్సాం
3) సోమోద్భవ – నర్మదా నది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 3	2) 1	3) 2	4) 4	5) 1
6) 3	7) 4	8) 1	9) 2	10) 2
11) 1	12) 3	13) 2	14) 1	15) 3
16) 1	17) 2	18) 3	19) 4	20) 2
21) 4	22) 2	23) 2	24) 1	25) 3
26) 2	27) 1	28) 1	29) 4	30) 4
31) 4	32) 1	33) 2	34) 3	35) 2
36) 4	37) 1	38) 2	39) 1	40) 3
41) 1	42) 4	43) 2	44) 4	45) 3
46) 4	47) 1	48) 2	49) 3	50) 3
51) 4	52) 4	53) 1	54) 2	55) 3
56) 3	57) 4			

మౌలికాంశాలపై పట్టు సాధిస్తే సమాధానాలు సులువే!



సూర సత్యనారాయణ
ప్రిన్సిపల్, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, శేరిలింగంపల్లి.

'నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)ని సమర్థంగా అమలు చేసేలా పదో తరగతి జీవ శాస్త్రంలో అధ్యాయాలను పొందుపర్చారు. విద్యార్థులు ప్రతి పాఠ్య భాగంలోని మౌలికాంశాలపై పట్టు సాధిస్తే, ప్రశ్నలను ఏ రూపంలో ఇచ్చినా సులభంగా సమాధానాలు రాయొచ్చు.

అధ్యాయాల విశ్లేషణ

జీవశాస్త్రంలో మొత్తం పది అధ్యాయాలున్నాయి. అవి

1) పోషణ – ఆహార సరఫరా వ్యవస్థ
2) శ్వాసక్రియ – శక్తి ఉత్పాదక వ్యవస్థ
3) ప్రసరణ – పదార్థ రవాణా వ్యవస్థ
4) విసర్జన – వ్యర్థాల తొలగింపు వ్యవస్థ
5) నియంత్రణ – సమన్వయ వ్యవస్థ
6) ప్రత్యుత్పత్తి – పునరుత్పాదక వ్యవస్థ
7) జీవక్రియలో సమన్వయం
8) అనువంశికత
9) మన పర్యావరణం – మన బాధ్యత
10) సహజ వనరులు

సీసీఈ విధానంలో అధ్యాయాల వారీగా వెయిటేజీ ఉండదు. పబ్లిక్ పరీక్షల్లో విద్యా ప్రమాణాలకు మాత్రమే వెయిటేజీ ఉంటుంది.

విద్యా ప్రమాణాలు

విద్యా ప్రమాణాలు	వెయిటేజీ	మార్కులు
విషయావగాహన	40%	16
ప్రశ్నించడం, పరికల్పన చేయడం	10%	04
ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు	15%	06
సమాచార సేకరణ, నైపుణ్యాలు, ప్రాజెక్ట్ పనులు	15%	06
బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడం	10%	04
అభినందించడం, సౌందర్యాత్మక స్పృహ కలిగి ఉండటం, విలువలు పాటించడం, నిజ జీవిత వినియోగం, జీవ వైవిధ్యంపై సానుభూతి కలిగి ఉండటం	10%	04
మొత్తం	**100%**	**40**

- విద్యార్థులు విద్యా ప్రమాణాల వారీగా వెయిటేజీని దృష్టిలో ఉంచుకొని పాఠ్యాంశాలను అధ్యయనం చేయాలి.
- ప్రతి పాఠం చివర ఇచ్చిన కీలక పదాలను నిర్వచన రూపంలో చదవాలి.
- ప్రతి టాపిక్‌ను మైండ్ మ్యాపింగ్ విధానంలో చదివితే బాగా గుర్తుంటుంది.
- ప్రతి యూనిట్‌ను క్షుణ్నంగా చదవాలి, బట్టీపట్టే విధానాన్ని పూర్తిగా మానుకోవాలి.
- ప్రయోగాలు సొంతంగా చేయాలి. వాటికి సంబంధించిన అంశాలను తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులతో చర్చించి వివరంగా నమోదు చేసుకోవాలి.
- ప్రతి పాఠం చివర ఉన్న ప్రశ్నలను మాదిరి ప్రశ్నలుగా తీసుకొని అధ్యయనం చేయాలి.
- ఫ్లో చార్ట్‌లు, రేఖా చిత్రాలు, పటాలు, సరిపోల్చుకునే టేబుళ్లు, ప్యాసేజ్‌లకు సంబంధించినవి బాగా సాధన చేయాలి.
- పాఠ్యాంశంలోని విషయాల ఆధారంగా సొంతంగా నోట్స్ రూపొందించుకోవాలి.
- పాఠంలో ఇచ్చిన విషయాల గురించి ఆలోచించాలి, చర్చించాలి. ఆ విషయాలను నిత్య జీవిత అంశాలతో అన్వయించుకుంటూ చదవాలి.
- పాఠ్య పుస్తకంలోని సమాచారంతోపాటు గ్రంథాలయం, ప్రయోగశాల, ఇంటర్నెట్, క్షేత్ర పర్యటనలు, వృత్తి నిపుణులను కలవడం ద్వారా కావాల్సినంత సమాచారాన్ని సేకరించాలి.
- మూల్యాంకనానికి సంబంధించి నిర్దిష్ట నమూనాలో 'కీ' ఉండదు. కాబట్టి ప్రశ్నకు సంబంధించిన జవాబులు కచ్చితంగా ఇలానే రాయాలి అనే నియమం లేదు. అందువల్ల విద్యార్థులు స్వేచ్ఛగా, విశ్లేషణాత్మకంగా జవాబులు రాయొచ్చు.

పదో తరగతి
బయాలజీ
ప్రత్యేకం

ప్రశ్నపత్రం - ప్రశ్నల సరళి

టెన్త్ పబ్లిక్ పరీక్షలో జీవశాస్త్ర ప్రశ్నపత్రం 40 మార్కులకు ఉంటుంది. సమయం 2 గంటల 45 నిమిషాలు. ప్రశ్నపత్రం చదవడానికి 15 నిమిషాల సమయాన్ని అదనంగా ఇస్తున్నారు.

సెక్షన్-1

క్రమసంఖ్య 1 నుంచి 4 వరకు వ్యాస రూప ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు 4 మార్కులు 4×4=16. ఈ నాలుగు ప్రశ్నలకు ఇంటర్నల్ చాయిస్ ఉంటుంది.

సెక్షన్-2

క్రమసంఖ్య 5 నుంచి 10 వరకు స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. వీటికి నాలుగు లేదా ఐదు వాక్యాల్లో జవాబులు రాయాలి. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు 2×6=12 వీటికి చాయిస్ ఉండదు.

సెక్షన్-3

క్రమ సంఖ్య 11 నుంచి 17 వరకు అతి స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు 1×7=7. ఈ ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో సమాధానాలు రాయాలి.

సెక్షన్-4

క్రమసంఖ్య 18 నుంచి 27 వరకు బహుళైచ్ఛిక సమాధాన తరహా (మల్టిపుల్ చాయిస్) ప్రశ్నలుంటాయి. ఒక్కో ప్రశ్నకు అరమార్కు కేటాయించారు. $\frac{1}{2}\times10=5$.

పరీక్ష విధానం - ఉత్తీర్ణత లక్ష్యం

వార్షిక పబ్లిక్ పరీక్షలో భౌతిక, రసాయన శాస్త్రం 40 మార్కులకు, జీవశాస్త్రం 40 మార్కులకు ఉంటాయి. రెండు పేపర్లు కలిపి 80 మార్కుల్లో ప్రతి విద్యార్థి కనీసం 28 మార్కులు (35 శాతం) సాధిస్తే ఉత్తీర్ణులుగా పరిగణిస్తారు.

నిర్మాణాత్మక మూల్యాంకనం

భౌతిక రసాయన, జీవశాస్త్రాలకు సంబంధించి 20 మార్కులను నిర్మాణాత్మక మూల్యాంకనానికి (Formative Assesment) కేటాయించారు. ఈ నిర్మాణాత్మక మూల్యాంకనంలో కనీస మార్కులు సాధించాలనే నియమం లేదు.

The validity of the GST registration?



K
Director,
DBS, Hyderabad

M

1 . man maThe BankingdOmbligible to issue CP. reject a complaint at any stage if it appears to him that a complaint made to him ____:
a) If the Compensation sought from the Banking Ombudsman is beyond Rs. 20 lakh
b) If it requires consideration of elaborate documentary and oral evidence
c) If the proceedings before the Banking Ombudsman are not appropriate for adjudication of such complaint
d) If the complaint is without any sufficient cause
e) All the above

2 . ing set upWho7among the follow . 500 wiCurrency c) Five years. the Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises (CGTMSE)?
a) GOI b) Ministry of MSME
c) SIDBI d) a & c
e) Reserve Bank of India

3 . wing caWho8among the follo . forms aWhich of the following issue Commercial Paper(CP)?
a) Corporates
b) Primary Dealers
c) All India Financial Institutions
d) a, b, & c e) a & b only

4 . d balanAes per the latest audite sheet, If the tangible net worth of the company is not less than ______ crore, then the corporate
a) 4 b) 3 c) 2
d) 5 e) None of these

5 . unt nCompensagistration for GST? exceeding Rs. _____ lakh to the complainant for mental agony and harassment may be awarded by Banking Ombudsman.
a) 1 b) 2 c) 3
d) 5 e) None of these

6 . PriorAys per is the' the existing Sector guidelines Which of the following categories are there?
a) Export Credit b) Agriculture
c) Social Infrastructure
d) Renewable Energy
e) All of these

7 ... have ' five bleed lines on left and right in raised print'. Similarly how many bleed lines are there on the left and right in Rs. 2000 currency note?
a) 3 b) 4 c) 6 d) 7 e) 8

8 ... used for Acknowledgement of
a) Form GSTR -1
b) Form GSTR -2
c) Form GST REG-02
d) Form GST REG
e) None of these

B
POs, Clerks
Special

9 . N CARD the fourth letter in PAN 'P' denotes _____:
a) Company b) Firm
c) Person d) Trust
e) HUF

10 registration certificate is:
a) One year b) Two years
c) Five years
d) Valid till it is canceled
e) None of these

11 nsUnion CIBIL is located in _________ :
a) Chennai b) Kolkatta
c) Mumbai d) Bengaluru
e) None of these

12 a Non-Banking Finance Company should be Rs.______ to get the NBFC license from RBI.
a) 100 Lakh b) 150 Lakh
c) 200 Lakh d) 250 Lakh
e) None of these

13 ds for:
a) Residential b) Recoverable
c) Resident d) Residual
e) None of these

14 our-year business plan embarked by the Government of India for providing rural infrastructure in the areas of:
a) Irrigation & water supply
b) Electrification c) Housing
d) Telecommunication & connectivity
e) All the above

15 NIXI stands for:
a) National & International Exchange of India
b) National Internet Exchange of India
c) National Inter Exchange Interest
d) None of the above
e) National Industrial Exchange of India

16 The present chairman of the US Federal Reserve is:
a) Alan Greenspan
b) Gordon Brown
c) Janet Yellen d) George Bush
e) Ben Bernanke

17 orporation India's IT initiative for setting up IT kiosks in rural areas is named:
a) Aadhar b) Sakshi
c) Swadhan d) Shakthi
e) Pradhan


18 rdinance amending Securities Contracts (Regulation) Act, 1956 deals with:
a) Operations of foreign mutual funds in India
b) Rules and regulations for issue of different securities in the capital market
c) Compulsory corporatisation of stock exchanges to bring about transparency and efficiency in their operations
d) Process of converting paper based securities into electronic form
e) Only a & b

K

1) e	2) d	3) d	4) a
5) a	6) e	7) d	8) c
9) c	10) d	11) c	12) c
13) c	14) e	15) b	16) c
17) b	18) c		

గుర్తించండి

raft
hike
kiwi
branch
sweater
teacher
lolipop
log



b	p	b	i	h	t	h	b	b
r	g	r	k	w	n	i	w	r
e	l	a	z	m	f	k	j	a
h	o	n	a	v	o	e	o	f
c	g	c	p	b	n	u	p	t
a	v	h	j	g	q	z	t	u
e	c	n	z	t	i	w	i	k
t	r	e	t	a	e	w	s	t
i	l	o	l	i	p	o	p	j

పైన ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

దారి కనుక్కోండి

తన స్నేహితులతో కలిసి వచ్చిన వంకాయ తప్పిపోయింది. తన స్నేహితుల వెళ్లడానికి దారి చూపిస్తారా?



నాన్నా చెప్పవా?

పెంగ్విన్లు సముద్రంలో ఎలా ఉండగలుగుతాయి?




మన భూగోళం మీద, మంచుతో నిండిన అంటార్కిటికా ప్రాంతంలో నివసించే పెంగ్విన్లు అద్భుతమైన డైవర్లనీ, గజఈతగాళ్ళనీ వర్ణించ వచ్చు. ఇవి సముద్రంలో 500 మీటర్ల లోతు దాకా వెళ్లడమే కాకుండా, పైకి రాకుండా సుమారు 15 నిమిషాల దాకా నీటిలోపల ఉండ గల్గుతాయి. ఇందుకు ఒక ముఖ్య కారణమే ఉంది లెండి.

పెంగ్విన్ల శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 38 డిగ్రీల సెల్సియస్ వుంటుంది. అయితే ఇవి సముద్రం లోపలికి దిగాక వాటి ఉష్ణోగ్రత 11 డిగ్రీలకు పడిపోతుంది. దాంతో వాటి శరీరం లోపలి కణజాలాలన్నీ తమ తమ జీవన చర్యల వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి అవసరమైన ఆమ్లజని వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి ఆవసరమైన ఆక్సిజన్ కూడా గణనీయంగా తగ్గిపోతుందన్నమాట. ఈ కారణంగా అవి అంతకు ముందు పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్ సాయంతో సుమారు 15 నిమిషాల దాకా నీటి లోపల ఉండగల్గుతాయి.


ఒకవేళ సముద్రం లోపలికి వెళ్ళాక వాటి శరీర ఉష్ణోగ్రత పడిపోయి తద్వారా జీవన చర్యలు మందగించకుండా ఉన్నట్లయితే పెంగ్విన్లు అంతసేపు నీటిలో ఉండటం అసాధ్యమవు తుంది. ఎందుకంటే వాటి శరీరానికి.... పావుగంట సేపు బతికేందుకు కావలసిన ఆక్సిజన్‌ని తమలో నిలుపుకోగలిగే సామర్థ్యం వుండదు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 8 తేడాలను గుర్తించండి



నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో ఈ జంతువు అసలు నీడ ఏదో గుర్తించండి



కనుక్కోండి



తెలుసా!




డచ్ దేశస్తులు ఏడాదికి సగటున వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తారు




ప్రపంచ దేశాలతో పోల్చినపుడు చైనాలో ఉరిశిక్షలు 4 రెట్లు అధికం

కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



3 మార్కెట్లు.. 45 రోజులు

- బత్తాయి, నిమ్మ, దొండ మార్కెట్లు నిర్మించాలి
- సంబంధిత అధికారులకు మార్కెటింగ్ శాఖమంత్రి హరీశ్‌రావు డెడ్‌లైన్
- మంత్రి ఆదేశించినా గడువులోపు పూర్తయ్యేనా..



'ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న నిమ్మ, దొండ, బత్తాయి మార్కెట్ల నిర్మాణాన్ని 45 రోజుల్లో పూర్తి చేయాలి.. లేకుంటే చర్యలు తప్పవు.' ఈనెల 22న రాజధానిలో మార్కెట్ల నిర్మాణ పరిస్థితిపై సంబంధిత రాష్ట్ర స్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో అని మంత్రి హరీశ్‌రావు హెచ్చరిక.

మంత్రి ఆదేశాలు ఎంతవరకు అమలవుతాయన్నది వేచి చూడాలి.

ప్రస్తుత పరిస్థితి ఇలా ఉంది..

బత్తాయి మార్కెట్ ఇలా..

ఈ ఏడాది మే 16న మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు నల్లగొండ సమీపంలోని గంధవారిగూడెం(ఎస్‌ఎల్‌బీసీ సాగర్‌రోడ్డు)లో మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం పునాదులు తీసి పిల్లర్లు వేసే వరకు పనులు వచ్చాయి.

నిమ్మ మార్కెట్ ఇలా..

నల్లగొండ జిల్లా నకిరేకల్‌కు తొలి నిమ్మ మార్కెట్‌ను ప్రభుత్వం మంజూరు చేసింది. మార్కెట్ నిర్మాణానికి రూ.3.7 కోట్లను ప్రభుత్వం ఇచ్చింది. గత ఏడాది అక్టోబర్ 24న ఈ పనులకు శంకస్థాపన జరిగితే ఇప్పడు పనులు మొదలయ్యాయి.

దొండ మార్కెట్ ఇలా..


నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలం కోనమేకలవారిగూడెం స్టేజి వద్ద దొండ మార్కెట్‌కు స్థలాన్ని ఎంపిక చేశారు. పనులు ఈ మధ్యే ప్రారంభమయ్యాయి. ఈ సీజన్‌లో అందుబాటులోకి వచ్చే అవకాశం లేదు.

సాక్షిప్రతినిధి, నల్లగొండ :

బత్తాయి..నిమ్మ..దొండ మార్కెట్ల నిర్మాణం.. ఎప్పుడు పూర్తవుతుందోనని రైతులు ఎదురుచూస్తున్నారు. కొన్నేళ్ల నిరీక్షణకు ఊరటనిస్తూ ప్రభుత్వం మార్కెట్లనైతే మంజూరు చేసింది. కానీ నిర్మాణాలు మాత్రం ముందుకు సాగడం లేదు. స్థానికంగా మార్కెట్లు లేక ఈ సీజన్‌లో నిమ్మ, దొండరైతులు నిండా మునిగారు. ప్రస్తుతం బత్తాయి సీజన్ ప్రారంభమైంది. మార్కెట్ లేకపోవడంతో రైతులు గిట్టుబాటు ధర రాక దళారుల చేతిలో దగాపడుతున్నారు. ఇటీవల మంత్రి హరీశ్‌రావు ఈ మార్కెట్లను 45 రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు డెడ్‌లైన్ పెట్టారు. బత్తాయి ప్రస్తుతం సీజన్‌కావడంతో ఈ రైతులు త్వరగా మార్కెట్ నిర్మాణం పూర్తి చేస్తే గిట్టుబాటు ధర వస్తుందని, లేకపోతే దళారులు అడిగిన కాడికి ఇవ్వాల్సివస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పిల్లర్ల నిర్మాణం కోసం తీసిన గుంతలు



బత్తాయి మార్కెట్‌కు పునాదులు..

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 75,739 హెక్టార్లలో (1,89,347 ఎకరాల్లో) బత్తాయి సాగు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోనే నల్లగొండతోపాటు అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో బత్తాయి ఎక్కువగా సాగయ్యేది. కోత కోసిన బత్తాయిని కొనుగోలు చేసేందుకు హైదరాబాద్‌లోని గడ్డి అన్నారం మార్కెట్ ఒక్కటే ఉంది. ప్రస్తుతం సీజన్ ప్రారంభం కావడంతో వ్యాపారులు తోటల వద్దకు వెళ్లి బత్తాయిని కొనుగోలు చేస్తూ.. గడ్డిఅన్నారం మార్కెట్‌కు తరలిస్తున్నారు. ప్రస్తుతం టన్నుకు రూ.10 వేల వరకే ధర పెడుతున్నారు. గత ఏడాది ఇదే సీజన్‌లో టన్ను రూ.17 వేల నుంచి రూ.30 వేలు పలికింది. ఎప్పటినుంచో నల్లగొండలో బత్తాయి మార్కెట్‌ను నిర్మిస్తే గిట్టుబాటు ధర అందుతుందని రైతులు ఆందోళన చేస్తున్నారు. ఈ ఏడాది మే 16న మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు నల్లగొండ సమీపంలోని గంధవారిగూడెం(ఎస్‌ఎల్‌బీసీ సాగర్‌రోడ్డు)లో మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.1.50 కోట్లతో చేపట్టే ఈ మార్కెట్ నిర్మాణం త్వరలోనే అందుబాటులోకి వస్తుందని అప్పట్లో ప్రకటించారు. మంత్రి ఆదేశాలతో మార్కెట్ నిర్మాణంలో కొంత కదలిక వచ్చింది. ప్రస్తుతం పునాదులు తీసి పిల్లర్లు వేసే వరకు పనులు వచ్చాయి.

నిమ్మ మార్కెట్‌దీ అదే పరిస్థితి..

ఉమ్మడి జిల్లాలో సుమారు 40వేల ఎకారాల్లో నిమ్మ తోటలు సాగువుతున్నాయి. ఏటా 2.50 లక్షల టన్నుల దిగుబడి వస్తోంది. సీజన్‌లో రూ.300 కోట్లకు పైగా వ్యాపారం జరుగుతుంది. వాతావరణ పరిస్థితులు అనుకూలించి ఈసారి దిగుబడి కూడా ఎక్కువ రావడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఎకరానికి సగటున 200 బస్తాలకు పైగా దిగుబడి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. కానీ ధర లేకపోవడంతో వారి ఆనందం ఆవిరైంది. నిమ్మ రైతుల వెతలను చూసి రాష్ట్రంలోనే నకిరేకల్‌కు తొలి నిమ్మ మార్కెట్‌ను ప్రభుత్వం మంజూరు చేసింది. మార్కెట్ నిర్మాణానికి రూ.3.7 కోట్లను ఇచ్చింది. గత ఏడాది అక్టోబర్ 24న శంకుస్థాపన జరిగితే ఇప్పుడు పనులు మొదలయ్యాయి. సీజన్ నాటికి పనులు పూర్తయితే రైతులకు గిట్టుబాటు ధర అందేది. ప్రస్తుతం ఈ మార్కెట్ పనులు మొదలుపెట్టారు.

మార్కెట్ లేక దొండ రైతులకు తీవ్ర నష్టం..

ఈ సీజన్‌లో కేజీ దొండను వ్యాపారులు కేవలం రూ.2కే కొనుగోలు చేశారు. దొండ తెంపితే కూలి కూడా గిట్టుబాటు కావడం లేదని, పైగా ఖర్చులన్నీ మీద పడుతున్నాయని రైతులు దొండను తోటల మీదే వదిలేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3 వేల ఎకరాల్లో 1,400 మంది రైతులు దొండ సాగు చేశారు. ఒకప్పుడు జిల్లాలో కొద్ది మొత్తంలో ఉన్న ఈ పంట సాగు ఈ మూడేళ్లలో పెరిగింది. సీజన్ ముందు పంట తక్కువగా వచ్చినప్పుడు 50 కిలోల బస్తాకు రూ.600 నుంచి రూ.700 పైగా వ్యాపారులు ధర పెట్టారు. ఇటీవల దిగుబడి ఎక్కువ రావడంతో వ్యాపారులంతా సిండికేట్ అయ్యి ధరను అమాంతం తగ్గించారు. 50 కిలోల బస్తాను కేవలం రూ.100 నుంచి రూ.150 లకే కొనుగోలు చేశారు. పెద్దఅడిశర్లపల్లి మండలం కోనమేకలవారిగూడెం స్టేజి వద్ద దొండ మార్కెట్‌కు స్థలాన్ని ఎంపిక చేశారు. పనులు ఈ మధ్యే ప్రారంభమయ్యాయి. మంత్రి హరీష్‌రావు 45 రోజుల్లోనే పనులు పూర్తి కావాలని ఆదేశించారు. ఈ లెక్కన చూస్తే అక్టోబర్ 6లోగా పనులు పూర్తి కావాలి. కానీ ఆలోపు పూర్తవుతాయా..? అని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

మినీ ట్యాంక్‌బండ్‌ను పరిశీలించిన మంత్రి

తాళ్లగడ్డ (సూర్యాపేట) : సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న మినీ ట్యాంక్‌బండ్ పనులను రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. అదేవిధంగా సూర్యాపేట మండలంలోని మూసీ ప్రాజెక్టు నుంచి చెరువులోకి నీటిని వదుల్తున్నారు. అయితే ఈ నీళ్లు ఎక్కడి వరకు వచ్చాయో నేరుగా మంత్రి చెరువులోకి దిగి చూశారు. ముఖ్యంగా వినాయక నిమజ్జనానికి ఇబ్బందులు లేకుండా చెరువును నింపుతామన్నారు. జిల్లాలోని విగ్రహాలను సగం వరకు సద్దుల చెరువులోనే నిమజ్జనం చేస్తుండడంతో చెరువును నీటితో నింపుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట నాయకులు నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, గండూరి ప్రకాశ్, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఆకుల లవకుశ, దిలీప్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



చెరువులో నీటిని పరిశీలిస్తున్న విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

జిల్లా సహకార అధికారిగా ఎస్‌వీ ప్రసాద్



దురాజ్‌పల్లి (సూర్యాపేట) : జిల్లా సహకార అధికారిగా ఎస్‌వీ ప్రసాద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సహకార అధికారిగా పనిచేస్తున్న లక్ష్మీనారాయణ కమిషనర్ ఆఫీస్‌కు బదిలీపై వెళ్లారు. దీంతో గతంలో నల్లగొండ సహకార బ్యాంక్ ఓఎస్‌డీగా విధులు నిర్వహించిన ప్రసాద్‌కు ఆ బాధ్యతలు అప్పగించారు.

కోటపహాడ్‌లో వైద్యశిబిరం



డ్రమ్ముల్లో నీళ్లు పారబోస్తున్న వైద్యసిబ్బంది

ఆత్మకూర్-ఎస్ (సూర్యాపేట) : మండలంలోని కోటపహాడ్ గ్రామంలో బుధవారం వైద్యసిబ్బంది ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. బుధవారం సాక్షిలో కోటపహాడ్‌లో విషజ్వరాలు శీర్షిక ప్రచురితమైన వార్తా కథనానికి అధికారులు స్పందించి వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పాత కుండలు, గుంటలు, టైర్లు లేకుండా చేసుకోవాలని ప్రచారం నిర్వహించారు. పలు ఇళ్లల్లో పాత కుండల్లో,డ్రమ్ముల్లో నిల్వ ఉన్న నీటిని పారబోశారు. అనంతరం మండల వైద్యాధికారి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని, దోమతెరలు వాడాన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ ఆవుల వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ రంగమ్మ, ఏఎన్ఎం రేణుక, ఆశకార్యకర్తలు తదితరులు ఉన్నారు.

సమాచారం

ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తు చేసుకోవాలి

సూర్యాపేట : జిల్లాలోని 14 తెలుగు మీడియం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు, 4 ఆంగ్లమాధ్యమ విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలల్లో వివిధ తరగతుల్లో పలు సీట్లు ఖాళీగా ఉన్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటనర్సమ్మ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆయా పాఠశాలల్లో అడ్మిషన్ల కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

ఓవర్సీస్ విద్యానిధికి దరఖాస్తుల ఆహ్వానం

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : మహాత్మా జ్యోతిబాపులే ఓవర్సీస్ విద్యానిధి పథకానికి గాను 2017–18 విద్యా సంవత్సరానికి చెందిన అర్హులైన బీసీ విద్యార్థుల నుంచి దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా బీసీసంక్షేమ అధికారి నరేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. సెప్టెంబర్ 30లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఉచిత శిక్షణకు..

భానుపురి (సూర్యాపేట) : తెలంగాణ ప్రభుత్వం జిల్లా పరిధిలోని నిరుద్యోగ శారీరక దివ్యాంగ యువతీ, యువకులకు రైజ్ సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు రైజ్ సీనియర్ ఆపరేషన్స్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఆపై ఉత్తీర్ణులైన కాకపోయిన 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయస్సు గల వారికి మొబైల్ రిపేర్ టెక్నిషియన్, బీపీఓ, డొమెస్టిక్ ఎలక్ట్రిషియన్, నర్సింగ్ ఎడ్స్, ప్లంబర్ జనరల్, స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సుల్లో 3 నెలల పాటు ఉచిత శిక్షణతో పాటు ఉపాధి కల్పిస్తామని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి గల వారు సెప్టెంబర్ 8వ తేదీలోపు 9121495257, 9440651529 నంబర్లను సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

అవార్డుల కోసం..

భానుపురి (సూర్యాపేట) : తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజాకవి కాళోజీ నారాయణరావు 103వ జయంతిని పురస్కరించుకుని జిల్లాలోని ఉత్తమ కవులు, కళాకారులు, రచయితలు, గాయకులతో పాటు వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి హోప్ స్వచ్ఛంద సేవాసమితి ఆధ్వర్యంలో అవార్డులు ప్రదానం చేయనున్నట్లు సంస్థ అధ్యక్షుడు దైద వెం కన్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవార్డుల కోసం ఈ నెల 5వ తేదీలోగా సేవాకార్యక్రమాలు, ఫొటోలు, 2 పాస్‌ఫొటోలు, బయోడేటాతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాల కోసం 96661 16850 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

హలో సాక్షి..

హుజూర్‌నగర్ 9603158840, నేరేడుచర్ల 9705346239, హుజూర్‌నగర్ రూరల్ 9949173418, మఠంపల్లి 9490419412, గరిడేపల్లి 9705346250, మేళ్లచెరువు 9030921094

సాక్షి సూర్యాపేట

గురువారం । ఆగస్టు । 31 । 2017

మన హుజూర్‌నగర్



హుజూర్‌నగర్ : నేరేడుచర్ల మండలం దిర్శించర్లలోని ఎన్టీఆర్‌నగర్‌లోని వీధులు వర్షానికి బురదమయంగా మారాయి. దీంతో ప్రజలు నడిచేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఫొటో పంపిన వారు: కె.వేణు, ఎస్.నాగరాజు

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9603158840

ఆధునికీకరణకు నోచని
లింగగిరి మేజర్

● పూడిక, మొక్కలతో ఆనవాళ్లు కోల్పోతున్న వైనం ● ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు



పూడికతో నిండిన కాల్వ

హుజూర్‌నగర్ : నాగార్జునసాగర్ ఎడమ కాల్వ పరిధిలో ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌కు అనుసంధానంగా ఉన్న లింగగిరి మేజర్ ఆధునికీకరణకు నోచుకోవడంలేదు. పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయం నుంచి దీక్షిత్‌నగర్ మీదుగా శ్రీలక్ష్మి థియేటర్, చింతల బజార్ నుంచి వెళ్లే ఈ కాల్వ ప్రస్తుతం ఆనవాళ్లు కోల్పోయే పరిస్థితి దాపురించింది. కాల్వ మొత్తం పిచ్చి మొక్కలు దట్టంగా పెరగడంతో పాటు కాల్వ సమీప నివాసాలు, వీధుల నుంచి వచ్చే మురుగు, చెత్తా చెదారం భారీగా పేరుకు పోయింది. ప్రస్తుత సాగునీరు కూడా రాకపోవడంతో సమీప నివాసావారు కాల్వను కుదించి ఆక్రమించుకునే పనిలో నిమగ్నమయ్యారు.

సక్రమంగా అందనినీరు..

కాల్వ పరిధిలో హుజూర్‌నగర్ పట్టణంతోపాటు గోపాలపురం, కాచవారిగూడెం, లింగగిరి, శ్రీనివాసపురం గ్రామాల పరిధిలోని వేలాది ఎకరాల భూములకు సాగునీరు అందించాల్సి ఉంది. ఈ పరిస్థితులతో దశాబ్దాల కాలంగా పొలాలకు సాగునీరు పూర్తిస్థాయిలో అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాగర్ కాల్వల ఆధురనికీకరణ పనుల్లో భాగంగా లింగగిరి మేజర్‌కు కూడా నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో కొద్దిమేర మాత్రమే పనులు చేపట్టడంతో కాల్వ పూర్తి స్థాయిలో అభివృద్ధికి నోచకోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆధునికీకరణ పనులు ప్రారంభించాలని, కాల్వపై ఆక్రమణలను తొలగించాలని రైతులు కోరుతున్నారు.



“ లింగగిరి మేజర్ ఆధునికీకరణ పనులపై అధికారులు వెంటనే స్పందించాలి. వేలాది ఎకరాలకు సాగు నీరు అందించాల్సిన ఈ కాల్వ అనేక సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోవడం లేదు. కాలువను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి.

– మధుసూదన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ

క్రీడాకారులకు ఆర్థిక సాయం



మఠంపల్లి : జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు మండల కేంద్రానికి చెందిన కె.జోసు, కె.సీతయ్యకు స్థానిక శుభోదయ యూత్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గాదె జయభారత్‌రెడ్డి రూ.5,500లు ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు. కార్యక్రమంలో తరుణ్‌రెడ్డి, ప్రవీణ్‌గుప్త, శ్రవణ్‌రెడ్డి, వీరబాబు తదితరులున్నారు.

ఆల్మట్టి నుంచి నీటిని విడుదల చేయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న పిచ్చిరెడ్డి

నేరేడుచర్ల : కృష్ణానది ఎగువనున్న ఆల్మట్టి జలాశయం నుంచి శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయించాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇనుపాల పిచ్చిరెడ్డి కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల సీఎంలు పై రాష్ట్రాలతో చర్చించాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ మండల యూత్ అధ్యక్షుడు పానగంటి వంశి, టౌన్ అధ్యక్షుడు బెల్లంకొండ గోవింద్‌గౌడ్, ఉపేంద్రచారి, రవీందర్‌రెడ్డి, బి.నర్సిరెడ్డి, బుచ్చిబాబు, సాయి, నరేష్, అంజయ్య, తురక శ్రీను, వీరారెడ్డి, భిక్షమ్రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ. 2లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేత



చెక్కు అందజేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

మఠంపల్లి : మండలంలోని పెదవీడుకు చెందిన టీఆర్‌ఎస్ కార్యకర్త చిలక సైదులు ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతిచెందాడు. కాగా బుధవారం సైదులు భార్య తిరుపమ్మకు సూర్యాపేటలో మంత్రి జగదీశ్‌రెడ్డి టీఆర్‌ఎస్ పార్టీ తరపున రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సాముల శివారెడ్డి, కాసోజు శంకరమ్మ, గూడెపు శ్రీనివాస్, చిలక కిషోర్ తదితరులున్నారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

వెండితెర



అర్జున్‌రెడ్డి : సాయిబాబా
లై : శ్రీనివాస

గణపయ్యకు విశేష పూజలు

గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా వాడవాడలా కొలువుదీరిన వినాయక విగ్రహాలకు ప్రజలు విశేష పూజలు చేశారు. ఈ సందర్భంగా పలు చోట్ల అన్నదానాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



హుజూర్‌నగర్ : గణేష్ శోభాయాత్ర



గరిడేపల్లి : గణేష్ నిమజ్జనానికి వెళ్తున్న భక్తులు



హుజూర్‌నగర్‌రూరల్ : పూజలు చేస్తున్న భక్తులు



నేరేడుచర్ల : గుడుగుంట్లపాలెంలో..

సంక్షిప్తంగా

• సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

హుజూర్‌నగర్ : సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం టీఎన్‌జీఓస్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎండీ.జానీపాషా, ఎ.సత్యనారాయణ, నాగేశ్వరరావు, వేణు, ప్రకాశ్‌గౌడ్, నాగన్న, భాస్కర్, కమలాకర్, రవి, రమేష్, మస్తాన్, జ్యోతి, పద్మ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం టీఎన్‌జీఓల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎం.రాంరెడ్డి శంకర్‌గౌడ్, తహసీల్దార్ కష్ణానాయక్, ఎంపీడీఓ నాగపద్మజ, ఈఓపీఆర్డీ జ్యోతిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

•ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

హుజూర్‌నగర్ : స్థలాలు అన్యాక్రాంతం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని నగరపంచాయతీ ఆస్తుల పరిరక్షణ కమిటీ కన్వీనర్ పానుగంటి వెంకన్న కోరారు.

•సమస్యలు పరిష్కరించాలి

మేళ్లచెరువు : సాక్షరభారత్ కోఆర్డినేటర్ల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘం నాయకులు బుధవారం ఎంపీడీఓ శివకుమార్‌కు వినతిపత్రం అందించారు.

• ట్రాక్టర్ బోల్తా

హుజూర్‌నగర్ రూరల్ : గోపాలపురం బ్రిడ్జి సమీపంలో ట్రాక్టర్ బోల్తాపడింది. ఈ ఘటనలో ముగ్గురికి గాయాలైనట్లు సమాచారం.

• అవయవాలు దానం

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన గూడెపు నర్సమ్మ(55) అవయవాలను ఆమె భర్త లక్ష్మీ నర్సయ్య బుధవారం హైదరాబాద్ కామినేని హాస్పటల్‌లో దానం చేశారు.

• కానిస్టేబుల్ అంత్యక్రియలు

నేరేడుచర్ల : మిర్యాలగూడ ట్రాఫిక్ కానిస్టేబుల్ శ్రీనివాసచారి (49) అంత్యక్రియలు బుధవారం నేరేడుచర్లలో నిర్వహించారు. శ్రీనివాసచారి స్వగ్రామమైన నల్లగొండలో కుటుంబసభ్యులు ఎవరూ లేకపోవడంతో అత్తగారి గ్రామమైన నేరేడుచర్లలో అంత్యక్రియలు నిర్వహించారు.

• ఎంఈఓ దశరథనాయక్..

నేరేడుచర్ల : గుండెపోటుతో మంగళవారం మృతిచెందిన నేరేడుచర్ల ఎంఈఓ దశరథ నాయక్ అంత్యక్రియలు బుధవారం స్వగ్రామమైన పాడ్యతండాలో నిర్వహించారు.

మూకుమ్మడి సెలవు నోటీసులు

మఠంపల్లి : మఠంపల్లి మండల పరిషత్ పరిధిలో పనిచేస్తున్న పంచాయతీ రాజ్ ఉద్యోగులు, కార్యదర్శులు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న మూకుమ్మడిగా సెలవు పెడుతున్నట్లు మంగళవారం ఎంపీడీఓకు అడ్రస్ చేస్తూ ఈఓపీఆర్‌డీ జానకిరాములుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో శ్రీహరి, విజయకుమార్, మణి, కోటిరెడ్డి, గిరిజాకుమారి, సుధాకర్, నాగేశ్వరరావు, సీతారామయ్య, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

కో-ఆర్డినేటర్ల సమస్యలు పరిష్కరించాలి

గరిడేపల్లి : సాక్షరభారత్ గ్రామ కోఆర్డినేటర్ల సమస్యలను పరిష్కరించాలని గ్రామ, మండల సమన్వయకర్తల సంఘం మండల అధ్యక్షుడు గుర్రం రాంరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టనున్న సమ్మె నోటీస్‌ను ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నాగపద్మజకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో దొంగరి భిక్షమయ్య, రాకేష్, చంద్రకళ పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రధాన రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతూ బుధవారం ఆర్ అండ్‌బీ డీఈ వెంకటయ్యకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా డీసీసీ అధికార ప్రతినిధి ఎండీ.అజీజ్‌పాషా మాట్లాడుతూ ప్రధాన రహదారిపై గుంతలు పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు ఎస్‌కె.మన్సూర్‌అలీ, సుతారి వేణుగోపాల్, ముశం సత్యనారాయణ, గొట్టె రామయ్య, బాచిమంచి గిరిబాబు, ఎంఏ.మజీద్, ఇట్టిమళ్ల బెంజిమన్, పులిచింతల వెంకటరెడ్డి, గంజి చంద్రమౌళి, బిక్కన్‌సాబ్ పాల్గొన్నారు.

భూఆక్రమణ సరికాదు

మఠంపల్లి : మఠంపల్లికి చెందిన దళితుల భూములను స్థానిక పరిశ్రమ ఆక్రమించు కోవాలనుకోవడం సరికాదని సీపీఎం మండల కార్యదర్శి భూక్యాపాండునాయక్, న్యూడెమోక్రసీ మండల ఇన్‌చార్జ్ సొదాసోతు భిక్షంనాయక్, ఇంటిపార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మంగళగిరి కవిత అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట బాధితులు చేపట్టిన రిలే దీక్షలకు బుధవారం వారు సంఘీభావం తెలిపి మాట్లాడారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నేరేడుచర్ల : ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాలను టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంగ శ్రీనివాస్ కోరారు. బుధవారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కొణతం సత్యనారాయణరెడ్డి, రామనర్సింహారెడ్డి, వీరయ్య, రవీందర్, పిచ్చయ్యగౌడ్, నాగిరెడ్డి, మారయ్య, అంజిరెడ్డి, హిందూజ, సాంబయ్య, సైదులు, కష్ణ, సురేష్, నాగయ్య, రామయ్య, పాండయ్య పాల్గొన్నారు.

చీరల పంపిణీపై సమీక్ష

నేరేడుచర్ల : బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తెల్లరేషన్ కార్డులున్న మహిళలకు పంపిణీ చేసే చీరలపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కష్ణానాయక్ మాట్లాడుతూ మండలానికి 11,790 చీరలు వచ్చాయని తెల్లకార్డులు ఉండి 18 సంవత్సరాలు నిండిన మహిళలందరికీ చీరెలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ జ్యోతిలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ రాము పాల్గొన్నారు.

నిందితుడికి జరిమానా

హుజూర్‌నగర్ : మద్యం మత్తులో ద్విచక్ర వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డ గరిడేపల్లి మండలం తాళ్ల మల్కాపురం గ్రామానికి చెందిన దాసరిమట్టయ్య రూ. వెయ్యి జరిమానా విధిస్తూ బుధవారం స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎన్.మంజుల తీర్పు చెప్పారు. జరిమానా లేదా 30 రోజుల జైలుశిక్ష అనుభవించాలని తీర్పులో ఆదేశించారు.

Zone Guide

• నేడు కౌన్సిల్ సమావేశం

హుజూర్‌నగర్ : నగరపంచాయతీ కౌన్సిల్ సమావేశం ఈనెల 31న గురువారం న్విహిస్తున్నట్లు కమిషనర్ వి.గోపయ్య తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చైర్మన్ జక్కుల వెంకయ్య ఈనెల 28న వ్యక్తిగత కారణాలతో చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేసి తన రాజీనామాను ఆమోదించాలని కౌన్సిల్‌ను కోరారని తెలిపారు. మున్సిపల్ చట్టం ప్రకారం కౌన్సిల్ సమావేశంలో సభ్యులు ఆ రాజీనామాను ఆమోదించినట్లయితేనే అమలవుతున్నందున సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఏఈలు ప్రవీణ్, వినోద్, ఆర్ఐ నాగయ్య తదితరులున్నారు.

• సెప్టెంబర్ 4 వరకు అడ్మిషన్లు

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెప్టెంబర్ 4వ తేదీ నాటికి ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ల గడువు ముగియనున్నట్లు కళాశాల కోఆర్డినేటర్ రేపాల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

• ఎంఈఓగా వెంకన్ననాయక్

నేరేడుచర్ల : నేరేడుచర్ల, పాలకీడు మండలాల ఎంఈఓ గరిడేపల్లి విద్యాధికారి ఎల్.వెంకన్ననాయక్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ డీఈఓ వెంకటనర్సమ్మ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

• నేడు విద్యానగర్‌లో రక్తదానం

నేరేడుచర్ల : నేరేడుచర్లలోని విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహ మండపం వద్ద రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

• బీజేపీ మండల అధ్యక్షుడిగా సురేందర్‌రెడ్డి

గరిడేపల్లి : బీజేపీ మండల అధ్యక్షుడిగా గరిడేపల్లికి చెందిన త్రిపురం సురేందర్‌రెడ్డిని నియమిస్తూ బుధవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

• టీయూడబ్ల్యూజే జిల్లా సంయుక్త కార్యదర్శిగా శర్మ

హుజూర్‌నగర్ : టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా సంయుక్త కార్యదర్శిగా పట్టణానికి చెందిన రెంటాల శర్మను నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చలసాని శ్రీనివాసరావు స్థానికంగా ఉత్తర్వులు అందజేశారు.

ఇంటర్వ్యూ



లక్‌పతినాయక్
అంశం : మధ్యాహ్న భోజనం
ఎంఈఓ, హుజూర్‌నగర్

హుజూర్‌నగర్‌రూరల్ :

ప్రశ్న : మండలంలో ఎన్ని ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి? వాటి వివారాలు ఏమిటి?

జవాబు : మొత్తం 34 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. జెడ్పీహెచ్ఎస్‌లు 7, పీఎస్‌లు 24, యూపీఎస్‌లు 3 ఉన్నాయి.

ప్రశ్న : ఎంత మంది విద్యార్థులు చదువుకుంటున్నారు?

జవాబు : మొత్తం 34 పాఠశాలల్లో కలిపి 3892 మంది విద్యనభ్యసిస్తున్నారు.

ప్రశ్న : ఎన్ని పాఠశాలల్లో వంటగదులు లేవు?

జవాబు : మండలంలోని గోవిందాపురం, శ్రీనివాసపురం, మాచవరం పాఠశాలల్లో వంటగదులు లేవు.

ప్రశ్న సన్నబియ్యం సరఫరా అవుతున్నాయా?

జవాబు : పాఠశాలలకు సన్నబియ్యం సరఫరా అవుతున్నాయి.

ప్రశ్న : మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా?

జవాబు : మెనూ ప్రకారం అందిస్తున్నాం. వారంలో మూడు రోజులు (సోమ, బుధ, గురువారాల్లో) గుడ్డు ఇస్తున్నాం.

ప్రశ్న : మధ్యాహ్న భోజన ఏజన్సీలు ఎన్ని, బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నారా?

జవాబు : మండలంలో మొత్తం 33 ఏజన్సీలు ఉన్నాయి. వారికి రెండు, మూడు నెలలకోసారి బిల్లులు చెల్లిస్తున్నాం.

అసంపూర్తిగా వంటగదుల నిర్మాణం

- రెండేళ్లుగా నిలిచిపోయిన పనులు
- ఆరుబయటే వంటలు

మునగాల : మండలంలో పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చేపట్టిన వంట గదుల నిర్మాణ పనులు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. దీంతో ఆరు బయటే వంటలు చేస్తూ నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు, కస్తూరిబా, ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి. 11 జెడ్పీహెచ్ఎస్‌లలో రెండున్నరేళ్ల క్రితం ఒక్కో పాఠశాలలో రూ.75 వేలతో వంట గదుల నిర్మాణ పనులు చేపట్టింది. ఈ పనులన్నీ ఒకే కాంట్రాక్టర్ చేపట్టారు. ఒక గది స్లాబ్‌తో పాటు వరండా కోసం పిల్లర్లు నిర్మించారు. తర్వాత నిధులు విడుదల కాకపోవడంతో నిర్మాణాన్ని మధ్యలోనే వదిలేశాడు. ప్రస్తుతం 11 పాఠశాలల్లోనూ వరండాకు రేకులు, గదికి తలుపులు, కిటికీలు అమర్చాల్సి ఉంది. నిధుల విడుదల కాకపోవంతో నిర్మాణాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యాయి.


మునగాలలో అసంపూర్తిగా ఉన్న నిర్మాణం

ఏజెన్సీ నిర్వాహకుల ఇబ్బందులు

గది సౌకర్యం లేకపోవడంతో మధ్యాహ భోజన ఏజెన్సీ నిర్వాహకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వేసవి కాలంలో ఎండలో, వర్షా కాలంలో వర్షంలోనే వంటలు చేయాల్సిన దుస్థితి నెలకొంది.

వంట గదుల నిర్మాణం పూర్తిచేయాలి



మునగాల జిలా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంట గది నిర్మాణం పూర్తికాలేదు. దీంతో పాఠశాలలో ఓ చెట్టుకింద వంటలు వండుతున్నాం. చాలా ఇబ్బందిగా ఉంది. వంట సరుకుల నిల్వకు ఇబ్బందిగా మారింది. వంటగది నిర్మాణం పూర్తిచేయాలి.

- జయమ్మ, మునగాల



మునగాల : సాగర్ ఎడమ కాల్వ కట్టపై పదేళ్ల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు ప్రస్తుతం రహదారి మధ్యలోకి రావడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. ప్రస్తుతం కట్ట మర్మత్తులు చేస్తున్న అధికారులు స్తంభాలు తొలగించి కట్టను బాగుచేయాలి.

- పంపిన వారు : రామసాని సైదిరెడ్డి, రైతు, మునగాల

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346214

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

బహిరంగ చర్చకు సీపీఎం సిద్ధం : శ్రీరాములు

మునగాల : మండలంలోని కలకోవ గ్రామంలో తాము అధికారంలో ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి పనులపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు తెలిపారు. మంగళవారం టీఆర్ఎస్ నాయకులు బహిరంగ చర్చకు సీపీఎం సిద్ధమేనా? అని విసిరిన సవాల్‌పై ఆయన స్పందించారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాము అభివృద్ధి నిరోధకులమని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. ఊసరవెల్లిలా పార్టీలు మార్చే తత్వం తమకు లేదన్నారు. మూడు దశాబ్దాలుగా గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న తమపై లేనిపోని ఆరోపణలు చేస్తున్న టీఆర్ఎస్ పార్టీ, కలకోవ సర్పంచ్‌కు ప్రజలే తగిన బుద్ధి చెపుతారని అన్నారు. సమావేశంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు డి.స్టాలిన్‌రెడ్డి, బచ్చలకూరి స్వరాజ్యం, వీరబోయిన వెంకన్న, బట్టుపెల్లి సుందరం, బుర్రి బాబు తదితరులు పాల్గొన్నారు.

మన కోదాడ

సాక్షి సూర్యాపేట
గురువారం | ఆగస్టు | 31 | 2017

వెండితెర



అర్జున్‌రెడ్డి : శ్రీనివాస
ఫిదా : రంగా
జయ జానకినాయక : శకుంతల
వీఐపీ–2 : వెంకటేశ్వర
వివేకం : సాయికృష్ణ
ఆనందో బ్రహ్మ : కృష్ణప్రియ

• **బదిలీలు, పదోన్నతులు కల్పించాలి**

నడిగూడెం : వచ్చే దసరాలోపు ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు కల్పించాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోతు రఘునాయక్ డిమాండ్ చేశారు.

• **గ్రామస్తుల ఆందోళన**

నడిగూడెం : మండల పరిధిలోని ఎక్లాస్‌ఖాన్‌పేట చెరువులో నీటిని తొలగించొద్దంటూ బుధవారం గ్రామస్తులు ఆందోళన నిర్వహించారు. విషయం తెలుసుకున్న తహసీల్దారు వీఆర్వో నరేష్, చిన్న నీటి పారుదల శాఖ అధికారి కృష్ణ చెరువు వద్దకు పంపారు.

• **టీకాతో రెండు వ్యాధులు దూరం**

నడిగూడెం : ఒక్క టీకా రెండు వ్యాధులను నయం చేస్తుందని త్రిపురవరం వైద్యాధికారి డాక్టర్ పి.శ్రీలత తెలిపారు. బుధవారం అనంతగిరి మండలం వాయిలసింగారం జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా టీకాలను వేసిన అనంతరం ఆమె మాట్లాడారు.

• **డబుల్ బెడ్‌రూంల నిర్మాణానికి కృషి**

చిలుకూరు : మండల కేంద్రంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల మంజూరికి కృషి చేస్తానని ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు తెలిపారు. బుధవారం స్థానిక హరిజనవాడలో సమీపాన గల సర్వే నంబర్ 987లో గల 8.32 ఎకరాల భూమిని ఆయన పరిశీలించారు.

• **కాంగ్రెస్ నాయకుడికి మాతృవియోగం**

కోదాడ : కోదాడకు చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు పాశం క్రాంతికుమార్ తల్లి సూర్యలత(55) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పద్మావతి సాయంత్రం ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

• **అభివృద్ధే టీఆర్ఎస్ ధ్యేయం**

మునగాల : అభివృద్ధే టీఆర్ఎస్ ధ్యేయమని కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ కె.శశిధర్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని ఆకుపాములలో డ్రెయినేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

• **దాసరి కులస్తులను ఆదుకుంటాం**

కోదాడ : వెనుకబడిన దాసరి కులస్తులను అన్ని విధాలుగా ఆదుకుంటామని టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కె.శశిధర్‌రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం పట్టణ పరిధిలోని 11వ వార్డులో ఆయన పర్యటించారు.

ఘనంగా వినాయకుడి పూజలు



కోదాడ : పూజలు నిర్వహిస్తున్న శశిధర్‌రెడ్డి



మునగాల : పూజల్లో పాల్గొన్న ఎస్ఐ నగేష్, భక్తులు



కోదాడ : అన్నదానం చేస్తున్న చందర్‌రావు



మోతె : రాఘవాపురంలో అన్నదానం..

సమస్యల పరిష్కారానికి ఉద్యమం

చిలుకూరు : రైతు సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ ఒకటి నుంచి దశల వారీగా ఉద్యమాలు చేపట్టనున్నట్లు సీపీఐ అనుబంధ రైతు సంఘం మండల కార్యదర్శి దొడ్డా వెంకటయ్య తెలిపారు. బుధవారం చిలుకూరు సీపీఐ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో తాళ్లూరి శ్రీను, గుజ్జుల వీరారెడ్డి, ముత్తయ్య, ఇస్లావత్ సక్రు పాల్గొన్నారు.

మృతదేహం లభ్యం

చిలుకూరు : మండలంలోని సీతారాంపురం గుట్టలో మృతదేహం లభ్యమైంది. ఎస్ఐ సుధీర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మృతదేహం గరిడేపల్లి మండలం కాచవారి గూడెం గ్రామానికి చెందిన రాములు (55)గా గుర్తించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

కోదాడఅర్బన్ : స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటా మరుగుదొడ్డి తప్పనిసరిగా నిర్మించుకోవాలని చిమిర్యాల సర్పంచ్ గడిపూడి శ్రీకాంత్ కోరారు. కోదాడ మండల పరిధిలోని చిమిర్యాల గ్రామపంచాయతీ ఆవాసగ్రామం మంగలితండాలో మరుగుదొడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తీగల నర్సింహారావు, టెక్నికల్ అసిస్టెంట్ మన్సూర్, ఫీల్డ్ అసిస్టెంట్ రూప్లా, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం, రేపాల గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రజాప్రతినిధులు, అధికారులు బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నంద్యాల ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఏపీఓ బొల్లికొండ వెంకన్న, రేపాల సర్పంచ్ చెవుల వెంకన్న పంచాయతీ కార్యదర్శులు ఎండీ.అన్వర్‌పాషా, పి.వెంకటేశ్వర్లు, సామినేని రేణుక, వేనేపల్లి రమేష్‌బాబు, పందిరి శేషిరెడ్డి, గవిని పెదలక్ష్మినర్సు, పల్లి ఆదిరెడ్డి, గుగులోతు భారతి, బెజవాడ శ్రీను, పొనుగోటి రంగా, మొగిలి వెంకటేశ్వర్లు, నాగమణి, సునీత, సావిత్రి, లక్ష్మికాంతం, సులోచన, రామకృష్ణారెడ్డి, ఎనుగుల నాగేశ్వరరావు, కాలే సామియేలు, సురేష్‌బాబు, రవి పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి



చిలుకూరు : మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ



కోదాడ : బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధాయులు



నడిగూడెం : సెలవుపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పలు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం బైక్ ర్యాలీలు నిర్వహించారు. పాతన పెన్షన్ విధాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

– కోదాడ, కోదాడఅర్బన్, చిలుకూరు, నడిగూడెం, మునగాల, మోతె

Zone Guide

నేటి నుంచి గ్రామసభలు

కోదాడఅర్బన్ : ఎస్సీల అభివృద్ధికి స్వయం ఉపాధి పథకాలను అమలు కోసం కోదాడ, అనంతగిరి మండలాల పరిధిలోని గురు, శుక్రవారాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు కోదాడ ఎంపీడీఓ ఎన్.ప్రేమ్‌కరణ్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఎస్‌బీహెచ్ మెయిన్ బ్రాంచ్, కోదాడ ఆధ్వర్యంలో చిమిర్యాల, కొత్తగూడెం, గోండ్రియాల గ్రామాల్లో, ఏపీజీవీబీ మెయిన్‌బ్రాంచ్ ఆధ్వర్యంలో గుడిబండ, తొగర్రాయి, రామలక్ష్మీపురం, యర్రవరంలో, ఎస్‌బీహెచ్ అనంతగిరి ఆధ్వర్యంలో అనంతగిరి, ఖానాపురం, వెంకట్రామాపురం, అమీనాబాద్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సెప్టెంబర్ 1న శుక్రవారం ఎస్‌బీహెచ్ ఖమ్మం క్రాస్‌రోడ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నల్లబండగూడెం, దోరకుంట, ఎస్‌బీహెచ్, మెయిన్‌బ్రాంచ్ ఆధ్వర్యంలో కొమరబండలో, ఎస్‌బీహెచ్, తమ్మరబండపాలెం ఆధ్వర్యంలో తమ్మరబండపాలెంలో, ఆంధ్రాబ్యాంక్ మెయిన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో కాపుగల్లు, గణపవరం, కూచిపూడి, రెడ్లకుంట, ఎస్‌బీహెచ్ అనంతగిరి ఆధ్వర్యంలో మొగలాయికోట, శాంతినగర్, కిష్టాపురం, లక్కవరంలో గ్రామసభలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

చీరల పంపిణీకి సహకరించాలి



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ అనిత

కోదాడ : రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు ఇవ్వనున్న బతుకమ్మ చీరలను పంపిణీకి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోదాడ మున్సిపల్ చైర్మన్ వంటిపులి అనిత కోరారు. బుధవారం కోదాడ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. డీలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో కమిషనర్ అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



ఓరుగంటి రవి
అంశం : ఓపెన్ స్కూల్
కోఆర్డినేటర్, మునగాల



ప్రశ్న : మునగాలలో ఓపెన్ స్కూల్ ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?

జవాబు : 2008–09 విద్యా సంవత్సరంలో ప్రారంభమైంది.

ప్రశ్న : ఓపెన్ స్కూల్‌లో సౌకర్యాలు, విద్యాబోధన ఎలా ఉంది?

జవాబు : అధ్యయన కేంద్రాన్ని జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నాం. అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయి. ఉపాధ్యాయుల కొరత లేదు.

ప్రశ్న : పదేళ్లుగా ఈ అధ్యయన కేంద్రంలో ఎంతమంది పరీక్షలు హాజరయ్యారు? ఎంతమంది ఉత్తీర్ణులయ్యారు?

జవాబు : పదో తరగతిలో 522 మంది పరీక్షలు రాయగా.. 410మంది, ఇంటర్‌లో 321మంది పరీక్షలు రాయగా.. 238మంది ఉత్తీర్ణులయ్యారు.

ప్రశ్న : ఓపెన్ స్కూల్‌లో చేరాలంటే ఏఏ అర్హతలు ఉండాలి?

జవాబు : కనీసం చదవడం, రాయడం వచ్చి ఉండాలి. పదో తరగతిలో చేరాలంటే కనీసం 14ఏళ్లు, ఇంటర్‌లో చేరేందుకు 15ఏళ్ల పూర్తి కావాల్సి ఉంటుంది.

ప్రశ్న : ఓపెన్ స్కూల్‌లో ఫీజు వివరాలు ఏ విధంగా ఉన్నాయి?

జవాబు : పదో తరగతిలో చేరే అభ్యర్థులు రిజిస్ట్రేషన్ ఫీజు కింద రూ.100, అడ్మిషన్ ఫీజు రూ.1100, పరీక్ష ఫీజు రూ.500, ఇంటర్‌లో చేరే అభ్యర్థులు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.200, అడ్మిషన్ ఫీజు రూ.1100, పరీక్ష ఫీజు సబ్జెక్టుకు రూ.150 చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాయితీ ఉంటుంది.

హలో సాక్షి..

తిరుమలగిరి 9010009974, నూతనకల్ 9705346256, అర్వపల్లి 9705346251, తుంగతుర్తి 9705346259, నాగారం 9948303832, మద్దిరాల 9550434781

సాక్షి సూర్యాపేట

మన తుంగతుర్తి

గురువారం | ఆగస్టు | 31 | 2017





తిరుమలగిరి : నూతన్‌కల్ మండలం పెద్దమెల నుంచి లింగంపల్లి వరకు చిన్న డొంకదారితో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం వచ్చిందటే నడవలేని పరిస్థితి, అధికారులు స్పందించి దారిని బాగు చేయాలి.

ఫోటో పంపినది: మధు

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010009974

- వాటిలోనే బోర్లు, బావుల తవ్వకాలు
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు



చెరువు భూములను మింగేస్తున్నారు!

తుంగతుర్తి : మండలంలోని చెరువులు, కుంటల్లో ఉన్న శిఖం భూములను కొందరు రైతులు ఆక్రమించుకొని పంట సాగుచేస్తున్నారు. మరికొంతమంది రైతులు ఆ చెరువు శిఖాల్లో ఏకంగా బోర్లు, బావులు తవ్వుకొని భూములను సాగుచేసుకుంటున్నారు. కొన్ని సంవత్సరాలుగా భూములు ఆక్రమించుకొని సాగుచేస్తున్నా రెవెన్యూ అధికారులు తమకు పట్టనట్లు వ్యవహరించడం గమనార్హం. మండలంలోని 12 గ్రామాల్లో 25 చెరువులు, 150 కుంటలు ఉన్నాయి. వీటి పరిధిలో 100 ఎకరాల విస్తీర్ణంలో శిఖం భూములు ఉన్నాయి. ఆ భూములను రైతులు ఆక్రమించుకొని సాగుచేస్తున్నారు. తుంగతుర్తిలోని పల్లెచెరువులో కొంతమంది రైతులు బోర్లు, బావులు వేసి సుమారుగా 20 నుంచి 30 ఎకరాలు చెరువు భూమిని సాగుచేస్తున్నారు. అన్నారంలోని సాయంచెరువు, వెంకన్నకుంటల్లో సుమారుగా 30 ఎకరాలు, సంగెంలోని పెద్దచెరువులో 20 ఎకరాలు, తూర్పుగూడెంలో 20 ఎకరాలు ఆక్రమించుకొని సాగుచేస్తున్నారు. చెరువుల్లో ఆక్రమణదారులు వేసిన బోర్లు, బావులతో గ్రామాల్లో బోర్ల వట్టిపోతున్నాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు మంచినీటి కోసం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు స్పందించడం లేదని ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమణకు గురవుతున్న చెరువు శిఖం భూములను రక్షించాలని వారు కోరుతున్నారు.

భూములను స్వాధీనం చేసుకోవాలి...



గ్రామస్తులు ఆక్రమించిన చెరువు శిఖం భూములను అధికారులు వెంటనే స్వాధీనం చేసుకోవాలి. శిఖం భూముల్లో వేసిన బోర్లు, బావులను అరికట్టి ప్రజలకు సక్రమంగా తాగునీరు సరఫరా అయ్యేలా చర్య తీసుకోవాలి.

బుర్ర శ్రీనివాస్, అన్నారం

న్యూస్ బాక్స్

సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం ముందంజ



పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే కిషోర్

తిరుమలగిరి : టీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడంలో దేశంలోనే ముందంజలో ఉందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ అన్నారు. అనంతారం గ్రామానికి చెందిన వివిధ పార్టీ నాయకులు బుధవారం ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పేరాల పూలమ్మ, సింగిల్‌విండో చెర్మెన్ అశోక్‌రెడ్డి, వైస్ ఎంపిపి సుంకరి జనార్ధన్, గ్రామ సర్పంచ్ కొంపెల్లి చంద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు రఘునందన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, జితెందర్, చాగంటి రాములు, శ్రీనువాస్, చిత్తం శోభన్‌బాబు, యాదగిరి, నరేష్, పాల్గొన్నారు.

'పోస్టాఫీస్‌ను తరలించడం సమంజసం కాదు'

నాగారం : ఫణిగిరి గ్రామంలో ఉన్న సబ్ పోస్టఫీసును నాగారానికి తరలించడం సమంజసం కాదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర యాదగిరి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో గ్రామ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడారు.

విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న సంకినేని

అర్వపల్లి (తుంగతుర్తి) : తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తిస్తూ సెప్టెంబర్ 17ను విమోచన దినంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం రాత్రి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు లక్ష్మణ్, కేంద్రమంత్రులు, జాతీయ నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జీడి భిక్షం, మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, నాగయ్య, రాములు, వీరేష్‌యాదవ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నూతనకల్(తుంగతుర్తి) : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను తుంగతుర్తి ఎమ్మెల్యే గాదెరి కిషోర్‌కుమార్ బుధవారం పరామర్శించారు. తాళ్లసింగారంలో మాజీ సర్పంచ్ చిత్తలూరి సాంబయ్య, లింగంపల్లిలో కారింగుల ఉషానమ్మ, యడవెల్లిలో మన్నెబోయిన శ్రీరాములు, చిల్పకుంట్లలో పాల్వాయి స్రవంతి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఎస్ఏ రజాక్, కందాల దామోదర్‌రెడ్డి, ఎలిమినేటి కృష్ణప్రశాంత్, ఎనిగతల సోమయ్య, బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సూడి లింగారెడ్డి, భూరెడ్డి సంజీవరెడ్డి, తూముల వెంకటేశ్వర్‌రావు,'దితరులు ఉనాన్నారు.

మద్దిరాల : మండల పరిధిలోని కుక్కడం గ్రామంలో గుండెపోటుతో మంగళవారం మృతి చెందిన టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బింగి ముత్తయ్య చిత్ర పటానికి తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ బుధవారం పూల మాలవేసి నివాళుర్పించారు. అనంతరం ముత్తయ్య కుమారుడు ఉపేందర్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ఏ రజాక్, జిల్లానాయకులు, రవిందర్‌రావు, ఆకుల ఉప్పలయ్య పాల్గొన్నారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

ఉద్యోగ భద్రత కల్పించాలి



విపతిపత్రం అందజేస్తున్న కోఆర్డినేటర్లు

అర్వపల్లి : తమకు ఉద్యోగ భద్రత కల్పించి, వేతనాలు పెంచాలని కోరుతూ సాక్షరభారత్ కోఆర్డినేటర్లు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ధర్నా చేసి ఎంపీడీఓ శిరీషకు వినతిపత్రం అందజేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం నిరవదిక సమ్మెకు దిగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ పి. యుగేందర్, గ్రామ కోఆర్డినేటర్లు కె. ఉప్పలయ్య, ఎం. వెంకట్‌రెడ్డి, కె. రోజారాణి, సీహెచ్. రోజారాణి, ప్రియాంక, వీరన్న, విజయ పాల్గొన్నారు.

మన తుంగతుర్తి
సాక్షి సూర్యాపేట
గురువారం | ఆగస్టు | 31 | 2017



వెండితెర



వెంకటేశ్వర : అర్జున్‌రెడ్డి
మల్లీశ్వరి : ఫిదా

పీఆర్‌టీయూ మండల కమిటీ ఎన్నిక

నాగారం : పీఆర్‌టీయూ టీఎస్ నూతన మండల కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా విశాఖ విద్యాసాగర్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా పాలబిందెల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా ఆర్.వీరేశం, కార్యదర్శిగా రెడ్డబోయిన సైదులు, మహిళా కార్యదర్శిగా అనసూయమ్మలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆసంఘం రాష్ట్ర నాయకులు కృపాకర్‌రెడ్డి, ధర్మయ్య, కోటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు, మూశం మురళీ, ఎల్లయ్య, మహేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

తుంగతుర్తి : మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై బుధవారం విచారణ అధికారి శ్యాంసన్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. నిధుల దుర్వినియోగంపై స్థానిక ఎంపీటీసీ, గ్రామస్తులు, వార్డు సభ్యుల నుంచి వివరాలు సేకరించారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు శ్యాంసన్ తెలిపారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ చంద్రశేఖర్, కార్యదర్శులు జాకోబ్, నాగేశ్వర్‌రావు, భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ సల్వాది సోమక్క, అమృతా, సైదులు, వీరయ్య పాల్గొన్నారు.

నామమాత్రంగా విచారణ చేశారు : ఎంపీటీసీ

విచారణకు వచ్చిన అధికారులు నామమాత్రంగానే విచారణ చేశారని గ్రామ ఎంపీటీసీ సృజన ఆరోపించారు. వార్డు సభ్యులకు తెలియకుండానే విచారణ చేపట్టారని ఆరోపించారు.

పాఠశాలకు ప్రహరీ మంజూరు

తిరుమలగిరి : మండలంలోని నందపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి రూ.1లక్షల నిధులు కేటాయిస్తున్నట్లు తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్ బుధవారం తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అశోక్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుంకరి జనార్దన్, సర్పంచ్ నర్సయ్య, ఎంపీటీసీలు సుగుణమ్మ, జితేందర్, సోంమల్లు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణేశుడికి పూజలు



తిరుమలగిరిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కిషోర్



పూజలో పాల్గొన్న మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

తుంగతుర్తి : వినాయక చవితిని పురస్కరించుకొని బుధవారం మండలంలోని ఆయా గ్రామాల్లో భక్తులు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మాజీ మంత్రి పూజలు

నాగారం : మండల పరిధిలోని పసునూర్ గ్రామంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద బుధవారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నూతనకల్(తుంగతుర్తి): తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి బుధవారం మండల కేంద్రంలో వేర్వేరుగా గణపతి పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎమ్మెల్యే పూజలు

తిరుమలగిరి : గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని తిరుమలగిరి, అనంతారం గ్రామాలలో ఎమ్మెల్యే బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గణనాథుడికి ఘనంగా పూజలు

అర్వపల్లి : మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన గణనాథులకు భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.



అర్వపల్లి : కాసర్లపహడ్ రోడ్డులో అన్నదానం

అర్వపల్లిలో 200మందికి అన్నదానం

అర్వపల్లి : మండల కేంద్రంలోని కాసర్లపహడ్ రోడ్డులో ప్రతిష్టించిన గణేశ్ విగ్రహం వద్ద బుధవారం నిర్వాహకులు 200మందికి అన్నదానం చేశారు.

మద్దిరాల : మండలకేంద్రంలో బుధవారం గణేశ్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ యాదగిరి, శ్రీనివాస్, రవి, చామకూరి వెంకన్న, సిహెచ్.లింగయ్య, కె.రాజు, నాగమురళి, మధు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

తిరుమలగిరి : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని టీఎన్‌జీఓ నాయకులు బుధవారం బైక్‌ర్యాలీ నిర్వహించి అనంతరం తహసీల్దార్, ఎంపీడీఓలకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, ముత్తయ్య, స్వామి, లింగయ్య, శిల్పిక, రణవీర్‌రెడ్డి, పెద్దయ్య, ప్రసన్న, దశరథ పాల్గొన్నారు.

తుంగతుర్తి : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలనిఎస్సీ, ఎస్టీ ఉపాధ్యా సంఘం మండల అధ్యక్షుడు ఎం.గురువయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీపీఎస్ రద్దుకై సెప్టెంబర్–1న తలపెట్టిన సామూహిక సెలవు కార్యక్రమానికి తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. ఆయన వెంట ఉపేందర్, రవీందర్, బాలయ్య, సుభద్ర, గురువయ్య, విజయ్, బుచ్చారావు, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సెలవుపత్రం అందజేత

నాగారం : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పీఆర్‌టీయూ టీఎస్ మండల కార్యదర్శి రెడ్డబోయిన సైదులు ఆధ్వర్యంలో బుధవారం పసునూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో హెచ్‌ఎం మురళీకి ఉపాధ్యాయులు సామూహిక సెలవు పత్రాలు అందజేశారు.

మద్దిరాల : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం వినాయకుడికి వినతి పత్రాన్ని అందజేశారు.



అర్వపల్లి : పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ, తదితరులు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

అర్వపల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పెన్షన్ హక్కును కాలరాస్తూ కేంద్రం ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని టీఎన్‌జేఓల జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొన్న శ్రీనివాసునేత డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని నిరసిస్తూ బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శిరిషతో కలిసి వారు పోస్టర్లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1న సామూహిక సెలవులు పెట్టి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ యాదయ్య, జిల్లా కార్యదర్శి ఎం.నవీన్‌కుమార్, వరుణ్‌కుమార్, వసంత, నాగరాజు, రాము, మంజుల, పుష్పలత పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణీ

తుంగతుర్తి : ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని కలిగి ఉండాలని తెలంగాణ జాగృతి జిల్లా కన్వీనర్ రంగినేని ఉపేందర్‌రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెంపటి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేడే రాజీవ్‌సాగర్ అందజేసిన నోట్‌పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. జాగృతి ఆధ్వర్యంలో నియోజకవర్గం వ్యాప్తంగా ఇప్పటి వరకు 25,000 నోట్‌పుస్తకాలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు వై.మల్లేష్‌నేత, మహేష్, నాగునాయక్, సతీష్‌రెడ్డి, భూతం లింగయ్య, సన్నాయిల సంపత్, సతీష్, రఘు, శ్యాం, వెంకన్న, రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు ఎమ్మెల్యే రాక

తుంగతుర్తి : నేడు మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే స్వచ్ఛభారత్ మిషన్ అవగాహన కార్యక్రమంలో పాల్గొనడానికి స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ రానున్నట్లు టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి సైదులు ఒక ప్రకటనలో తెలిపారు.

పీఆర్‌టీయూ కార్యవర్గం ఎన్నిక

నూతనకల్ : మండల కేంద్రంలో బుధవారం పీఆర్‌టీయూ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మురళీకృష్ణ, అధ్యక్షుడిగా వై.లింగమూర్తి, ప్రధాన కార్యదర్శిగా పి.వీరమల్లు, అసోసియేట్ అధ్యక్షుడిగా బి.రాజేందర్‌గౌడ్, మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎం.సమత, కార్యదర్శిగా ఎం.అనంతరెడ్డితో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా నాయకులు మహేశ్వరం వెంకటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, కోటయ్య, రామలింగారెడ్డి, మల్లయ్య,వెంకన్న, సోమయ్య,సాలేహాభేగం, ధనలక్ష్మి పాల్గొన్నారు.

టీఎంఎస్‌ఎఫ్ మండల కమిటీ ఎన్నిక

తుంగతుర్తి : టీ ఎంఎస్‌ఎఫ్ మండల నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా తూర్పుగూడెం గ్రామానికి చెందిన కోడి అరుణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టీఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వంగాల విజయ్ నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు తడకమళ్ల పరుశరాములు, దసరి రమేష్, వెంకన్న, వివేక్, వేణు, పరమేష్, మహేష్, గోపిచంద్ రాజు పాల్గొన్నారు.

నేడు సూపరింటెండెంట్ పదవీ విరమణ

అర్వపల్లి : స్థానిక మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ కె.యాదయ్య పదవీ విరమణ సభను గురువారం అర్వపల్లిలోని శ్రీరామ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నారు.

ఇంటర్వ్యూ

పేరు : కర్ణాకర్,
అంశం : మహిళా సంఘాలు
హోదా : ఏపీఎం



నూతనకల్ :

ప్రశ్న : మండలంలో ఎన్ని సమభావన సంఘాలు ఉన్నాయి? అందులో సభ్యులు ఎంతమంది? సంఘబంధాలు ఎన్ని ఉన్నాయి?

జవాబు : మండల పరిధిలోని 11 గ్రామపంచాయతీల పరిధిలో 1168 సమభావన సంఘాలు ఉన్నాయి. అందులో 7420 మంది సభ్యులుగా ఉన్నారు. 34 సంఘబంధాల ఉన్నాయి.

ప్రశ్న : 2016–27ఆర్థిక సంవత్సరంలో ఎన్ని రుణాలు ఇచ్చారు?

జవాబు : 2016–17 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లింకేజీ ద్వారా రూ.6 కోట్లు, స్త్రీనిధి ద్వారా రూ.2 కోట్లు రుణాలు మంజూరు చేశాం.

ప్రశ్న : మండల సమాఖ్య లాభాల్లో ఉందా? నష్టాల్లో ఉందా?

జవాబు : సమభావన సంఘాలకు స్త్రీనిధి, సంఘబంధాల ద్వారా అందించిన రుణాల ద్వారా రూ.6లక్షల లాభాలు ఆర్జించాం. ఇందులో ఖర్చులు పోను రూ.2లక్షలు నిల్వ ఉన్నాయి.

ప్రశ్న : నూతన సమభావన సంఘాల ఏర్పాటుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

జవాబు : గ్రామాల్లో సమభావన సంఘాల్లో చేరని వారి వివరాలను సేకరించి కొత్త సంఘాలు ఏర్పాటు చేస్తున్నాం.

ప్రశ్న : మొండి బకాయిల పరిస్థితి ఏమిటి?

జవాబు : ప్రత్యేక గ్రామసభలను ఏర్పాటు చేసి వారి వద్దకు వెళ్లి రుణం తీర్చే విధంగా వారిని ప్రోత్సహిస్తున్నాం.